
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



చిత్తూరు

గురువారం, 3 ఆగస్టు 2017 | 16



చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగుల చేదుకథ

- మూడేళ్ళుగా జరగని చెరకు క్రషింగ్
- 43 నెలలుగా అందని జీతభత్యాలు
- కనీస మొత్తం ఇచ్చైనా సాగనంపండని అభ్యర్థిస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు

వివరాలు 9వ పేజీలో

పై ఫొటోలో తోపుడు బండి పక్కన నిలుచున్న వ్యక్తి పేరు గాంధీ. 33 ఏళ్ళుగా చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీలోని బాయిలింగ్ హౌస్‌లో ఫిట్టరుగా ఉద్యోగం...చుట్టాలు, పరిచయస్తుల్లో గౌరవం...ఆనందమయంగా సాగిపోయే కుటుంబజీవనం... **అయితే ఇదంతా అందమైన గతం.** షుగర్ ఫ్యాక్టరీ పని చేయక మూడున్నరేళ్లుగా జీతాల్లేకపోవడంతో ఐదుపదులు దాటిన గాంధీ ఇపుడు చిత్తూరు గురునాథ థియేటర్ ప్రాంతంలో తోపుడు బండిపై ఉడికించిన వేరుశనక్కాయలు అమ్ముకుంటున్నాడు.దానిమీద సంపాదించే వందారెండొందలతో కుటుంబాన్ని పోషించలేక అష్టకష్టాలు పడుతున్నాడు. ఇది ఈయన వ్యథే కాదు. చక్కెర ఫ్యాక్టరీలో పనిచేస్తుండిన సుమారు వందమంది పర్మినెంటు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులందరిదీ ఇదే పరిస్థితి.

టీచర్ల బదిలీ కౌన్సెలింగ్‌లో
నిబంధనలు తూచ్



డీఈవో కార్యాలయంలో నిర్వహిస్తున్న కౌన్సెలింగ్

- ప్రొవిజినల్, ఫైనల్ లిస్టుల్లేకనే కౌన్సెలింగు
- రెగ్యులర్ హెచ్ఎంల కౌన్సెలింగ్ వాయిదా
- అభ్యంతరాలతో నేటి మధ్యాహ్నం నిర్వహణ

2

అభివృద్ధికి నమూనా అంటే
ఇదేనా?

- పథకాల అమలులో వెనకబడ్డ కుప్పం నియోజకవర్గం
- అభివృద్ధి ర్యాంకుల జాబితాలో సీఎం, మంత్రి ఇలాకాల పరిస్థితి అధ్వానం

వివరాలు 2లో..



హాయ్ పిల్లలూ!



మహాసముద్రం అంగన్‌వాడీ పిల్లలతో మమేకమైన కలెక్టర్ భార్యాపిల్లలు

వివరాలు 16లో..

పథకాల అమలులో వెనుకబడ్డ కుప్పం

ర్యాంకింగు జాబితాలో దిగజారిన నియోజకవర్గం

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ నియోజకవర్గం నుంచీనే శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదేళ్ళ పాటు మూతపడిన నియోజకవర్గ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ మూడేళ్ళ కిందట మళ్ళీ ప్రాణం పోసుకుంది. ముఖ్యమంత్రి తరచూ జరిపే పర్యటనలతో పాటు జిల్లా అధికార యంత్రాంగం యావత్తూ ఆ నియోజకవర్గం పైనే దృష్టి సారించి వుంటుంది. రాష్ట్రంలో ప్రభుత్వం కొత్తగా ఏ పథకం, కార్యక్రమం ప్రవేశపెట్టాలన్నా తొలుత ప్రయోగాత్మకంగా ఆ నియోజకవర్గంలోనే పురుడు పోసుకోవాలి. ఇక నిధుల సంగతి చెప్పక్కర్లేదు. వరదలాగా నియోజకవర్గాన్ని ముంచెత్తుతూ వుంటాయి. ఇంతా చేసి తాజాగా జిల్లా యంత్రాంగం ప్రకటించిన అభివృద్ధి ర్యాంకుల జాబితాలో ఆ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిపోయింది. రెండు మండలాలు 20 లోపు ర్యాంకులతో పర్వాలేదనిపించగా నియోజకవర్గ కేంద్రం సహా మరో మండలం అట్టడుగుకు పడిపోయాయి. దీంతో గత మూడేళ్ళుగా అక్కడ జరిగిందేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇంతకీ ఆ నియోజకవర్గం అభివృద్ధికి నమూనాగా మారిందని జనం భావిస్తున్న కుప్పం.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం 1989కి ముందు పని



కుప్పం పంచాయతీ కార్యాలయం

ష్మెంటు ఏరియాగా పేరొందింది. తర్వాత చంద్రబాబు నాయుడి కృషితో గణనీయంగా అభివృద్ధి చెందింది. గ్రామాలకు తారు రోడ్లు సహా తాగునీరు, పాఠశాలలకు భవనాలు వంటి మౌలిక సదుపాయాలతో పాటు విద్యా, వైద్య సంస్థల ఏర్పాటుతో కుప్పం రూపురేఖలను ఆయన సమూలంగా మార్చివేశారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేసి దానికి ఆర్డీవో స్థాయి అధికారిని ప్రాజెక్టు ఆఫీసర్‌గా నియమించారు. అయితే 2004 నుంచీ 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కడాకు గ్రహణం పట్టింది. అభివృద్ధి. స్తంభించిపోయింది. 2014లో చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడంతో కుప్పం నియోజకవర్గానికి పట్టిన గ్రహణం తొలగిపోయిందని ప్రజలు భావించారు. దానికితగ్గట్టే ఆయన కడాను పునరుద్ధరించి ఆర్డీవో ర్యాంకు అధికారిని పీవోగా నియమించారు. తాను కూడా తరచూ పర్యటిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. హంద్రీ-నీవా జలాలను కుప్పానికి అందించాలని ప్రాజెక్టు డిజైన్నే మార్చివేశారు. ఇక గతంలో పనిచేసిన కలెక్టర్ సిద్ధార్థజైన్ అయితే కుప్పానికే మాత్రమే ఆయన కలెక్టర్ అని ఆరోపణలు, విమర్శలు భరించి మరీ కుప్పం నియోజకవర్గానికే అధిక సమయం కేటాయించారు. రెండు నెలల కిందట ఆయన స్థానంలో ప్రద్యుమ్న కలెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పరిగణిస్తున్న పది పథకాలు, కార్యక్రమాలను గీటురాళ్ళుగా తీసుకుని వాటి అమలులో ప్రతి పక్షం రోజులకూ మండలాలు సాధించే అభివృద్ధిని నమోదు చేయాలని సంకల్పించారు. గత నెల 16వ తేదీ నుంచీ 31వ తేదీ వరకూ నమోదైన అభివృద్ధిని పరిశీలించి బుధవారం ర్యాంకులు ప్రకటించారు. ఈ తొలి ఫలితాల్లో మొదటి నాలుగు స్థానాల్లో నిలుస్తాయని భావించిన కుప్పం నియోజకవర్గ మండలాలు అశ్చర్యకరంగా కిందకు పడిపోయాయి. రామకుప్పం మండలం 11వ ర్యాంకు, శాంతిపురం మండలం 18వ ర్యాంకు సాధించి కాస్త పర్వాలేదనిపించగా కుప్పం మండలమైతే 37వ ర్యాంకుకు, గుడుపల్లె మండలం 56వ ర్యాంకుకు దిగజారిపోయాయి. జిల్లా సగటు మార్కులు 52.55 కాగా అంతకంటే దారుణంగా కుప్పం 50.04 మార్కులు, గుడుపల్లె 45.36 మార్కులు చొప్పున సాధించాయి. జిల్లా అధికార యంత్రాంగం పెద్దగా పట్టించుకోని రామచంద్రాపురం, చిన్నగొట్టిగల్లు, పెద్దమండ్యం, గంగవరం, నగరి, పాకాల, వెదురుకుప్పం, ఎర్రావారిపాళెం, పులిచెర్ల మండలాలు తొలి తొమ్మిది స్థానాలు దక్కించుకోవడం విస్తుగొలుపుతోంది. వీటిలో ఎక్కువ మండలాలు మారుమూల ప్రాంతాలు కావడం గమనార్హం. మంత్రి అమరనాథరెడ్డి నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె 40వ స్థానంలో, పలమనేరు 43వ స్థానంలో, వి.కోట 46వ స్థానంలో, పెద్దపంజాణి 53వ స్థానంలో నిలవగా కేవలం గంగవరం ఒకటి మాత్రమే 4వ స్థానంలో నిలిచి పరువు దక్కించింది. ఇవి మొదటి ఫలితాలే కావచ్చు. కానీ ముఖ్యమంత్రి, మంత్రి ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనే ప్రాధాన్యత కలిగిన పథకాల అమలు తీసికట్టుగా వుందని వుందని ఫలితాలు తేల్చడం మాత్రం సమర్థనీయం కాదు. కలెక్టర్ ప్రద్యుమ్న తీసుకున్న చర్యలతో క్షేత్రస్థాయి వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలో మొత్తం 65 మండలాలుండగా జిల్లా సగటు మార్కులు సాధించిన మండలాల సంఖ్య 25కు మాత్రమే పరిమితం కావడం పరిస్థితి ఎలా వుందో తెలియజేస్తోంది. ఇకమీదటైనా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న అంశాల్లో ప్రత్యేకించి ముఖ్యమంత్రి, మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మండలాలు ముందుకు పరుగులు తీసి ఇతర మండలాలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరముంది.



గోడపై కౌన్సెలింగ్ జాబితాను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బదిలీ కౌన్సెలింగ్‌లో నిబంధనలు తూచ్

ప్రొవిజినల్ లిస్టు.. ఫైనల్ లిస్టూ లేకనే కౌన్సెలింగు ● రాత్రి తొమ్మిదిలోగా ముగించాల్సివున్నా ఆపైనే నిర్వహణ ● తొలిరోజే అస్పత్రి పాలైన ఇద్దరు డీఈవో కార్యాలయ సిబ్బంది

చిత్తూరు సిటీ: టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ గందరగోళంగా తయారవుతోంది.బదిలీల్లో పాటించాల్సిన నిబంధనలను పాటిస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా కౌన్సెలింగ్ ప్రక్రియ దాదాపు పూర్తికావస్తుండడంతో మన జిల్లాలో కూడా వీలైనంత త్వరగా ముగించేయాలని విద్యాశాఖ అధికారులపై ఒత్తిడి ఎక్కువవుతోంది.దీంతో టీచర్ల బదిలీల్లో పాటించాల్సిన కనీస నిబంధనలను కూడా పాటించకుండానే వీలైనంత త్వరగా ముగించేందుకు ప్రయత్నిస్తున్నారు. జూలై నెలలో ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూలులో దాదాపు నెలరోజుల సమయమిచ్చింది.అయితే రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో అప్పుడు కౌన్సెలింగ్ చేపట్టలేదు.ఈనెల ఒకటిన చేపట్టిన కౌన్సెలింగ్‌లో 10,264 మంది టీచర్ల బదిలీల తతంగాన్ని ఎనిమిది రోజుల్లో పూర్తిచేసేయాలని ప్రయత్నిస్తుండడంతో విమర్శలు తప్పడం లేదు.

అన్ని జాబితాలు గంటముందే..

రేషనలైజేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత కౌన్సెలింగ్ షెడ్యూలును విడుదల చేస్తూ ఖాళీల జాబితాను, సీనియారిటీ జాబితా(ప్రొవిజినల్ లిస్టు)ను ప్రకటించాల్సివుంటుంది. దీనిపై బదిలీలకు అర్హులైన టీచర్ల నుంచి అభ్యంతరాలు, కరెక్షన్లకు కొంత సమయమివ్వాల్సి వుంటుంది. ఆ తర్వాత ఫైనల్ లిస్టును ప్రకటించి తదుపరి కౌన్సెలింగ్‌ను చేపట్టాల్సి వుంది. అయితే అవేమీ లేకుండా మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు అర్హులైన వారికి ఫోన్లలో సమాచారాన్ని చేరవేశారు. వారొచ్చిన తర్వాత కౌన్సెలింగ్‌కు గంట ముందు ఓ లిస్టును గోడపై అతికించి దాన్ని చూసుకుని కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని డీఈవో సూచించారు.దీంతో టీచర్లు కిందామీద పడుతూ ఖాళీల లిస్టు, సీనియారిటీ లిస్టులను ఒకేసారి చూసుకుని కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. అయితే మంగళవారం జరిగిన కౌన్సెలింగ్ కేవలం 130 మంది ఫిజికల్ డైరెక్టర్లకు మాత్రమే కావడంతో వారు తొలిరోజనుకుని సర్దుకుపోవడంతో సాఫీగా జరిగిపోయింది. అయితే బుధవారం నిర్వహించిన హెచ్‌ఎంలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలు 380 మంది వరకు వుండడంతో డీఈవో కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగు నిర్వహిస్తామని పేర్కొన్నారు.దీంతో ఉదయం 10గంటల నుంచే బదిలీలకు అర్హులైన హెచ్‌ఎంలు డీఈవో కార్యాలయానికి చేరుకున్నారు. కాని సాయంత్రం వరకు కూడా కౌన్సెలింగ్ చేపట్టలేదు. అమరావతి నుంచి కమిషనర్ తన లాగిన్‌లోకి వచ్చి మార్పులు చేసేంత వరకు కౌన్సెలింగ్ చేపట్టడం కుదరదని చెప్పడంతో అంతా వేచివుండాల్సివచ్చింది.

తొమ్మిదికి పైన కౌన్సెలింగ్ చేపట్టరాదు

టీచర్ల కౌన్సెలింగ్‌ను రాత్రి తొమ్మిది గంటలకు పైన చేపట్టరాదంటూ విద్యాశాఖ కమిషనర్ నుంచి స్పష్టమైన ఆదేశాలున్నాయి.ఈ విషయాన్ని డీఈవో కార్యాలయ కంప్యూటర్లన్నీ స్క్రోలింగ్ రూపంలో తెలుపుతున్నా అర్ధరాత్రి వరకు కౌన్సెలింగు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామంటూ చంటిబిడ్డ తల్లులు, వ్యాధిగ్రస్తులు వాపోతురు. మంగళవారం అర్ధరాత్రి వరకు కౌన్సెలింగు నిర్వహించడంతో టెన్షన్‌కు గురైన డీఈవో కార్యాలయానికి చెందిన ఇద్దరు ఉద్యోగులు అనారోగ్యం పాలయ్యారు. ఒకరు వేలూరు సీఎంసీ లోనూ, మరొకరు తిరుపతి స్విమ్స్ లోనూ చికిత్సపొందుతున్నారు.

ఇదంతా ప్రభుత్వ నిర్లక్ష్యమే

టీచర్ల బదిలీల కౌన్సెలింగ్‌పై ప్రభుత్వానికే క్లారిటీ లేదు. దీంతో జిల్లా విద్యాశాఖ అధికారుల్లో కూడా అయోమయం తప్పడం లేదు. టీచర్లు కూడా గందరగోళానికి గురవుతున్నారు. విద్యాశాఖ అధికారులు హడావుడిగా కౌన్సెలింగ్ చేపట్టడం వల్ల తప్పులు జరిగే ప్రమాదముంది. సమన్యాయం జరిగే పరిస్థితి వుండదు.

- రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌టీఎఫ్ నేత

గంట ముందుగా ప్రకటిస్తున్నాం

డీవైఈవోలు, ఎంఈవోల ద్వారా మండలాల్లో ఖాళీల జాబితా, సీనియారిటీ జాబితాలను ప్రకటిస్తున్నాం, అంతే కాకుండా కౌన్సెలింగ్ జరిగే ప్రాంతంలో కూడా గంటకు ముందుగా ప్రకటిస్తున్నాం. ముందుగా ప్రకటించేందుకు సమయం లేనందున ఫోన్లలో కూడా వివరాలు అందిస్తున్నాం. వీలైనంత వరకు రాత్రి 9గంటలలోగా కౌన్సెలింగ్ పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తాం.

- ఇన్‌ఛార్జి డీఈవో శామ్యూల్

ఇది చాలా ఇబ్బందికరం

నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు కౌన్సెలింగ్ చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఖాళీల జాబితాతోపాటు సీనియారిటీ జాబితాను ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఒకరోజు ముందుగా ప్రకటించాలి. దానివల్ల తప్పులు దొర్లేందుకు ఆస్కారముండదు. కౌన్సెలింగ్‌కు గంట ముందుగా లిస్టు ప్రకటించడంతో అంతా గందరగోళమవుతోంది.

- గిరిప్రసాద్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు



డీఈవో కార్యాలయంలో హెచ్ ఎంలకు కౌన్సెలింగ్

హెచ్‌ఎం కౌన్సెలింగ్ వాయిదా

టీచర్ల అభ్యంతరాలతో నేటి మధ్యాహ్నం నిర్వహణ

చిత్తూరు సిటీ: టీచర్ల బదిలీ కౌన్సెలింగులో బుధవారం రెగ్యులర్ హెచ్‌ఎంలకు జరగాల్సిన కౌన్సెలింగ్ వాయిదాపడింది. తిరిగి గురువారం మధ్యాహ్నం 2గంటలకు నిర్వహించనున్నట్లు విద్యాశాఖాధికారులు బుధవారం రాత్రి ప్రకటించారు. కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం బుధవారం రెగ్యులర్ హెచ్‌ఎంలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంల బదిలీల కౌన్సెలింగ్ డీఈవో కార్యాలయంలో జరగాల్సి ఉంది. దీని కోసం 360 మంది హెచ్‌ఎంలు ఉదయం 10 గంటలకే డీఈవో కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సాంకేతిక కారణాల వల్ల సాయంత్రం 6 గంటలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ప్రకటించారు. అయితే 6 గంటలకు కూడా కౌన్సెలింగ్‌కు పిలవలేదు. ఆరుగంటలకుపైన అమరావతి నుంచి గ్రీన్‌సిగ్నల్ రావడంతో బదిలీలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. 120 మంది ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలకు డీఈవో ఆఫీస్‌లో,240 మంది రెగ్యులర్ హెచ్‌ఎంలకు పీసీఆర్ హైస్కూల్‌లో కౌన్సెలింగ్ జరుగుతుందని డీఈవో ప్రకటించారు.దీంతో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలకు డీఈవో ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ప్రారంభించగా రెగ్యులర్ హెచ్‌ఎంలకు విద్యాశాఖ అధికారులు పీసీఆర్ కళాశాలలో కౌన్సెలింగు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే వారికి సంబంధించి ప్రొవిజనల్ లిస్టును అప్పటికప్పుడు అధికారులు ప్రకటించడంతో చాలామంది హెచ్‌ఎంలు అభ్యంతరాలను లేవనెత్తారు. దాంతో వాటి పరిష్కారం కోసం గురువారం నాటికి వాయిదావేశారు.కాని పూర్తయిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంలకు మాత్రం బదిలీ ఆదేశాలను జారీ చేయలేదు. ఆన్‌లైన్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా విద్యాశాఖాధికారులు ప్రకటించారు.

'ప్రగతికి పది సూత్రాల అమలు'లో

పది మండలాలు భేష్



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: ప్రగతికి పది సూత్రాల అమలులో పది మండలాలు మంచి పనితీరు చూపాయంటూ ఆయా ఎంపీడీవోలను కలెక్టర్ ప్రద్యుమ్న అభినందించారు. బుధవారం నీరు-ప్రగతి, పంట సంజీవని, స్వచ్ఛ పంచాయతీ, డ్రిప్ ఇరిగేషన్, ఓడీఎఫ్, సీసీ రోడ్ల నిర్మాణం తదితర పది సూత్రాల పథకాల అమలుపై గతనెల 15 నుంచి 31 వతేదీ వరకు 66 మండలాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ విషయమై బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రద్యుమ్న వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ..పది సూత్రాలను పటిష్టంగా అమలు చేసే ప్రతి మండలానికీ ప్రత్యేక మార్కులు, ర్యాంకులు కేటాయిస్తామన్నారు. ఈ మేరకు 66.42 శాతం మార్కులతో రామచంద్రాపురం మండలం ప్రథమ, 63.22 శాతంతో చిన్నగొట్టిగల్లు ద్వితీయ, 63.07 మార్కులతో పెద్దమండ్యం మండలం తృతీయస్థానం పొందినట్లు చెప్పారు. తర్వాతి స్థానాల్లో గంగవరం మండలం 62శాతం, నగరి-61.24 శాతం,పాకాల-61.16శాతం, వెదురుకుప్పం - 61.09 శాతం, ఎర్రావారిపాళెం-60.06 శాతం, పులిచెర్ల-60.14 శాతం, శ్రీకాళహస్తి -58.37 శాతం మార్కులు సాధించినట్లు చెప్పారు. అనంతరం పదిస్థానాలు పొందిన మండలాల ఎంపీడీవోలు, అధికారుల పనితీరును కలెక్టర్ అభినందించారు. మిగిలిన మండలాల అధికారులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలాలను స్ఫూర్తిగా తీసుకుని పోటీతత్వంలో పనిచేయాలని సూచించారు.

జిల్లాలో బెల్టుషాపులు కన్పించరాదు...

జిల్లాలో బెల్టుషాపులు కన్పించరాదనీ, ఎక్కడైనా నిర్వహిస్తుంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ప్రద్యుమ్న హెచ్చరించారు.బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెల్టుషాపుల నిర్వహణతో తలెత్తే రోజువారీ సమస్యలు, కేసుల నివేదికను జేసీకి అందించాలని సూచించారు. అధికారుల దాడుల్లో 46 బెల్టుషాపులను రద్దు చేశామని గుర్తుచేశారు. లైసెన్సు పొందిన 430 మద్యంషాపులకు బదులుగా 370 మాత్రమే ఏర్పాటయ్యాయని చెప్పారు. జిల్లాలో 74 ఇసుక రీచ్‌లుండగా, కొన్నిచోట్ల అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. నిర్ణీత ధరకే ఇసుక విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జేసీ శ్రీగిరీషా, ట్రైనీ కలెక్టర్ కీర్తి చేకూరి, డీఆర్వో రజియాబేగం, పీడీలు కూర్మనాథ్, రవిప్రకాశ్‌రెడ్డి,వ్యవసాయశాఖ జేడీ విజయ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ రామకృష్ణ, ఎక్సైజ్ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

పాముకాటుతో మూడేళ్ల బాలుడు మృతి



ధనుష్ మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులు

కలకడ: పాముకాటుతో బాలుడు మృతి చెందిన సంఘటన కలకడ మండలంలో చోటు చేసుకుంది. ఎర్రకోటపల్లె పంచాయతీ మల్లారపువాండ్లపల్లెకు చెందిన శివశంకర్, శారద దంపతుల కుమారుడు ధనుష్(3) ఇంట్లో పడుకుని ఉండగా బుధవారం వేకువజామున పాము కాటువేసింది.గుర్తించిన తల్లిదండ్రులు బాలుడిని తొలుత కలికిరి మండలం మేడికుర్తిలో ఓ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యుడు చూడకుండానే బాలుడు చనిపోయాడని చెప్పడంతో కలికిరి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా వైద్యులు బాలుడిని పరీక్షించకుండానే చనిపోయాడని చెప్పడంతో ఇంటికి తీసుకువెళ్లారు. ఇంటికెళ్లిన తరువాత మూత్రం విసర్జించి ఉదయం 7గంటలకు చనిపోయాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు చికిత్స చేసి ఉంటే తమ కుమారుడు బతికి ఉండేవాడని వాపోయారు. తలనీలాలు సమర్పించేందుకు బుధవారం కుమారుడిని తిరుమలకు తీసుకెళ్లేందుకు నిర్ణయించుకున్నామని, ఇంతలోనే మృత్యువాతపడ్డాడని తల్లిదండ్రులు బోరున విలపించారు.

లారీ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి (పాతచిత్రం)

తిరుపతి (నేరవిభాగం): లారీ ప్రమాదంలో గాయపడి రుయాలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి బుధవారం మృతి చెందాడు. ట్రాఫిక్ సీఐ పార్థసారథి కథనం మేరకు.. ఇందిరా మైదానం సమీపంలో యు టర్న్ తీసుకునే క్రమంలో ఓ లారీ వెనుక చక్రాలు వైఎస్సార్ విగ్రహం వద్ద కూర్చొని ఉన్న ఓ వ్యక్తి రెండు కాళ్లపైకి ఎక్కాయి. కాళ్లు నలిగి తీవ్రంగా గాయపడ్డ అతడిని 108ద్వారా రుయాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సుమారు 5.5 అడుగుల ఎత్తు, నలుపు రంగు, మాసిన గడ్డం, 55 ఏళ్ల వయసున్న అతను భిక్షగాడిలా ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 0877-2289011, 94407 96759, 94923 72864 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

32మంది ఎస్ఎస్‌బీపేటవాసులకు రిమాండ్



సత్యవేడు కోర్టు ప్రాంగణంలో లాయర్లతో ఎస్ఎస్‌బీపేటవాసులు

సత్యవేడు: పిచ్చాటూరు మండలం ఎస్ఎస్‌బీపేటలో మద్యం దుకాణం ఏర్పాటు చేయ వద్దంటూ గ్రామస్థులు జూలై 9వ తేదీన ఆందోళన చేసిన విషయం విదితమే. ఈ వివాదంలో పిచ్చాటూరు పోలీసులు 36మందిపై కేసు నమోదు చేశారు.దీంతో గ్రామస్థులు గత నెల 13వ తేదీన సత్యవేడు జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ఆదినారాయణను కలిసి తమపై అక్రమ కేసులు బనాయించారని,విచారించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై న్యాయమూర్తి కేసు విచారణలో ఉన్నప్పుడు తాను చేసేదేమి లేదని వారికి చెప్పారు. ఈ నేపథ్యంలో బుధవారం న్యాయవాదుల సమక్షంలో 32మంది లొంగిపోగా న్యాయమూర్తి 15రోజుల పాటు రిమాండుకు ఆదేశించారు. దీంతో వారందరినీ చిత్తూరు జైలుకు పోలీసులు తరలించారు.మిగిలిన నిందితుల్లో ముగ్గురు పరారీలో వుండగా ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మనోహర్ తెలిపారు.

తిరుపతిలో బాణాసంచా

అక్రమ విక్రయాలు

● ఇద్దరి అరెస్టు
● రూ.72వేల సరుకు స్వాధీనం

తిరుపతి (నేరవిభాగం): అనుమతులు లేకుండా రహస్యంగా టపాకాయల అక్రమ వ్యాపారం చేస్తున్న ఇద్దరిని తిరుపతి వెస్ట్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. వెస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపిన ప్రకారం.. గాంధీరోడ్డులోని పూల మార్కెట్ వద్ద టెంకాయల వ్యాపారులు విష్ణు, రహంతుల్లా కొంత కాలంగా బాణాసంచా వ్యాపారాన్ని రహస్యంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందడంతో వెస్ట్ పోలీసులు మంగళవారం రాత్రి వారి షాపులను తనిఖీ చేశారు. విష్ణు వద్ద నిల్వ ఉంచిన రూ.56 వేల టపాకాయలు, రహంతుల్లా వద్ద రూ.16వేల సరుకును సీజ్ చేశారు. పేలుడు పదార్థాల యాక్టు ప్రకారం నిందితులపై కేసు నమోదుచేసి బుధవారం రిమాండుకు పంపించారు.

హంద్రీ-నీవా కాలువ గట్టుపై హత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ శ్రీధర్‌నాయుడు

కలకడ: గుర్తు తెలియని వ్యక్తి హత్యకు గురైన సంఘటన కలకడ మండలంలో చోటు చేసుకుంది. వాల్మీకిపురం సీఐ శ్రీధర్‌నాయుడు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పోతువారిపల్లెకు సమీపంలో హంద్రీ-నీవా కాలువ గట్టుపైన మంగళవారం రాత్రి 40 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తిని కొట్టి చంపి దాదాపు 30 అడుగుల లోతు కాలువలో పడేశారన్నారు. హత్య జరిగిన చోట బీరుబాటిళ్లు ఉన్నాయి. మృతుడు నల్లని జీన్స్‌ప్యాంటు, నలుగు, తెలుపు చెక్స్ ఉన్న వైట్ షర్టు ధరించి ఉన్నాడని, వెంట్రుకలకు రంగు కూడా వేసుకున్నాడని చెప్పారు. కడపజిల్లా పోరుమామిళ్ల నుంచి తిరుపతికి జూలై 31వ తేదీ మధ్యాహ్నం ఇద్దరు వెళ్లినట్లు అతని వద్ద బస్సు టికెట్లు లభించిందన్నారు. అలాగే బ్రహ్మంగారి మఠం, జ్యోతిష్యాలయం, మరో విజిటింగ్ కార్డు అతని జేబులో లభించాయన్నారు. అతడిది కడప జిల్లా పోరుమామిళ్ల ప్రాంతం అయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. చిత్తూరు నుంచి క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని పరిశీ లించింది. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కలకడ, కలికిరి, వాల్మీకిపురం ఎస్ఐలు చాంద్‌బాషా, పురుషోత్తంరెడ్డి, వెంకటేశ్వర్లు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

ఇద్దరు ఎస్పీలకు

మానవ హక్కుల కమిషన్ నోటీసులు

పలమనేరు:పోలీసులు తనను అక్రమంగా 26 రోజులపాటు నిర్భందించారని పలమనేరు వాసి ఒకరు మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించడంతో చిత్తూరు,తిరుపతి ఎస్పీలకు నోటీసులు జారీ అయ్యాయి. వివరాలు ఇలా ... పలమనేరు పట్టణం ఎద్దులసంత వీధిలో నివాసమున్న మహబూబ్ ఆలీ, అతని కుమారుడు సల్మాన్ ను ఈ ఏడాది మే 6న ఎస్ఐ లోకేష్ స్టేషన్ లో నిర్భందించి రూ.12.50 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో మహబూబ్ ఆలీ కుమారుడు సోయాబ్ చిత్తూరు కోర్టును ఆశ్రయించి మే 11న సెర్చ్ వారెంట్ తీసుకురాగా మహబూబల్ ఆలీని వదిలి వేశారు. అయితే సల్మాన్ ను మే 13న తిరుచానూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.విషయం తెలుసుకున్న మహబూబ్ ఆలీ ఆ సీఐను కలిసి తన కుమారుడిని విడిచి పెట్టాలని ప్రాధేయపడినా ఫలితం లేకుండా పోయింది.దీంతో మహబూబ్‌ఆలీ హైకోర్టును ఆశ్రయించి హెబియస్‌కార్పస్ పిటీషన్ ను దాఖలు చేశారు. దీంతో తిరుచానూర్ సీఐ జూన్ 1న సల్మాన్ పై ఓ కేసు నమోదు చేసి తిరుపతి 5వ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా సల్మాన్ తనను పోలీసులు అక్రమంగా 26 రోజులు నిర్భందించి శారీరకంగా హింసించారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ విషయం హైకోర్టుకు తెలపడంతో హైకోర్టు న్యాయమూర్తి నాగార్జునరెడ్డి స్పందిస్తూ నిర్భందించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని సూచించడంతో సల్మాన్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై రాష్ట్ర మానవహక్కుల సంఘం ప్రాథమిక సాక్ష్యాలు ఉన్నందున కేసు విచారణకు స్వీకరించి తిరుపతి అర్బన్ ఎస్పీ, చిత్తూరు ఎస్పీలకు నోటీసులు జారీ చేసింది. అక్రమ నిర్బంధం ఆరోపణల మీద సెప్టెంబర్ 4లోపు విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

ఏసీబీకి పట్టుబడిన

ఇరిగేషన్ డీఈ ప్రాసిక్యూషన్‌కు అనుమతి

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన చిత్తూరు జలవనరుల శాఖ డీఈ తాటిపర్తి చెంచు వెంకటసత్యనారాయణరెడ్డిని ప్రత్యేక కోర్టులో ప్రాసిక్యూట్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి జారీ చేసింది. వివరాలివీ.. ఐరాల మండలం తిరువణంపల్లెకు చెందిన ముల్లకూరు బాబునాయుడు చిన్నపాటి కాంట్రాక్టు పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గతేడాది ఆయన ఐరాల మండలంలో నీరు-చెట్టు పథకం కింద రెండు పనులు చేపట్టారు. చిగరపల్లె వద్ద చీకిలిగుట్ట నుంచి కంసానిచెరువు వరకు సప్లై ఛానెల్ పూడికతీత పనులను రూ.3 లక్షల అంచనాతో, తిరువణంపల్లె సమీపంలోని పల్లిచెరువు నుంచి పూటుచెరువు వరకూ సప్లైఛానెల్ పూడికతీత పనులను రూ.1.50 లక్షల అంచనాతో నామినేషన్ ప్రాతిపదికన కాంట్రాక్టు పొందారు. అనంతరం ఆయన పనులు పూర్తి చేసి బిల్లులు మంజూరు చేయాలని ఏఈకి విన్నవించారు. దీంతో సెప్టెంబరు మొదటివారంలో వాటిని ఏఈ ఆమోదం కోసం డీఈ తాటిపర్తి చెంచు వెంకటసత్యనారాయణరెడ్డికి పంపించారు. అయితే ఆయన డబ్బు డిమాండ్ చేయడంతో నవంబర్ 21న బాబునాయుడు తిరుపతి ఏసీబీ డీఎస్పీని కలసి డీఈపై ఫిర్యాదు చేశారు. చెక్ మెజర్ చేయడానికి, పైఅధికారులకు బిల్లులు పంపడానికి రూ.30 వేలు లంచమివ్వాలని ఆయన డిమాండు చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 7న బిల్లుల విషయమై ప్రస్తావించగా లంచం ఇవ్వకుంటే పనుల్లో క్వాలిటీ లేదంటూ వెనక్కు పంపుతానని బెదిరించినట్లు పేర్కొన్నారు. అంత ఇవ్వలేనని విన్నవించగా రూ.20 వేలు అందజేయాలని కోరినట్లు వివరించారు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ డీఈ సత్యనారాయణరెడ్డిపై క్రైమ్ నెం.9-ఆర్‌సిటి-టిపిటి-2016తో కేసు నమోదు చేసింది. అనంతరం నవంబర్ 23న బాబునాయుడు చిత్తూరులోని జలవనరుల శాఖ కార్యాలయంలో డీఈ సత్యనారాయణరెడ్డికి రూ.20 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. పూర్తి ఆధారాలు, వివరాలతో ఏసీబీ అధికారులు డీఈపై కేసు నమోదు చేశారు. దీంతో నెల్లూరు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో ఆయన్ను ప్రాసిక్యూట్ చేయడానికి ప్రభుత్వం అనుమతినిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

బ్రహ్మోత్సవాలకు కాణిపాక ఆలయం ముస్తాబు

ఐరాల(కాణిపాకం): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఆలయ రాజగోపురానికి రంగు వేసే పనులను బుధవారం అధికారులు ప్రారంభించారు. దీంతో పాటు అణివేటి, సుపథ మండపాలను ముస్తాబు చేస్తున్నారు. త్వరలో ఆలయానికి విద్యుత్ దీపాలంకరణతో అందంగా తీర్చి దిద్దుతామని అధికారులు చెప్పారు. చలువ పందిళ్లు, క్యూలైన్ల ఏర్పాటు పనులు చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.



రాజగోపురానికి రంగులు

రైతులకు మామిడి మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చాముండేశ్వరి

పాకాల: మండల సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం రైతులకు మామిడి మొక్కల పంపిణీ జరిగింది. మండలంలోని గుంతగాదంకి వద్ద ఉన్న ఫారెస్ట్ నర్సరీలో ఎంపీపీ చాముండేశ్వరి, జడ్పీటీసీ సురేష్ చౌదరి చేతులమీదుగా 500 మొక్కలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న రైతులకు మాత్రమే సబ్సిడీ పోను మొక్క రూ.36 వంతున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమరనాథ్, ఎంపీటీసీ ఐ.గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీడీవో షైలా

యాదమరి: మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆశ్రయించే పిల్లలకు సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలని ఎంపీడీవో పారిజాతం ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషX కార్యాలయలో జరిగిన అధికారుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్తు సౌకర్యం, తాగునీటి వసతి ఉండాలని సూపర్‌వైజర్లకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ట్రాXస్కో ఏఈ తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీడీవో షైలా అన్నారు. బుధవారం పలుశాఖల అధికారులతో ఆమె మాట్లాడుతూ.. మండలంలో ని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వసతులను కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ గఫూర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరమ్మ, సూపరింటెండెంట్ రెడ్డిబాబు, ఉపాధి కన్సల్టెంట్ మధుసూధన్ నాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు లావణ్య, వనజాక్షి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ



శాంతి హోమం నిర్వహిస్తున్న అర్చకులు

పెనుమూరు: స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలాభిషేకం, రుద్రాభిషేకం, కలశపూజ, శాంతి హోమం, పూర్ణాహుతి, బలి పీఠ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు, భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు దాతల చేయూత అభినందనీయం







ఓటేరుపల్లె, దామలచెరువు, పి.రెడ్డివారిపల్లెల్లో విద్యార్థులకు బోధన సామగ్రిని అందజేస్తున్న దాతలు, అధికారులు

యాదమరి: పేద విద్యార్థులకు దాతలు సాయం చేయాలని ఎంపీడీవో పారిజాతం కోరారు. మండల పరిధిలోని ఓటేరుపల్లె ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు బుధవారం హెట్‌శ్రీ సంస్థ ప్రతినిధులు నోటు పుస్తకాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మండల పేదల విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపాధ్యాయులు తులసి, మునెయ్య, హెట్‌శ్రీ సంస్థ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

దామలచెరువులో: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఛైర్‌పర్సన్ కుప్పస్వామి నాయుడు విద్యా సామాగ్రిని వితరణగా అందించారు. ఎంఈవో బాబ్జీ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఛైర్మన్ విశ్వప్రసాద్, కార్యదర్శి మనోహర్ నాయుడు, హెచ్‌ఎంలు శివశంకర్, జగన్మోహన్‌రావు, వెంకటసిద్ధులు, విజయీశ్వరనాయుడు, రఫి, హేమశేఖర్, సీఆర్పీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఐరాలలో: మండలంలోని పి.రెడ్డివారిపల్లె ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు బుధవారం తనూజ్ బోధన సామగ్రిని వితరణగా అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి బాగా చదువుకోవాలనే తన వంతు సాయం అందించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ముత్యాలు, హెచ్‌ఎం శ్రీనివాసులు, ప్రముఖులు రామ్మూర్తిరెడ్డి సుహాసిని, సరళ తదితరులు పాల్గొన్నారు.

రేపు కాణిపాకంలో వరలక్ష్మీ వ్రతం

ఐరాల(కాణిపాకం): వరసిద్ధుడి అనుబంధ వరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటలకు కాణిపాకంలో గరుడసేవ నిర్వహించనున్నట్లు వివరించారు. 8 గంటలకు ఆలయ మూలవిరాట్‌కు అభిషేకం, 10 గంటలకు స్నపన తిరుమంజనం, 12 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత వరదరాజస్వామి కల్యాణం, రాత్రి కల్పవృక్ష వాహనసేవ నిర్వహించనున్నట్లు వివరించారు. కాణిపాకం తరలి వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలోని భక్తులు తరలి వచ్చి వరసిద్ధుడి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

రూ.1.05 కోట్లతో ఏడు పంచాయతీ కార్యాలయాలకు కొత్త భవనాలు: ఏఈ

గంగాధరనెల్లూరు: మండలంలోని ఏడు పంచాయతీలకు రూ.1.05 కోట్లతో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ ఏఈ జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పాచిగుంట, ముక్కళత్తూరు, మహదేవమంగళం, వేల్కూరు, చిన్నవేపంజేరి, బంగారెడ్డిపల్లె, గంగాధరనెల్లూరు పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రూ.15 లక్షల వంతున నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. ఇందులో ఉపాధి నిధులు రూ.13.50 లక్షలు, పంచాయతీ గ్రాంట్ కింద రూ.1.50 లక్షలు మంజూరైనట్లు చెప్పారు.

వేప లేపనంతో తెగుళ్ల నివారణ

తవణంపల్లె: పండ్ల తోటలను ఆశించే తెగుళ్లను వేప లేపనంతో నివారించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి రామమోహాX రావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ.. వేపఆకులు, ఆవు మూత్రం తదితర వాటితో రైతులు ఈ లేపనం తయారు చేసుకోవచ్చని చెప్పారు. దీనిని చెట్ల మొదళ్లకు పూయడం ద్వారా కాండం నునుపుగా తయారై చెట్టు పెరుగుదలకు తోడ్పడుతుందని వివరించారు. ఇందుకు 50 లీటర్ల నీళ్లు, 20 లీటర్ల ఆవుమూత్రం, 20 కేజీల దేశీయ ఆవుపేడ, పది గ్రాముల ఇంగువ, 10 కేజీల వేప ఆకుగుజ్జు అవసరమని ఆయన సూచించారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం శివశంకర్

దామలచెరువు: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని క్లస్టర్ హెచ్‌ఎం శివశంకర్ అన్నారు. పంచాయతీ పరిధిలోని పదిపుట్లబైలు ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పరిశీలించి, సాంఘికశాస్త్ర పాఠ్యాంశాలను బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయలక్ష్మి, సీఆర్పీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి కక్కయ్య ఆరాధనోత్సవాలు



ఐరాల: వీరబ్రహ్మేంద్ర స్వామి శిష్యుడు కక్కయ్య, ముత్తెమ్మ దంపతుల ఆరాధనోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ బుధవారం మండలకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు పట్నంసుబ్బయ్య మాట్లాడుతూ.. ఆదిజాంభవ ధర్మరక్షణ సమితి ఆధ్వర్యంలో కందిమల్లయ్యపల్లెలోని కక్కయ్య మఠంలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈనెల 17 నుంచి 19వతేదీ వరకు జరిగే వేడుకలను భక్తులు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్‌రెడ్డి, ఆదినారాయణ, సుబ్బారెడ్డి, మునీంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	డీజే
దేవి	నిన్నుకోరి
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	వాసుకి
విజయలక్ష్మి	గౌతమ్‌నంద
చాణక్య	విక్రమ్‌వేదా(త)
వెంకటేశ్వర	నిబునX (త)
ఆనంద్	దండుపాళ్యం-2(త)

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ఎస్జీబీ ఛైర్మX సూరిబాబు

పాలసముద్రం: సప్తగిరి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు ఆ బ్యాంకు ఛైర్మX సూరిబాబు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బ్యాంకు శాఖను నూతన భవనంలోకి మార్పుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 126 బ్యాంక్ శాఖల ద్వారా రూ.6,800 కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్లు చెప్పారు. ఇంటిస్థలాల కొనుగోలు, భవన నిర్మాణాలకు, నూతన వాహనాల కొనుగోలు, రైతులకు ప్రత్యేక రుణాలను అందిస్తున్నట్లు వివరించారు. అవకాశాన్ని ఖతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీబీ రీజనల్ మేనేజర్ జయరామ్ నాయక్, బ్యాంకు మేనేజర్ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ చిట్టిబాబు, బ్యాంకు సిబ్బంది గోవింద్, శరత్‌సాయి, ఫణికమార్, ఖాతాదారులు పాల్గొన్నారు.





నూతన భవనంలో బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న సూరిబాబు - ఖాతాదారులతో మాట్లాడుతున్న ఎస్జీబీ ఛైర్మX

ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి



టీకా పంపిణీలో వినాయక్

చిత్తూరు కల్చరల్: 9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న పిల్లలకు తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని బీఎన్ఆర్‌పేట వైద్యాధికారి వినాయక్ తెలిపారు. బుధవారం నగర దొడ్డిపల్లెలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాతో తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించుకోవచ్చని చెప్పారు. గురువారం బీఎన్ఆర్‌పేట జడ్పీ, ఏపీ రెసిడెన్షియల్ బాలికలు, పెనుమూరు క్రాస్ వద్ద ఉన్న బాలికల గురుకుల పాఠశాలల్లో వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుందని ఆయన చెప్పారు.

సారూ.. ఎక్కడ పనిచేయాలి?

అగ్నిమాపక శాఖకు అందని ఆదేశాలు ● ఆర్టీసీ డ్రైవర్ల ఆందోళన



విధుల్లో చేరేందుకు వచ్చిన ఆర్టీసీ డ్రైవర్లు

చిత్తూరు క్రైం: ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ అధికారుల సమన్వయలోపం పలువుర ఆర్టీసీ డ్రైవర్లకు శాపంగా మారింది. దీంతో ఎక్కడ విధులు నిర్వహించాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. జిల్లాకేంద్రంలోని అగ్నిమాపకశాఖలో పనిచేయాలంటూ మదనపల్లె ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న ముగ్గురిని, చిత్తూరు డిపోలో ఇద్దరిని, తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, పలమనేరు డిపో నుంచి ఒక్కొక్క డ్రైవర్‌కు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న 9 మంది విధుల్లో చేరడానికి బుధవారం జిల్లా అగ్నిమాపకశాఖ అధికారిని కలిశారు. అయితే తమకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశం రాలేదని ఆయన పేర్కొన్నారు. దీంతో డ్రైవర్లందరూ ఎక్కడ పనిచేయాలో తెలియక అయోమయంలో పడ్డారు. అగ్నిమాపక శాఖలో డ్రైవర్ల కొరత ఉండడంతో ఈ విషయమై ఆ శాఖ ఉన్నతాధికారులు ఆర్టీసీ యాజమాన్యానికి లేఖ రాశారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలో 9 మంది సీనియర్ డ్రైవర్లను ఎంపిక చేశారు. వీరందరినీ గతనెలాఖరున రిలీవ్ చేస్తూ ఉత్తర్వులూ ఇచ్చారు. ఆర్టీసీ అధికారులు ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఉత్తర్వులను జత చేయకపోవడంతో అగ్నిమాపక శాఖ అధికారులు వీరిని విధుల్లోకి తీసుకోవడం లేదు. మరోవైపు జీతభత్యాలు, అలవెన్సులు ఎవరిస్తారన్న అంశంపై ఆందోళన నెలకొంది. మరోవైపు ఎంపిక చేసిన డ్రైవర్లకు అగ్నిమాపక వాహనం నడపడం, పంప్ ఆపరేటింగ్, విపత్తుల నిర్వహణపై శిక్షణ ఇవ్వలేదు. ఇప్పటికైనా ఆర్టీసీ, అగ్నిమాపకశాఖ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే డ్రైవర్లు విధుల్లో జాయిన్ అయ్యేలా ఆదేశాలివ్వాలి.

సీఏ ఐపీసీసీ ఫలితాల్లో కేర్ అకాడమీ విద్యార్థుల హవా



ప్రతిభ చూపిన విద్యార్థులతో కేర్ అడ్వైజర్ అశోక్‌కుమార్ తదితరులు

చిత్తూరు రూరల్: సీఏ ఐపీసీసీ ఫలితాల్లో చిత్తూరు కేర్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని ఆ సంస్థ అడ్వైజర్ సి.అశోక్‌కుమార్ తెలిపారు. బుధవారం నగర సావిత్రమ్మ డిగ్రీ కళాశాల సమీపంలోని అకాడమీలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తమ సంస్థ తరపున పరీక్షకు 32 మంది విద్యార్థులు హాజరు కాగా, 25 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కాగా, అకాడమీ ప్రారంభ సమయంలో 9 మంది ప్రవేశం పొందారన్నారు. ఈ మారు 25 మంది ఉత్తమ ఫలితాలను సాధించడం గర్వంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ఈనెల 10వతేది నుంచి సీఏ విద్యార్థులకు ఐపీసీసీ ర్యాపిడ్ రివిజన్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. గత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక పోయిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు నెం.8332030990కు ఫోన్ చేయాలన్నారు. సమావేశంలో సీఏలు అఖిలేష్, వెంకట్‌నాథ్, విక్రమ్, నరేన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోదండరామాలయ కుంభాభిషేకం





ప్రత్యేకాలంకారంలో ఉత్సవమూర్తులు - పూజలకు హాజరైన భక్తులు

చిత్తూరు కల్చరల్: నగర రంగాచారి వీధిలో నూతనంగా నిర్మించిన కోదండ రామస్వామి సీతాలక్ష్మణ హనుమాన్ ఆలయ మహా కుంభాభిషేకం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజ, విశ్వరూప సందర్శనం, విష్ణు సహస్రనామ పారాయణం, సూక్త పారాయణం, వేద పారాయణం నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమం, శ్రీరామ, ఆంజనేయ పరిహార హోమాలు, మహా పూర్ణాహుతి చేసి మహాకుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం నూతన విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి స్వామికి కళ్యాణోత్సవం జరిపించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కార్పొరేటర్ వసంత్ కుమార్‌కు మాతృవియోగం

చిత్తూరు రూరల్: టీడీపీ నేత, 37వ డివిజన్ కార్పొరేటర్ చెరుకూరి వసంత్ కుమార్ తల్లి చెరుకూరి శాంతమ్మ(60) బుధవారం రాత్రి మృతిచెందారు. కాగా, కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో వేలూరు సీఎంసీలో చికిత్స పొందుతున్నారు. శాంతమ్మకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురువారం సాయంత్రం 6 గంటలకు గంగాధరనెల్లూరు మండలం పెద్దకాల్వలో శాంతమ్మ అంతిమయాత్ర జరుగుతుందని ఆమె బంధువులు తెలిపారు. కార్పొరేటర్ తల్లి మృతి పట్ల టీడీపీ నాయకులు సంతాపం తెలిపి, వసంత్ కుమార్‌కు తమ సానుభూతి తెలిపారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

యాదమరి: మండల పరిధిలో ఎవరైనా బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రఘుపతి నాయుడు హెచ్చరించారు. బెల్టుషాపుల నిర్వహణపై బుధవారం ఆయన మండలంలోని పలు గ్రామాలల్లో తనిఖీ చేశారు. స్థానిక సమావేశంలో మాట్లాడుతూ.. ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తుంటే సమాచారం ఇవ్వాలని కోరారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటనాథ్

చిత్తూరు కల్చరల్: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనాథ్ డిమాండ్ చేశారు. బుధవారం నగర షకీనా ప్రార్థనా మందిరంలో ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో దళిత క్రైస్తవులపై దాడులు అధికమయ్యాయనీ, ప్రతిఒక్కరు బాధితులకు అండగా నిలవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామని పేర్కొన్నారు క్రైస్తవయువత, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సురేంద్రబాబు, అదనపు కార్యదర్శి సుకన్య, ఉప కార్యదర్శి రాజశేఖర్, ప్రతినిధులు అధ్యక్షుడు పంజనాథన్ , జోబ్, రమేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారి మృతి

చిత్తూరు అర్బన్: ద్విచక్రవాహనాన్ని స్కూల్ వ్యాన్ ఢీకొనడంతో ఓ వ్యాపారి మృతిచెందిన ఘటన బుధవారం నగర సమీపంలోని పంత్రాంపల్లె వద్ద జరిగింది. ఎస్ఐ నాగార్జునరెడ్డి వివరాల మేరకు.. చిత్తూరు రూరల్ మండలం మంగసముద్రానికి చెందిన వెంకటస్వామిశెట్టి(69) చిత్తూరులో మొక్కల వ్యాపారం చేస్తున్నాడు. బుధవారం స్వగ్రామం నుంచి ద్విచక్రవాహనంలో చిత్తూరుకు బయలుదేరాడు. మార్గమధ్యంలోని పంత్రాంపల్లె మలుపు వద్దకు రాగానే, చిత్తూరు నుంచి కాణిపాకం వెళ్తున్న ఓ ప్రైవేట్ స్కూల్‌వ్యాన్ ఆయన వాహనాన్ని ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను 108 సిబ్బంది చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షలు వెంకటస్వామి మృతిచెందినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు బోల్తా: నలుగురికి గాయాలు

గంగాధరనెల్లూరు: మండలంలోని బొబ్బిగానిపల్లె వద్ద కారు బోల్తా పడిన ఘటనలో నలుగురు గాయపడ్డారు. కారు ఏ వాహనాన్ని ఢీకొనక పోవడంతో ఎవరిదన్న వివరాలు తెలియరాలేదు. కాగా, ప్రమాద ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ

చిత్తూరు రూరల్: యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ అన్నారు. బుధవారం స్థానిక టీటీడీసీలో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల జాతీయ సేవా కార్యకర్తలకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతీ యువకులు గ్రామీణప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందడంలో ఆలస్యమైతే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను పొందేలా చూడాల్సిన బాధ్యత సేవాకార్యకర్తలదే అన్నారు. నిజాయితీగా పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని సూచించారు. జిల్లా సాక్షరతా సమితి ఉప సంచాలకులు ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల అభివృద్ధి యువత చేతుల్లోనే ఉందన్నారు. సెప్టెంబరులో జరిగే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నాటి అధికశాతం అక్షరాస్యులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించాలన్నారు. నెహ్రూ యువకేంద్ర కో-ఆర్డినేటర్ భరత్ మాట్లాడుతూ ఈనెల 16వతేదీ వరకు జరిగే శిక్షణకు 90 మంది కార్యకర్తలు హాజరయ్యారని తెలిపారు. సమావేశంలో డీఎస్‌డీఏ బాలాజీ, నెహ్రూ యువకేంద్ర గణాంకాధికారి బాబురెడ్డి, మాస్ అధినేత జ్ఞానశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ వేధింపులు అరికట్టాలి

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా



సీఐటీయూ నేత గణపతితో కలసి అంగన్ వాడీల ఆందోళన

చిత్తూరు రూరల్: అంగన్‌వాడీ వర్కర్లపై రాజకీయ వేధింపులను అరికట్టాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు సుజని డిమాండ్ చేశారు. బుధవారం నగర ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృతహస్తం పథకం కింద అందే పౌష్టికాహారం కోసం గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్‌వాడీ వర్కర్లకు రూ.20వేలు, హెల్పర్లకు రూ.17వేల జీతం ఇవ్వాలన్నారు. పదవీ విరమణ సమయంలో రూ.లక్ష ల నుంచి రూ.2 లక్షలు అందజేయాలనీ, ప్రీ స్కూల్ మార్పుపై తెచ్చిన జీవోను ఉపసంహరించాలన్నారు. రేషన్‌షాపుల నుంచి వస్తున్న సరుకులకు రవాణా ఛార్జీలను చెల్లించాలన్నారు. అనంతరం సమస్యలను పరిష్కరించాలని సీడీపీవో షాన్ వాజ్‌కు వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి గంగాధర గణపతి, సంఘ ప్రతినిధులు రమాదేవి, ప్రసాద్, దీప, సునీత తదితరులు పాల్గొన్నారు.

5న మాజీ సైనికుల సమావేశం

చిత్తూరు రూరల్: మాజీ సైనికుల సమావేశంలో ఈనెల 5వతేది ఉదయం 10 గంటలకు డివిజన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం. రామచంద్ర, కార్యదర్శి పి.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా.. జిల్లా కేంద్రంలో మిలిటరీ క్యాంటీన్ ఏర్పాటు, సైనిక భవన నిర్మాణాలకు నిధుల మంజూరు, పదవీ విరమణ పొందిన మాజీ సైనికులకు ఇళ్లస్థలాల మంజూరు, వ్యవసాయ భూముల కేటాయింపు తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. సమావేశానికి జిల్లా అధికారులు, అధికార పార్టీ నేతలు హాజరవుతారనీ, మాజీ సైనికులు, వితంతువులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

కనమనంబేడులో ఏకలవ్య గురుకులం

● రూ.12 కోట్లతో భవనాల నిర్మాణానికి శ్రీకారం
● ఎమ్మెల్యే, కలెక్టర్ చొరవతో మూడేళ్ల తరువాత మోక్షం



గురుకులానికి భూమిపూజ చేస్తున్న అధికారులు

బుచ్చినాయుడుకండ్రిగ: ఏకలవ్య గురుకులానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే ఆదిత్య, కలెక్టర్ ప్రద్యుమ్న చొరవతో మూడేళ్ల తరువాత ఈ పాఠశాలకు మోక్షం లభించింది. బుధవారం కనమనంబేడులో ఐటీడీఏ అధికారులు భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ భవన నిర్మాణాల కోసం రూ.12 కోట్లు వెచ్చించనున్నారు. ఈ వ్యయం కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ భరిస్తోంది. పనులు ప్రారంభించడంతో ఈ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన బాలికల కోసం కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ ఏకలవ్య గురుకుల పాఠశాలలను నిర్మించాలని నిర్ణయించింది. గిరిజనులు ఎక్కువగా ఉన్న బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో ఏకలవ్య గురుకులం నిర్మించాలని ఐటీడీఏ అధికారులు నిర్ణయించారు. 2015-16 విద్యా సంవత్సరంలోనే బుచ్చి నాయుడుకండ్రిగలో ఈ గురుకులం నిర్వహించడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ అనుమతించింది. అయితే భవనాల కొరతతో ఈ పాఠశాల ప్రారంభానికి నోచుకోలేదు. భవనాల నిర్మాణానికి కేంద్ర మంత్రిత్వ శాఖ మూడేళ్ల కిందటే నిధులు కూడా మంజూరు చేసింది. అయితే పాఠశాల నిర్మాణం కోసం స్థలం కేటాయింపులో రెవెన్యూ శాఖ నుంచి జాప్యం జరగడంతో మూడేళ్ల పాటు పనులు ప్రారంభం కాలేదు. స్థలం కేటాయించకపోతే పాఠశాలను రద్దుచేస్తామని కేంద్ర మంత్రిత్వశాఖ హెచ్చరించింది. ఈ విషయం సత్యవేడు ఎమ్మెల్యే తలారి ఆదిత్య దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన కలెక్టర్ ప్రద్యుమ్నతో చర్చించారు. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పాఠశాల నిర్మాణానికి అవసరమైన 8.40 ఎకరాల భూమిని కనమనంబేడులో కేటాయించారు. స్థల సమస్య తీరడంతో బుధవారం భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. భవనాలను 18 నెలల లోగా పూర్తిచేస్తామని అధికారులు చెప్పారు.

గిరిజన బాలికలకు వరం

జిల్లాలో మొదటి సారిగా నిర్మిస్తున్న ఏకలవ్య గురుకులం గిరిజన బాలికలకు వరం కానుంది. ఈ పాఠశాలలో 5వ తరగతి నుంచి ప్రవేశం కల్పిస్తారు. ఇంటర్మీడియట్ వరకు ఇక్కడ విద్యాభ్యాసం కొనసాగించవచ్చు. ఈ పాఠశాల నూతనంగా ప్రారంభిస్తుండంతో దశలవారీగా తరగతులు పెంచుతారు. ఒక్కొక్క తరగతిలో 30 మంది బాలికలకు అవకాశం ఉంటుంది. ఈ పాఠశాల నిర్వహణ ఖర్చు కేంద్ర మంత్రిత్వ శాఖ భరించనుంది. గిరిజన బాలికల్లో అక్షరాస్యతశాతం పెంచేందుకు ఏర్పాటు చేస్తున్న ఈ పాఠశాలలో జిల్లాలోని అన్ని మండలాల గిరిజన బాలికలకు ప్రవేశం కల్పిస్తారు.

పనులకు భూమిపూజ...

బీఎన్ కండ్రిగ మండలం కనమనంబేడులో ఐటీడీఏ డీఈ వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో ఏకలవ్య గురుకుల పాఠశాల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. తహసీల్దారు జయచంద్ర, సర్పంచ్ సుమతి, ఏఈ షకీలా, సర్వేయర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్ఐ అశోక్, టీడీపీ నాయకులు సుధాకరనాయుడు, మధునాయుడు, సురేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంట రక్షణకు రెయిన్‌గన్లు సిద్ధం

ఉద్యానపంటలపై రైతులు మొగ్గుచూపాలన్న కలెక్టర్

పీలేరు: వేరుశనగ పంట రక్షణకు రెయిన్‌గన్లతో సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో వాటిని వినియోగించి పంట రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. బుధవారం ఆయన వివిధశాఖల అధికారులతో కలిసి పీలేరు, కేవీపల్లె, కలకడ,పులిచెర్ల మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఉద్యానతోటలు, వేరుశనగ పంట, ఫారంపాండ్‌లను పరిశీలించారు. అలాగే కలకడ, కలికిరి, కేవీపల్లె మండలాల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పీలేరు మండలం ముడుపులవేముల గ్రామంలో మాజీ సైనికాధికారి ఆవు స్వామిరెడ్డి డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో సేంద్రియ ఎరువులతో ఏడు ఎకరాల్లో సాగు చేస్తున్న జామ, ఆపిల్‌బేర్, ఉద్యానపంటలను, ఫారంపాండ్‌ను పరిశీలించారు. పంటల సాగులో ఎదుర్కొన్న సమస్యలు, అధికారుల సహకారం, నీటి లభ్యత తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ అధికారులు పంట మార్పిడి విధానానికి రైతులు ఆసక్తి చూపుతున్నట్లు కలెక్టరుకు వివరించారు.జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల విస్తీర్ణంలో వేరుశనగ సాగు చేయగా, 3500 ఎకరాల పంట మాత్రమే వర్షాభావంతో వాడుముఖం పట్టిందని, ఈ పంట రక్షణకు కూడా రెయిన్‌గన్ల సహాయంతో తడులు అందించినట్లు కలెక్టర్ వివరించారు. కుప్పం, పలమనేరు తదితర ప్రాంతాల్లో రెండు రోజులుగా కురిసిన వర్షాలు వేరుశనగ పంటకు జీవం పోశాయని, వేరుశనగ రక్షణకు ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పంట ఒత్తిడికి గురయ్యే ప్రాంతాల్లో ఈ చర్యలను మరింత విస్తృతం చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.ఏటా వేరుశనగ పంట వేసి నష్టపోవడం కంటే ఉద్యానపంటలపై రైతులు మొగ్గుచూపాలని సూచించారు.వేరుశనగపై మక్కువవుంటే ఉద్యానపంటల్లోనే ఆ పంట కూడా సాగుచేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్‌లోనే గాకుండా రబీలోనూ పంటలసాగు ఉధృతం చేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా రైతులు రెండు, మూడు కుంటలభూమి వృధా అవుతుందని పంటసంజీవిని కుంటల ఏర్పాటు చేసుకోవడంలేదని, దీంతో పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదముందని తెలియజేశారు.పులిచెర్ల మండలం జ్యోతినగర్‌లో రైతు వీరాస్వామిరెడ్డి ఆధునిక రీతిలో సాగు చేసిన దానిమ్మపంటను పరిశీలించి ఆయన్ను ప్రశంసించారు. ట్రైనీ కలెక్టర్ కీర్తి, ఉద్యాన, వ్యవసాయశాఖ ఏడీలు సుభాషిణి, రేణుకాదేవి, పీలేరు తహసీల్దార్ మునిప్రకాశం, ఎంపీడీవో వసుంధర, ఏపీవో ధనయ్య, ఉద్యాన అధికారులు లక్ష్మీప్రసన్న, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



కేవీపల్లె మండలం గ్యారంపల్లె వద్ద వేరుశనగ పంటను పరిశీలిస్తున్న కలెక్టర్ తదితరులు

10 రోజుల్లో పూర్తి స్థాయిలో రెయిన్ గన్స్ సిద్ధం చేయండి

అధికారులకు కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాలు

చిత్తూరు కలెక్టరేట్: వేరుశెనగపంట ఎండిపోకుండా అవసరమైనన్ని రెయిన్ గన్స్ 10రోజుల్లో రైతులకు అందుబాటులోకి తేవాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరో 10 రోజుల పాటు రెయిన్ గన్స్ ఉపయోగం ఉండదన్నారు. ఈలోపు రైతులకు అవగాహన కల్పించి రెయిన్ గన్స్ కోసం ఏపీఎంఐపీ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునేవిధంగా చూడాలని, అవసరమైనన్ని రెయిన్ గన్స్ రానున్న 10 రోజుల్లో సిద్ధం చేసి అందుబాటులో వుంచాలన్నారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా రాగి, జొన్న లాంటి అవసరమైన విత్తనాలను రైతులకు అందించేందుకు సిద్ధంగా వుంచుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ

యూజీసీ నెట్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయంలోని యూజీసీ నెట్ కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం భాషా భవనంలో పీజీ విద్యార్థుల కోసం యూజీసీ నెట్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పోటీ పరీక్షలు కష్టతరం కాదని, విద్యార్థులు కష్టపడి చదివితే విజయం సాధించవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు యూపీఎస్సీ పరీక్షల్లో విజయం సాధించాలంటే క్రమశిక్షణతో చదవాలన్నారు. ప్రణాళికలతో చదివితే విజయం తథ్యమన్నారు. రెక్టార్ బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ద్రావిడలో కోచింగ్ ఇవ్వడం శుభాదాయకమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూజీసీ కోఆర్డినేటర్ డా.విజయవర్ధిని, అధ్యాపకులు అంజయ్య, శ్యామల, కనకరత్నం, శారద, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మకానికి ఆలయ భూమి



ఆంజనేయస్వామి ఆలయం

యథేచ్ఛగా అక్రమార్కుల యత్నాలు ● చోద్యం చూస్తున్న రెవెన్యూ విభాగం

మదనపల్లె: ఆ భూమికి తామే వారసులమంటూ కొందరు ఆంజనేయుని భూమిని అమ్మకానికి పెట్టారు. స్థానిక మేదరవీధి సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన బి.కె.పల్లె రెవెన్యూ గ్రామం సర్వేనంబర్:296లోని 1.07 ఎకరాల భూమి అత్యంత విలువైనది కావడంతో రియల్ వ్యాపారులు, కొందరు రాజకీయ నాయకుల కన్ను పడింది. సాధారణ భూమిలాగా కబ్జా చేయడానికి కుదరకపోవడంతో అక్రమ పత్రాలు సృష్టించి దక్కించుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిపై 'అమ్మకానికి ఆలయభూమి' అనే శీర్షికన మార్చి 23న ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. దీనికి స్పందించిన సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి..ఆలయ భూమి రక్షణకు చర్యలు చేపట్టాలని స్థానిక తహసీల్దార్ నాగార్జునరెడ్డిని ఆదేశించారు. తహసీల్దార్ క్షేత్రస్థాయి విచారణ జరిపి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. అది ఆంజనేయస్వామి భూమినేని తేల్చారు. ఆ భూమిలోకి ఎవరూ ప్రవేశించరాదంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. అయితే మూడు రోజులు కూడా తిరక్కముందే అక్రమార్కులు బోర్డును తొలగించారు. తిరిగి ఆ భూమిని అమ్మకానికి పెట్టారు. వారసులమంటూ తెరపైకి వచ్చిన ఓ వ్యక్తి అమ్మకానికి బ్రోకర్లను, రియల్‌ఎస్టేట్ వ్యాపారులను, కొందరు రాజకీయ నాయకులను సంప్రదిస్తున్నారు. పేరు మోసిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ ఈ భూమిని కొనడానికి ముందుకొచ్చినా.. తర్వాత ఆలయభూమి అని తేలడంతో వెనక్కి వెళ్లింది. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు, జిల్లాలో వైసీపీ ముఖ్య నేత ఒకరు ఈ భూమిని కొనుగోలు చేసినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. రూ.10 కోట్లకు కొనుగోలు చేసి వారం రోజుల్లో స్పాట్ రిజిస్ట్రేషన్‌కు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇందుకు రెవెన్యూ శాఖలోని కొందరు ఇంటి దొంగలు, నకిలీ రికార్డులను సృష్టించే ముఠా ఇందులో కీలక భూమిక పోషిస్తున్నట్లు చెబుతున్నారు.అలాగే మదనపల్లెకు చెందిన ఇద్దరు తెలుగుదేశం నాయకులు కూడా ఈ భూమి కొనుగోలుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మదనపల్లె మేదరవీధికి సమీపంలో ఈ పురాతన ఆంజనేయస్వామి ఆలయం వుంది. మొదట్లో చిన్నగుడి ఉండగా, భక్తులు, దాతల సాయంతో ఆలయంగా అభివృద్ధి చెందింది. ఈ ఆలయానికి ధూప, దీప, నైవేద్యాలకోసం కొందరు దాతలు అక్కడక్కడ కొంత భూమిని ఆలయానికి రాసిచ్చారు. అప్పటినుంచి రెవెన్యూ రికార్డులైన వన్ -బీ, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం ఆంజనేయస్వామి ఆలయంగానే వస్తున్నాయి. అయితే కొందరు వ్యక్తులు..1943లో ఆ భూమిని కొనుగోలు చేసినట్లు చెబుతూ విక్రయానికి ప్రయత్నిస్తున్నారు. ఈ భూవిక్రయానికి సహకరిస్తే..సగం మనం తీసుకుని, సగం గుడి అభివృద్ధికి కేటాయిద్దామనే ప్రతిపాదన తెచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరోసారి ఆలయ భూమిని అమ్మే ప్రయత్నం భక్తులలో ఆందోళన కలిగిస్తోంది.





ఆలయ భూమంటూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు -బస్టాండుకు ఆనుకుని ఉన్న విలువైన దేవుడిమాన్యం

1.60 లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు

బయోమెట్రిక్‌తో రైతుల గుర్తింపు ● ఎంఐపీ పీడీ విద్యాశంకర్


మాట్లాడుతున్న ఏపీ ఎంఐపీ పీడీ విద్యాశంకర్

మదనపల్లె రూరల్ : జిల్లాలో 1.60లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటల సాగు లక్ష్యంగా పనిచేయాలని ఏపీ ఎంఐపీ పీడీ విద్యాశంకర్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మదనపల్లె డివిజన్ సూక్ష్మసాగునీటి, ఉద్యానశాఖ అధికారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మసాగునీటి పథకంలో 1.20 లక్షలు, ఉద్యానశాఖ పరిధిలో 40 వేల హెక్టార్లలో పంటలు సాగు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. గ్రామాల్లోకి వెళ్లి బయోమెట్రిక్‌తో రైతులను గుర్తించాలన్నారు. ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సన్న, చిన్నకారు రైతులను ఒక గ్రూపుగా, మోతుబరి రైతులను మరొకగ్రూపుగా గుర్తించాలన్నారు. ఐదెకరాల్లోపు పొలం వున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ పరికరాలిస్తారని, ఐదెకరాలు దాటిన వారికి 90 శాతం, 50 ఎకరాలపైబడి వున్న రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తామన్నారు. ఈ పథకం కౌలు రైతులకు కూడా వర్తిస్తుందన్నారు. సుబాబుల్, యూకలిప్టస్ పంటలకు తప్ప అన్ని పంటలకు ఎంఐపీ పథకం వర్తిస్తుందన్నారు. లూప్‌సిస్టం ద్వారా భూగర్భ జలాలను పొదుపుగా వాడుకుంటూ, అధిక, నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకోవడంపై రైతులకు క్షేత్రస్థాయిలో పనిచేసే మెకానిక్ ఫిట్టర్లు వివరించాలన్నారు. సమావేశంలో ఏపీడీ మురళీమోహన్ రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీపతి, ఉద్యానశాఖ అధికారులు, ఎంఐపీ అధికారులు, డీఎస్‌వోలు పాల్గొన్నారు.

ఇష్టంలేని పెళ్లి చేశారు

షీటీంకు డిగ్రీ విద్యార్థిని ఫిర్యాదు

మదనపల్లె అర్బన్ : తాను ఇంకా చదువుకోవాలని పదేపదే చెప్పినా.. తల్లిదండ్రులు, బంధువులు వినకుండా తనకు ఇష్టంలేని పెళ్లి చేసి ఇబ్బంది పెట్టారని డిగ్రీ విద్యార్థిని స్థానిక షీటీమ్‌కు బుధవారం ఫిర్యాదు చేసింది. షీటీమ్ కో-ఆర్డినేటర్ గిరిజాకుమారి తెలిపిన వివరాలిలా..మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన ఖాదర్‌బాషా కుమార్తె రేష్మా(20)స్థానిక బీటీ కళాశాల్లో డిగ్రీ సెకండియర్ చదువుతోంది. విద్యార్థిని ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటోంది. ఈనేపథ్యంలో విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు 20 రోజుల క్రితం అదే ప్రాంతానికి చెందిన అష్రఫ్‌కు రేష్మాను ఇచ్చి వివాహం జరిపించారు. అప్పటి నుంచి విద్యార్థిని మౌనంగా ఉంటోంది. కాగా తల్లిదండ్రులు తనకు ఇష్టంలేని పెళ్లి చేసి చదువుకు ఆటంకం కలిగించారు.. తానింకా చదువుకోవాలి మీరే న్యాయం చేయాలంటూ షీటీమ్‌ను రేష్మా కోరింది. ఈమేరకు ఇరువురి తల్లిదండ్రులు, బంధువులను స్టేషన్ కు పిలిపించి షీటీమ్ కో-ఆర్డినేటర్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఇంటికి వెళ్లాక పెళ్లి, కాపురం అని విద్యార్థిని ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పెద్దలను ఆమె హెచ్చరించారు. రేష్మాను ఆమె తల్లి చాందినికి అప్పగించినట్లు గిరిజాకుమారి తెలిపారు.

బాణసంచా గోదాము సీజ్



ఏర్పేడు : మండలంలోని పాపానాయుడుపేట పంచాయతీలో అనుమతులు లేకుండా బాణసంచాను విక్రయిస్తున్న గోదాముపై ఎస్‌ఐ వెంకటరమణ బుధవారం దాడి చేశారు. అందులోని బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. ఈ గోదాములోని బాణసంచాను పాపానాయుడుపేటకు చెందిన ఉదయ్‌కుమార్, శ్రీనివాసులు శెట్టి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ గోదాములో ఉన్న రూ.2 లక్షలు విలువ చేసే టపాసులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటిని రెవెన్యూ అధికారులకు స్వాధీనం చేస్తామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉపాధి కూలీలు ఆధార్ అనుసంధానం చేసుకోండి : పీడీ

చిత్తూరు కలెక్టరేట్: ఉపాధి కూలీలు ఈనెల 14వతేదీలోగా ఆధార్, బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని డ్వామా పీడీ కూర్మనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది తమ పంచాయతీ పరిధిలోని కూలీల ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలను సేకరించాలన్నారు. దీంతోపాటు కూలీలు, బ్యాంకు సిబ్బంది అంగీకారపత్రం సేకరించి ఏపీవోలకు చేర్చాలన్నారు. ఈ వివరాలను ఏపీవోలు కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేసి, ఆయా పత్రాలను డ్వామా కార్యాలయంలో భద్రపరచాలన్నారు. వివరాల సేకరణలో జాప్యం చేస్తే తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రతి మండలంలో శాశ్వత ప్రజా సాధికార సర్వే కేంద్రం

చిత్తూరు రూరల్: ప్రజా సాధికార సర్వే కింద ఇప్పటి వరకు వివరాలు నమోదు చేసుకోని వారి కోసం ప్రతి మండల రెవిన్యూ కార్యాలయంలో శాశ్వత కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జేసీ శ్రీగిరీషా తెలిపారు. వందగజాల్లో ఇళ్లు కట్టుకున్న పేదలు క్రమబద్ధీకరణ కోసం మీసేవ కేంద్రాల్లో మూడునెలల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ద్విచక్రవాహనం ఢీకొని యువకుడి మృతి



ములకలచెరువు : ద్విచక్రవాహనం ఢీకొని ఓ యువకుడు బుధవారం రాత్రి మృతి చెందారు. మండలంలోని రెడ్డివారిపల్లెకు చెందిన నాగిరెడ్డి, బయ్యారెడ్డి ద్విచక్రవాహనంలో బయలుదేరి వేపూరికోటలోని డెయిరీలో పాలు పోసి స్వగ్రామానికి బయలుదేరారు. వారి బైక్‌ను కుటాగులపల్లెకు చెందిన శ్రీరాములు బైక్ వెనుక నుంచి ఢీకొంది. ఇందులో నాగిరెడ్డి(32) తలకు బలమైన గాయమైంది. 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. బయ్యారెడ్డి, మరో ద్విచక్రవాహనదారుడు శ్రీరాములు స్వల్పంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఈశ్వరయ్య తెలిపారు.

కుమారుడి మృతి తట్టుకోలేక

తల్లి ఆత్మహత్యాయత్నం



మదనపల్లె అర్బన్: ఒక్కగానొక కుమారుడి మృతిని తట్టుకోలేక ఓ తల్లి గుళిక మందు వేసుకుని ఆత్మహత్యకు యత్నించారు. మండలం లోని సీటీఎం పంచాయతీ చిలుకవారిపల్లెకు చెందిన మల్లెపూల శంకరయ్య, అతని భార్య ఆదిలక్ష్మి (56) రైతులు. వీరి కుమారుడు సుధాకర్(30) తాపీ మేస్త్రీ. అతనికి భార్య నాగవేణి, ఇద్దరు పిల్లలు మౌనిక, హరీష్ వున్నారు. నెలరోజులుగా సుధాకర్ జ్వరంతో బాధపడుతున్నారు. ఎన్ని ఆస్పత్రుల్లో చికిత్స చేయించినా జ్వరం తగ్గలేదు. నాలుగురోజుల క్రితం జ్వరం అధికం కావడంతో తిరుపతి స్విమ్స్‌కి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి సుధాకర్ మృతి చెందాడు. కుమారుడి మృతిని జీర్ణించుకోలేక గుళిక మందు వేసుకుని ఆదిలక్ష్మి బుధవారం ఆత్మహత్యకు యత్నించారు. గమనించిన స్థానికులు ఆమెను 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆదిలక్ష్మి పరిస్థితి విషమంగానే ఉందని, 24గంటలు గడిస్తేగానీ ఏమీ చెప్పలేమని వైద్యులు తెలిపారు.

తాగిన మైకంలో విద్యుత్ తీగలను పట్టుకున్న వ్యక్తి దుర్మరణం

తిరుపతి (నేరవిభాగం): తాగిన మైకంలో విద్యుత్ తీగలను పట్టుకుని తిరుపతి గిరిపురం నివాసి కిషోర్(40) దుర్మరణం చెందినట్లు వెస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. సెంట్రింగ్ పని చేసే ఇతడు మంగళవారం రాత్రి పూటుగా మద్యం తాగి ఇంటికొచ్చాడు. మైకంలో ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి తీగలను పట్టుకున్నాడు. పైనుంచి కిందపడి మృతిచెందాడు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?


సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..


ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70




కంప్యూటర్

సొంతంగా కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48

విద్య

కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99



హెచ్ఐవీ


(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99



ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా ఆహారం ఉన్నవాళ్లు - 30
అనారోగ్య కారణంగా ఆహారం తీసుకోలేనివాళ్లు - 50
సరైన సమయంలో ఆహారం దొరకనివాళ్లు - 20
పోషకాహార లోపంతో ఉన్నవాళ్లు
ఆకలి అలమటింపుతో మరణించే వారు - 1



స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14




విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్

వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ▸ ....
2. లఆస్యం ▸ ....
3. మాదంప్ర ▸ ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్‌మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి

M	B	C	R	I	B	V	S	K	U	F	R	D
V	O	U	P	E	G	E	Z	K	L	U	A	K
E	N	T	Z	M	L	A	L	W	R	T	N	O
J	E	E	R	V	W	T	A	I	T	F	J	N
A	S	L	C	E	G	R	T	N	M	O	G	M
M	I	G	R	V	C	Y	A	A	W	S	Q	I
K	E	Y	P	I	K	N	P	X	R	N	R	Z
E	L	G	G	I	G	L	U	E	Z	U	Q	A
R	A	A	J	E	K	J	P	O	I	G	Q	U
U	B	J	R	U	N	A	Y	O	B	G	E	Q
C	O	P	A	C	I	F	I	E	R	R	L	A
H	R	L	I	D	G	M	Y	F	W	E	M	W
Y	B	A	B	O	T	T	L	E	J	E	D	G

BABY	CUTE	PREGNANT
BOTTLE	DIAPERS	PACIFIER
BOUNCER	GIGGLE	RATTLE
BOY	GIRL	SMILE
CRAWL	LABOR	SNUGGLE
CRIB	ONESIE	SOFT

బిడ్డలు నగతావుండారు సార్!



చిత్తూరు చక్కెర ఫ్యాక్టరీ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద డ్యూటీలో వున్న ఈ సెక్యూరిటీ గార్డు పేరు ఎద్దల లీలాకర్‌రెడ్డి. పెనుమూరు మండలం పెద్దరాజుపల్లె స్వగ్రామం. భార్య, కొడుకు, కూతురు వున్నారు. 25ఏళ్ళుగా ఇక్కడ ఉద్యోగం చేస్తున్న ఆయనకు నెలకు రూ. 13,500 జీతం అందేది. 43 నెలలుగా జీతాలందని నేపథ్యంలో ఇంటి దగ్గర భార్య పాడియావులు మేపి పాలమ్మిన డబ్బుతో కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. రోజుకు రూ. 25 చొప్పున బస్సు ఛార్జీలు పెట్టుకుని మరీ ఇంటినుంచీ రోజూ ఫ్యాక్టరీ డ్యూటీకి బయల్దేరే తనను చూసి బీటెక్ చదువుతున్న కొడుకు, బీఫార్మసీ చేస్తున్న కూతురు నగతావుండారు సార్ అంటున్న లీలాకర్‌రెడ్డి ఎప్పటికైనా వేతన బకాయిలందుతాయన్న ఆశతోనే డ్యూటీ చేస్తున్నాడు.

ఇంటిపెద్దను కోల్పోయిన కుటుంబం



చక్కెర ఫ్యాక్టరీ వర్కర్ల క్వార్టర్స్‌లోని తన ఇంటి ముందు దీనంగా కనిపిస్తున్న ఈమె పేరు వనజ. భర్త సెల్వరాజ్ చక్కెర ఫ్యాక్టరీలో స్టిచ్చింగు ఆపరేటరు. భార్య, ఎంబీఏ, ఐటీఐ చదివే ఇద్దరు కొడుకులతో కూడిన ముచ్చటైన కుటుంబం. ఇదంతా 2014 నాటి సంగతి. అదే ఏడాది జనవరి నుంచి ఫ్యాక్టరీలో జీతాలు ఆగిపోయాయి. చూస్తూండగానే ఏడాదిన్నర గడిచింది. ఇల్లు గడవడం, బిడ్డల చదువులు సాగడం కష్టంగా మారింది. సెల్వరాజ్ మనోవేదన గుండెను తాకింది. తట్టుకోలేని గుండె ఇక కొట్టుకోలేనంటూ ఆగిపోయింది. కనీసం ఆసుపత్రిలో చేర్పించి అత్యవసర చికిత్స అందించేందుకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేదు. ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. ఎంబీఏ చదివిన పెద్ద కొడుకు చిన్నపాటి పార్ట్ టైమ్ జాబ్ చేస్తుంటే, ఐటీఐ చదివిన చిన్న కొడుకు కూలి పనులకు వెళుతున్నాడు.

బతుకుబండి అస్తవ్యస్తం

ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ దుకాణంలో పని చేస్తున్న ఈయన పేరు తొమటం బాబురెడ్డి. చిత్తూరు నగరంలోని ఇరువారం స్వస్థలం. భార్య, ఇద్దరు కూతుళ్ళతో కూడిన కుటుంబం.చక్కెర ఫ్యాక్టరీలో క్రేన్ ఆపరేటర్‌గా పర్మినెంటు ఉద్యోగం. నెలకు రూ. 16 వేల వేతనం. పాతికేళ్ళుగా చీకూచింతా లేకుండా గడిచిన జీవితం ఇపుడు అస్తవ్యస్తమైంది. సమీప బంధువు దుకాణంలో పనిచేస్తూ దానిపై వచ్చే రూ.5 వేలతో అతికష్టం మీద బతుకుబండి లాగుతున్నాడు.



చేదెక్కిన 'చక్కెర' బతుకులు

నెల మొదటి తారీఖునే చేతికందే జీతం... పండుగలూ పబ్బాలకూ అడ్వాన్సులు... ఏటా఼ రంచనుగా వచ్చే బోనస్‌లు... చుట్టాలు, పరిచయస్తుల్లో గౌరవం... ఎలా చూసినా ఆనందమయంగా సాగిపోయే కుటుంబజీవనం... చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ ఉద్యోగులకు ఇదంతా అందమైన గతం.43నెలలుగా జీతాలందక దొరికిన పని చేస్తూ కుటుంబాలను పోషించడానికి అష్టకష్టాలు పడుతుండడం అలవాటైపోయిన వర్తమానం.

- ఆంధ్రజ్యోతి, చిత్తూరు

- మూడేళ్ళుగా జరగని చెరకు క్రషింగ్
- 43 నెలలుగా అందని జీతభత్యాలు
- దయనీయ స్థితిలో ఉద్యోగుల కుటుంబాలు



నిరామయంగా ఫ్యాక్టరీ ఆవరణం

చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ పేరు వింటేనే కిందటి తరం రైతుల మేని ఇప్పటికీ పులకరిస్తుంది. ఎన్.పి.వెంకటకృష్ణమనాయుడు, పెరియంబాడి చిన్నమరెడ్డి వంటి హేమాహేమీ నేతల చొరవతో 1962లో ప్రారంభమైన ఈ ఫ్యాక్టరీ 16,250 మంది రైతులను సభ్యులుగా కలిగి, 400 మంది ఉద్యోగులతో దశాబ్దాల పాటు ఓ వెలుగు వెలిగింది. క్రషింగు సామర్థ్యం రోజుకు 1600 టన్నులే అయినా 2200 టన్నుల వరకూ క్రషింగు జరిపి ఏటా 3.50 లక్షల టన్నుల చెరకును చక్కెరగా మార్చిన ఘనత ఈ ఫ్యాక్టరీది. 1994-95 సీజనులో చివరిసారిగా ఫ్యాక్టరీ రూ. 6 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఆ తర్వాత నిర్వహణాపరమైన లోపాలతో, ప్రభుత్వ పర్యవేక్షణ కరువై నష్టాల బారిన పడింది. 2002-03లో ప్రభుత్వం బహిరంగ వేలంలో రూ. 18 కోట్లకు ఫ్యాక్టరీని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించింది. దీనిపై రైతులు తొలుత హైకోర్టును, తర్వాత సుప్రీంకోర్టునూ ఆశ్రయించి వేలంపాటలను రద్దు చేయిస్తూ ఉత్తర్వులు పొందారు. ఆ గందరగోళంతో 2003-04 సీజనులో క్రషింగు నిలిచిపోయింది. మరుసటి ఏడాది క్రషింగు మళ్ళీ మొదలైంది. పదేళ్ళ పాటు నిరాటంకంగా కొనసాగింది.

■ ఇంటింటా కన్నీటి వెతలే!

ఫ్యాక్టరీలో మూడున్నరేళ్ళుగా జీతాలు నిలిచిపోవడంతో ఉద్యోగులు, వర్కర్ల కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. కొందరు క్వార్టర్లలోనే నివాసముంటున్నారు. విద్యుత్ బకాయిలు పేరుకుపోయిన కారణంగా ట్రాన్స్‌కో యంత్రాంగం క్వార్టర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేసింది. వారు హైకోర్టును ఆశ్రయించడంతో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఉద్యోగులందరూ అధమపక్షం పాతికేళ్ళకు పైబడి పనిచేస్తున్న వారే. ఇంచుమించు అందరి వయసూ 45 ఏళ్ళకు పైబడే. ఆ వయసులో కొత్తగా మరో పని నేర్చుకోలేక, వేరే ఉద్యోగాలు వెతుక్కోలేక సతమతమైపోతున్నారు. దాదాపు అందరి పిల్లలూ ఉన్నత చదువులు చదువుతుండగా కొందరి పిల్లలు పెళ్ళీడుకు వచ్చారు. వారి చదువులూ, పెళ్ళిళ్ళూ అలా వుంచితే కనీసం మూడు పూట్లా కడుపు నింపడమే కష్టంగా మారింది. దాంతో ఉద్యోగులు, వర్కర్లు ఎవరికి దొరికిన పని వారు చేస్తూ పూట గడుపుకుంటున్నారు. గత మూడున్నరేళ్ళలో 70మంది రిటైరయ్యారు. చిల్లిగవ్వ బెనిఫిట్స్ కూడా పొందకుండా ఇళ్ళకు వెళ్ళారు. వారికి వేతన బకాయిలు కాదు కదా చివరికి పెన్షన్ కూడా అందడంలేదు. ఫ్యాక్టరీలో క్రషింగు ఆగాక జీతాలందక, కుటుంబ పోషణ కష్టమై మనోవేదనతో 12 మంది మరణించారు. వారి కుటుంబాల దురవస్థ వర్ణనాతీతం.

■ ఫ్యాక్టరీ ఉన్నట్టా?లేనట్టా?

2014 జనవరి నుంచీ 43 నెలలుగా ఉద్యోగులకు జీతాల్లేవు. అదే ఏడాది జూన్‌లో ప్రభుత్వం ఫ్యాక్టరీకి పాలకవర్గాన్ని నియమించింది. అయితే ఆ ఏడాది నుంచే క్రషింగు ఆగిపోయింది. అలాగని ఫ్యాక్టరీని లాకౌట్ చేస్తున్నట్టు గానీ, లేఆఫ్ గానీ ప్రభుత్వం ప్రకటించలేదు. అంటే సాంకేతికంగా చూస్తే ఫ్యాక్టరీ నడుస్తున్నట్టే లెక్క. మొత్తం 400 మంది ఉద్యోగుల్లో 300 మంది సీజనల్ వర్కర్లను తొలగించిన ప్రభుత్వం మిగిలిన వంద మంది పర్మినెంటు, కన్సాలిడేటెడ్ ఉద్యోగులను మాత్రం కొనసాగిస్తోంది.నిబంధనల ప్రకారం ప్రభుత్వం లాకౌట్ లేదా లేఆఫ్ ప్రకటించే వరకూ వీరికి జీతభత్యాలు చెల్లించాల్సిందే. లాకౌట్ లేదా లేఆఫ్ ప్రకటించినా అప్పటి వరకూ వున్న బకాయిలు చెల్లిస్తూ వారి భవిష్యత్తు కోసం కొంత మొత్తాన్ని సెటిల్ చేసి మరీ వీఆర్ఎస్‌లో పంపాల్సివుంటుంది. ఈ కారణంగా ఎప్పటికైనా తమకు జీతభత్యాల బకాయిలు అందుతాయన్న ఆశతో రెగ్యులర్, కన్సాలిడేటెడ్ ఉద్యోగులు ఫ్యాక్టరీని అంటిపెట్టుకునే వుంటున్నారు. వారి వేతన బకాయిలు రూ. 30 కోట్లకు చేరుకున్నాయి. చెరకు రైతుల బకాయిలు చెల్లించిన ప్రభుత్వం ఉద్యోగుల వేతన బకాయిల సంగతి పట్టించుకోవడంలేదు.

■ కనీస మొత్తం ఇచ్చైనా సాగనంపండి!

చక్కెర ఫ్యాక్టరీని తిరిగి తెరిపించే ఆలోచన లేకుంటే ప్రభుత్వం కనీసం మూసివేస్తున్నట్టయినా ప్రకటించాలని ఉద్యోగులు, వర్కర్లు కోరుతున్నారు. వేతన బకాయిలతో పాటు కనీస మొత్తాలైనా చెల్లించి తమను సాగనంపాలని అభ్యర్థిస్తున్నారు. క్రషింగు ఆగినా కళ్యాణ మండపం ద్వారా, పౌరసరఫరాల శాఖకు కేటాయించిన గోదాముల అద్దె, గిరిజన సహకార సంస్థకు కేటాయించిన భవనం అద్దెలతో నెలవారీ రూ. లక్షల్లో ఆదాయం వస్తోందని, ఆ నిధుల నుంచైనా తమకు అడ్వాన్సులు చెల్లించాలని డిమాండు చేస్తున్నారు.

■ నేడు చిత్తూరు షుగర్స్ కార్మికుల ర్యాలీ


చక్కెర ఫాక్టరీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గురువారం చిత్తూరులో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ది చిత్తూరు కో-ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ ప్రోగ్రెసివ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లోకనాథరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.35ఏళ్లపాటు ఫ్యాక్టరీకి సేవలందించిన కార్మికులను నష్టాల పేరిట ముందస్తు సమాచారం ఇవ్వకుండా 2014లో తొలగించారన్నారు. అప్పటినుంచి ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసి విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా గురువారం ఫ్యాక్టరీ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.





ఉద్యోగులు లేక బోసిపోయి కనిపిస్తున్న ఫ్యాక్టరీ కార్యాలయం - ఫ్యాక్టరీ ఆవరణలో ధూపదీపాలకు కూడా నోచుకోని సందప వినాయకస్వామి ఆలయం

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాష్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారున్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్


32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్ (దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1)	సి	7)	సి	13)	ఎ	20)	బి	27)	సి	34)	సి
2)	డి	8)	ఎ	14)	డి	21)	సి	28)	సి	35)	ఎ
3)	బి	9)	డి	15)	బి	22)	డి	29)	బి	36)	బి
4)	సి	10)	ఎ	16)	డి	23)	డి	30)	డి	37)	బి
5)	డి	11)	సి	17)	బి	24)	బి	31)	బి	38)	డి
6)	సి	12)	డి	18)	సి	25)	బి	32)	ఎ	39)	సి
				19)	బి	26)	డి	33)	సి	40)	డి

ఉద్యోగాలు

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్ ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్ స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in


రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 115
పోస్టులు - ఖాళీలు: పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
అర్హత: డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
వయసు: పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: రెండేళ్లు
ఎంపిక: ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
వెబ్‌సైట్: www.rajyasabha.nic.in

What is the ratio between the speed..


QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these
2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these
3. The speed of the slowest Train is approximately what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these
4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is approximately what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these
5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 73 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these
6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these
7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700
8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these
9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these
10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer If
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{16}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km
2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$
3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
= 70 km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
= 72 km/hr
Speed of Train N $= \frac{285}{5}$
= 57 km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
= 90 km/hr
Speed of Train P $= \frac{315}{3}$
= 105 km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$
4. (2) Speed of Train M on Monday
= 72 km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
= 70 km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$
5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr
6. (1) By Alligation method

Mobile +25%   Laptop −15%
+5%
[5−(−15)] −20%   [25 −5)] −20%

Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000
7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
= 20 : 12 : 9
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900
8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$x \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day
9. (3) Let the borrowed sum be ₹ x
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{x \times 9 \times 6}{100} + \frac{x \times 10 \times 6}{100}$
= 4050
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35} =$ ₹ 3,000
10. (3) Average marks of 100 students = 40
Total marks $= 40 \times 100 = 4000$
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$
12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$
13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128$ $\Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{16}$
$\Rightarrow \frac{b^{16}}{b^{13}} = \frac{192}{24}$ $\Rightarrow b^3 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$
14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly $= a \geq b$
15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+6) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సు**ల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ , రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్ & మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నాకు సంఘీభావం

పలమనేరు : మున్సిపల్ పాఠశాలల్లో నిర్బంధ ఆంగ్లమాధ్యమానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయుల సంఘ సమాఖ్య (ప్యాప్టో) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాల ముందు గురువారం చేపట్టే ధర్నాకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి సంఘీభావం తెలుపుతున్నట్లు సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు తులసినాథం నాయుడు తెలిపారు. పిల్లల ఇష్టానికి వ్యతిరేకంగా, బలవంతంగా ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

డెయిరీ ఎదుట కార్మికుల ధర్నా



గంగవరం : మండలంలోని పసుపత్తూరు సమీపంలోని ఓ ప్రైవేటు డెయిరీలో పని చేస్తున్న కార్మికులు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ప్రైవేటు డెయిరీలో ఏళ్ల తరబడి పని చేస్తున్నామని, తమకు రావాల్సిన బకాయిలను అడిగితే యాజమాన్యం పట్టించుకోవడం లేదని వాపోయారు. తమకు రావాల్సిన బకాయిలు యాజమాన్యం చెల్లించే వరకు తమ ఆందోళన ఆగదని పేర్కొన్నారు. డెయిరీ యాజమాన్యం వెంటనే స్పందించి తమకు రావాల్సిన బకాయిలను ఇవ్వాలని కోరారు.

జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ



గంగవరం : జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రవికుమార్ నాయుడు బుధవారం గంగవరం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ఎంపీడీవో విద్యారమను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని కూర్నిపల్లె క్రాస్ వద్ద ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని సర్పంచు మురళికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు సోమశేఖర్, ఏపీవో హరినాథ్ పాల్గొన్నారు.

పశుగ్రాస సాగు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

బంగారుపాళ్యం : ప్రభుత్వం పాడి రైతులకు రాయితీ పశుగ్రాస సాగు పథకాన్ని ప్రవేశపెట్టిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ రాజశేఖర్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా భూమి గల సన్నకారు రైతులతోపాటు భూమి లేని నిరుపేద రైతులు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు. సొంత భూమి గల రైతులు ఎకరా భూమిలో జొన్నలు, మొక్కజొన్నలు సాగు చేస్తే సంవత్సరం పంటతో పాటు రూ.15 వేలు సాగు ఖర్చును మంజూరు చేస్తామన్నారు. ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ద్వారా బహువార్షిక పశుగ్రాసాల సాగు చేస్తే రైతుకు ఎకరాకు రూ.20 వేలు మంజూరు చేస్తామన్నారు. అలాగే కౌలుకు తీసుకున్న వ్యక్తికి సంవత్సరానికి రూ.38,500లు మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి గల రైతులు సమీప పశువైద్య కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కారం



బైరెడ్డిపల్లె : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ విమలమ్మ సూచించారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించారు. తీర్థం వాటర్ షెడ్ పరిధిలో పనులు సక్రమంగా జరగడం లేదని, మరుగు దొడ్ల బిల్లులు మంజూరు చేయాలని ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి కోరారు. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ వెంటనే మంజూరయ్యేలా చూడాలని బేలుపల్లె ఎంపీటీసీ వెంకటేష్ అన్నారు. అన్ని గ్రామాలకు 104 వైద్య సేవలు అందేలా చూడాలని ఎం.కొత్తూరు సర్పంచు కృష్ణమూర్తి కోరారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరుగుతున్నాయని, విచారణ జరపాలని ఎంపీటీసీ రమణారెడ్డి ఫిర్యాదు చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రెడ్డెప్ప, ఎంపీడీవో రాజగోపాల్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల విలీనం వద్దు



మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావుకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు

పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలో రెండు, మూడు అంగన్ వాడీ కేంద్రాలను విలీనం చేసి ఒకే చోట నిర్వహించే కార్యక్రమం మానుకొని ఎప్పటిలాగే పాత పద్ధతిలో అంగన్ వాడీ సెంటర్లను నిర్వహించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట వారు ధర్నా చేసి అనంతరం మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావుకు వినతిపత్రం అందజేశారు. అంగన్ వాడీ కేంద్రాలను విలీనం చేయడం వల్ల విలీనం చేయబడిన కేంద్రాలకు పిల్లలను పంపించడానికి పిల్లల తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని పేర్కొన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటేనే వర్కర్లు పిల్లలను ఇంటింటికి వెళ్లి అంగన్ వాడీ కేంద్రానికి తీసుకొచ్చే వీలుంటుందన్నారు. కావున పాత పద్ధతిలోనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆయా ప్రాంతాల్లో అంగన్ వాడీ కేంద్రాలను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి శ్యామల, అనసూయ, సీఐటీయూ నాయకులు ఓబులరాజు, మునిరత్నం, గిరిధర్ గుప్త, పలువురు అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

ఆర్టీసీ అధికారులకు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యుల హెచ్చరిక



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పలమనేరు : ఆర్టీసీలో సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని పట్టణంలోని ఆర్టీసీ డిపో అధికారులకు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. అంతకుముందు జాతీయ రహదారిపై డిపో ఎదుట నిలబడి నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని అన్ని డిపోల నుంచి బెంగుళూరుకు బస్సులు నడుపుతున్నా పలమనేరు నుంచి బస్సు సర్వీసు లేక పోవడం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పలమనేరులో బస్టాండు ఉన్నా పొరుగు డిపో బస్సులు ఆర్టీసీ బస్టాండుకు రావడం లేదని, డిపోలో పలు సర్వీసులు రద్దు చేయడంతో పాటు 20కి పైగా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మదనపల్లె, చిత్తూరు డిపోలకు మళ్లించారన్నారు. ఈ సమస్యలను గతంలోనే అధికారుల దృష్టికి తీసుకొచ్చినా నేటి వరకు కూడా ఏ మాత్రం స్పందించ లేదని పేర్కొన్నారు. 15 రోజుల్లోపు ప్రజలకు ఈ సమస్యలపై చర్యలు తీసుకోని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సిద్దయ్యతో పాటు సభ్యులు నరసింహులు, సుబ్బనాగయ్య, గణేష్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్‌కు స్టార్ అవార్డు



పలమనేరు : పట్టణంలోని వాసవి వనిత క్లబ్‌కు ప్రతిష్ఠాత్మకమైన స్టార్ అవార్డు లభించింది. ఆ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తించి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆదికేశవన్ స్టార్ అవార్డును అందజేశారు. బెంగుళూరులోని రాయల్ కన్వెషన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలమనేరు వాసవి క్లబ్ వనిత అధ్యక్షురాలు రాచమడుగు రమ్యను అభినందించడంతో పాటు స్టార్ అవార్డును అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో మోటర్ సైకిలిస్టు మృతి



పలమనేరు : పలమనేరు - గుడియాత్తం రహదారిలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో టి. వడ్డూరు గ్రామానికి చెందిన లోకనాథం (60) మృతి చెందాడు. మోటర్ సైకిల్‌పై వస్తున్న లోకనాథంను బొలేరో వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పలమనేరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇందిరా నగర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం

ఆంధ్రజ్యోతి వార్తా కథనంతో కదలిన జిల్లా యంత్రాంగం





చికిత్సలందిస్తున్న డాక్టర్ తేజ, వైద్య సిబ్బంది ప్రజలకు సూచనలిస్తున్న అధికారులు

బంగారుపాళ్యం : మండలంలోని మొగిలివారిపల్లె పంచాయతీ ఇందిరా నగర్ దళితవాడలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వర పీడితులకు చికిత్సలందించారు. ఇందిరా నగర్‌లో ప్రబలిన విష జ్వరాలు అనే శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రత్యేక వార్తా కథనం ప్రచురితమైంది. స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ తేజ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామస్థులందరికీ చికిత్సలందించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరి నుంచి రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్రానికి పంపారు. జిల్లా రోగ నియంత్రణ అధికారి నాగరాజు, జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి జ్ఞానశేఖర్ గ్రామంలో పర్యటించి మురుగు నీటి నిల్వల్లో దోమల లార్వా నియంత్రణకు చర్యలు తీసుకొని గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీహెచ్ ఈవో బృహస్పతి, డీపీఎంవో మణితో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పాఠశాలకు పూర్వ విద్యార్థి వితరణ

పలమనేరు : పెంగరగుంట ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి డాక్టర్ శివ కుమార్ రెడ్డి గ్రంథాలయ పుస్తకాల కొనుగోలుకు రూ.5 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పరశురామ్, ఉపాధ్యాయులు శివకుమార్ రెడ్డిని అభినందించారు.

నేడు ఆడి కృత్తిక వేడుకలు

రామకుప్పం : ఆడి కృత్తిక పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం రామకుప్పం, బల్ల పంచాయతీ పాలేరు గడ్డల్లోని శ్రీవళ్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, బాలమురుగన్ ఆలయాల్లో ఆడి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం స్వామివార్లకు ప్రత్యేక అభిషేక పూజలతో వేడుకలకు అంకురార్పణ జరుగుతుందన్నారు. ఆడి పద్దెనిమిది సందర్భంగా కావళ్ళు సమర్పించుకుని మొక్కులు తీర్చుకునే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



రామకుప్పం : కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల ఆసుపత్రి వారు బుధవారం రామకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు తల్లిపాల ఉత్పత్తి పెంపు, చిన్న పిల్లల ఎదుగుదలతో తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. అదేవిధంగా లఘు చిత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు రాజేంద్రనాయుడు, పునీత్, గౌతమ్, శ్రావ్య, మస్తాన్, సుష్మ, నీలిమ, తేజ, పీహెచ్‌సీ వైద్యాధికారి అల్తాఫ్, చైర్మన్ సీతాపతి, పీఆర్‌ఏలు వెంకటేశ్, బాలచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి మృతి

కుప్పం రూరల్ : కుప్పం మండలం బంగానాత్తం రైల్వే మార్గంలో గుర్తు తెలియని వ్యక్తిని (55) రైలు ఢీకొనడంతో బుధవారం మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. మృతదేహాన్ని కుప్పం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించండి

కుప్పం రూరల్ : ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని కుప్పం దళిత సంఘ నాయకులు తహసీల్దారుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. మూడు సంవత్సరాల నుంచి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం తహసీల్దారు కార్యాలయంలో ఇంత వరకు నిర్వహించలేదని వారు పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి ఈ సమావేశం నిర్వహించాలని ఆయన చెప్పారు. త్వరలోనే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహిస్తామని తహసీల్దారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, బాస్ నియోజకవర్గ అధ్యక్షుడు గణేష్, గౌరవధ్యాక్షులు నళిని, కుప్పుస్వామి, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

వి.కోట : కార్యకర్తలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు రంగనాథ్ అన్నారు. ఏడాది క్రితం వి.కోట మండలం బాలేంద్రపల్లికి చెందిన సంపంగి కుమారుడు వినోద్‌కుమార్ కర్నాటక రాష్ట్రం కోలారు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను టీడీపీ కార్యకర్త కావడంతో రాష్ట్ర పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ. 2 లక్షలు అతని కుటుంబానికి మంజూరైంది. దీంతో వారికి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, నాయకులు రామచంద్రనాయుడు, రామకృష్ణప్ప, నారాయణస్వామి, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి

కుప్పం : వేరుశనగ రైతుకు సంబంధించి ఇన్ పుట్ సబ్సిడీని వెంటనే ఇవ్వాలని కిసాన్ కేత్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రైతులు కరువుతో పంటలను కోల్పోయి ఏళ్ళు గడుస్తున్నా ఇన్ పుట్ సబ్సిడీ నిధులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. అలాగే జీఎస్‌టీ పరిధిలోకి రాకుండా రైతులకు సబ్సిడీతో కూడిన ఎరువులను అందించాలని, పంట రుణాలను సకాలంలో మంజూరు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ రుణాలు మంజూరైన లబ్ధిదారులను బ్యాంకుల చుట్టూ తిప్పుకున్నారే తప్ప ఇంతదాకా వారి అకౌంట్లో జమకాలేదని విమర్శించారు. వెంటనే రుణాల నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.

వాహనం ఢీకొని చుక్కల దుప్పి మృతి



బంగారుపాళ్యం : మండలంలోని మొగిలి ఘాట్ రోడ్డులో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చుక్కల దుప్పి తీవ్రంగా గాయపడి మృతి చెందింది. గ్రామానికి చెందిన సీపీఐ పవన్ కుమార్ సమాచారాన్ని అటవీశాఖ అధికారులకు తెలియజేయడంతో వారు వచ్చి మృతి చెందిన దుప్పి కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

వ్యవసాయ కార్యాలయానికి కరెంట్ కట్!

రెస్కోకు రూ.7 వేలు బకాయిల ఫలితం ● ఇబ్బంది పడుతున్న రైతులు



కుప్పం మండల వ్యవసాయ శాఖ కార్యాలయం

కుప్పం : కుప్పం మండల వ్యవసాయ కార్యాలయానికి రెస్కో అధికారులు విద్యుత్తు సరఫరా తొలగించారు. రైతు కోసం పనిచేసే ఈ కార్యాలయానికి విద్యుత్తు నిలిచిపోవడంతో వ్యవసాయ సంబంధ కార్యకలాపాలన్నీ స్తంభించిపోయే దుస్థితి ఏర్పడింది. ఈ నెపాన్ని గాలివానకు ఇటీవల విరిగిపడ్డ చెట్టుకొమ్మమీద పెడ్తున్నారు. అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా జాప్యం చేస్తున్నారు తప్ప విద్యుత్తు సరఫరా పునరుద్ధరించేందుకు ముందుకు రాలేదు. దీంతో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

కుప్పం మండల సచివాలయాన్ని ఆనుకుని ఉన్న భవనంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నడుస్తోంది. ఇదే భవనంలోని పై అంతస్తులో ఉద్యాన శాఖతోపాటు ఆత్మ కార్యాలయాలు కూడా నడుస్తున్నాయి. మొదట్లో వ్యవసాయ కార్యాలయానికి నెలకు రూ.300 నుంచి రూ.400 దాకా విద్యుత్తు బిల్లులు వస్తుండేవి. ఈ బిల్లులు ప్రభుత్వం నుంచి మంజూరైనా, కాకున్నా కరెంటు అవసరం కాబట్టి, ఉద్యోగులందరూ కలిసో లేక ఎవరో ఒకరో తమ జేబులోంచి నగదు తీసి బిల్లు చెల్లించేవారు. తర్వాత ప్రభుత్వం నుంచి వస్తే తీసుకునేవారు లేదంటే లేదు. తర్వాతి కాలంలో ఇదే భవనం పైఅంతస్థులో ఉద్యానశాఖ, ఆత్మ కార్యాలయాలు కూడా ఏర్పాటవడంతోపాటు యూనిట్ ధరలు పెరిగిపోవడంతో, కార్యాలయానికి వచ్చే విద్యుత్తు బిల్లులు ఉద్యోగులు భరించలేని స్థాయికి అమాంతంగా ఎగబాకాయి. దీంతో ప్రభుత్వం నుంచి నిధులు రాక, ఉద్యోగులకూ భరించడానికి వీలుకాక విద్యుత్తు బకాయిలు కొన్నేళ్లుగా పేరుకుపోతూ వచ్చాయి. ఇప్పుడా బకాయిల మొత్తం సుమారు రూ.7 వేలకు చేరుకుంది. ఈ నేపథ్యంలో రెండుమూడు రోజుల క్రితం కుప్పం పట్టణంలో గాలివానా కాస్త భారీగానే సంభవించింది. కార్యాలయం పక్కనే గల చెట్టుకొమ్మ తెగిపడడంతో వ్యవసాయ కార్యాలయానికి విద్యుత్తు సరఫరా చేస్తున్న తీగ తెగిపోయింది. ఇందువల్లే విద్యుత్తు సరఫరా ఆగిపోయిందని ఉద్యోగులు భావిస్తున్నా, ఈ ఘటన జరగడానికి ఒకట్రెండు రోజుల ముందే వ్యవసాయ శాఖ కార్యాలయానికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. చెట్టు కొమ్మ తెగిపడి తీగ తొలగిపోయినందువల్లే విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని భావించిన ఉద్యోగులు విద్యుత్తును పునరుద్ధరించమంటూ రెస్కో కార్యాలయానికి రెండుమూడు రోజులుగా ఫోన్లు చేస్తున్నారు. అయితే అటు నుంచి ఎటువంటి స్పందన లేదు. దీంతో బకాయిలు ఉన్నందువల్లే విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని వారు ఒక నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం వ్యవసాయ కార్యాలయం ద్వారా అర్హులైన రైతులకు నవధాన్యాలు, అవసరమైన ఎరువులు, టార్పాలిన్లు వంటివి సబ్సిడీ మీద పంపిణీ చేస్తున్నారు. ఈ వివరాలన్నింటినీ ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఎక్కడో ఛార్జి చేసుకొచ్చిన ల్యాప్‌ట్యాప్ ద్వారా నమోదు తాత్కాలికంగా జరుగుతోంది. అయితే ఉదయం కార్యాలయం ప్రారంభమయ్యే 10.30 గంటల నుంచీ సాయంత్రం మూతవేసే 5 గంటలదాకా రైతులు ఈ సబ్సిడీ పంపిణీల కోసం వస్తూనే ఉంటారు. వారి వివరాలను రోజంతా నమోదు చేయడానికి ల్యాప్‌ట్యాప్‌లో ఛార్జింగ్ చాలడంలేదు. అదే కార్యాలయంలో విద్యుత్తు సరఫరా ఉంటే ఎప్పటికప్పుడు ఛార్జి చేసుకునే వీలుండేది. విద్యుత్తు సరఫరా తొలగించడంవల్ల ఇటు మూడు శాఖల కార్యాలయాల సిబ్బందితోపాటు రైతులు కూడా ఇందువల్ల నానా అవస్థ పడాల్సి వస్తోంది. ప్రభుత్వం స్పందించి విద్యుత్తు బకాయిలు చెల్లింపునకు నిధులు విడుదల చేయాల్సిన అవసరం ఉంది. ఆలోగా రెస్కో రైతుల క్షేమంకోరి వ్యవసాయ కార్యాలయానికి విద్యుత్తు సరఫరా పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

వైభవంగా కనకనాశమ్మ గంగ పూజ

నేడు ఆడికృత్తికకు భారీ ఏర్పాట్లు



గంగమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుప్పం రూరల్ : కుప్పం మండలం కంగుంది పంచాయతీ బ్రహ్మదేవర చేన్ల వద్ద వెలిసిన ప్రసన్న కనకనాశమ్మ గంగపూజను బుధవారం రెస్కో చైర్మన్ పీఎస్ మునిరత్నం, గ్రామ పెద్ద శ్యామన్న ఆంగరంగ వైభవంగా జరిపించారు. అమ్మవారికి తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించి మంగళహారతులతో పూజలు చేశారు. ఆలయంలో హోమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పూజలో పాల్గొన్నారు. అలాగే చెక్ డ్యాంలో నిండిన నీటికీ పూజలు చేశారు. గురువారం ఆడికృత్తిక పురస్కరించుకుని ఆంధ్ర- తమిళనాడు ప్రజలు వస్తారు. దీని కోసం ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. అలాగే నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసికట్టుగా ఆలయ వద్ద ఉండి ఏర్పాట్లు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజు, ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, టీడీపీ ప్రచార కార్యదర్శి గోపీనాథ్, వైద్యం శాంతరాం, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల సీఈవో సాగర్, గంగమ్మగుడి ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు, ఎఫ్ఆర్వో కాలప్పనాయుడు, రాజశేఖర్, రెస్కో డైరెక్టర్లు శ్రీనివాసులు, షణ్ముగం, నాను, డా.హర్ష తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ పిల్లలను కన్నబిడ్డల్లా చూసుకోవాలి



అంగన్‌వాడీ పిల్లలతో ఎంపీపీ పుష్ప

శాంతిపురం : అంగన్ వాడీకి వచ్చే పిల్లలను కన్నబిడ్డల్లా చూసుకోవాలని ఎంపీపీ పుష్ప అన్నారు. బుధవారం రెడ్లపల్లె అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డును, పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలతో కాసేపు ముచ్చటించారు. పిల్లలు ఆంగ్ల పదాలు, తెలుగు పదాలు ఎంత వరకు నేర్చుకున్నారని అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరికీ చాక్లెట్లు పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలను బెదిరించడం, తిట్టడం, కొట్టడం చేయకూడదన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం దగ్గరుండి తినిపించాలన్నారు. వారిని కాసేపు నిద్రపుచ్చాలన్నారు. కార్యక్రమంలో కొలమడుగు సర్పంచ్ బీరప్ప, అంగన్ వాడీ టీచర్ సునందమ్మ పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం



శాంతిపురం : మండల పరిధిలోని 64-పెద్దూరు ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి హరీష్ అదృశ్యమైయ్యాడు. వివరాలిలా ఉన్నాయి. సీ.బండపల్లె పంచాయతీ చిన్నూరు గ్రామానికి చెందిన గోవిందప్ప, రత్నమ్మల కుమారుడు హరీష్ (14) రోజులాగే గత సోమవారం పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలలో బ్యాగు ఉంచి తన స్నేహితులతో ఇంటికి వెళ్ళొస్తానని చెప్పి వెళ్ళాడు. అక్కడ అవ్వ, తాతలు పాఠశాలకు వెళ్ళలేదా అని ప్రశ్నించారు. పాఠశాల తాళాలు ఇంట్లో ఉన్నాయని, అవి తీసుకెళదామని వచ్చానని సమాధానమిచ్చాడు. సాయంత్రం ఎంత సేపటికీ హరీష్ ఇంటికి రాకపోవడంతో తోటి విద్యార్థులను, ఉపాధ్యాయులను హరీష్ బంధువులు అడిగారు. అయితే ఇంటికి వెళ్ళొస్తానని హరీష్ తర్వాత పాఠశాలకు రాలేదన్నారు. చుట్టు పక్కల ప్రాంతాల్లో గాలింపులు చేపట్టినా ఫలితం లేకపోవడంతో బంధువులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సినిమా గైడ్

శ్రీమహాలక్ష్మి	- దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	- ఫిదా
ఎస్ఆర్ఎం	- నిన్నుకోరి
మురుగన్	- మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాఠశాలలకు రేపు ఐచ్ఛిక సెలవు

చిత్తూరు సిటీ: వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఐచ్ఛిక సెలవు మంజూరు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి డీఈవో శామ్యూల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 2017-18 సంవత్సరానికిగాను పాఠశాల క్యాలండర్‌లో సూచించిన ఆరు ఐచ్ఛిక సెలవుల్లో ఒక రోజు వ్రతానికి కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేపు ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం

చిత్తూరు రూరల్: విభిన్న ప్రతిభావంతుల కోసం శుక్రవారం ప్రత్యేక ఫిర్యాదుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వికలాంగుల శాఖ ఏడీ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతినెలా మొదటి శనివారం నెల వారీ ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. దీంతో ఫిర్యాదుల దినోత్సవాన్ని మార్పు చేశామనీ, విభిన్న ప్రతిభావంతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

తిరుపతిలో 6న క్రికెట్ జట్ల ఎంపికలు

తిరుపతి (క్రీడలు): తుమ్మలగుంట క్రికెట్ మైదానం వేదికగా ఈనెల 6వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు సీనియర్ బాలికలు, అండర్-14 బాలుర విభాగాల్లో క్రికెట్ జట్లను ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా బాలబాలికల క్రికెట్ సంఘం జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వయసును తెలిపే ఒరిజినల్ ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. తెల్లటి దుస్తులతోపాటు సొంత క్రీడా సామగ్రితో రావాలన్నారు. మరిన్ని వివరాలకు 81790 55394, 93963 15777 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,560
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,727
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.40.90


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	320.10
గరిష్ఠం	416.00
సగటు	383.45

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	35.00
గరిష్ఠం	46.00
రెండో రకం	
కనిష్ఠం	20.00
గరిష్ఠం	33.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

6,7 తేదీల్లో గ్రూప్-3 మెయిన్స్

19 కేంద్రాల్లో ఆన్‌లైన్ పరీక్షలు ● 6679 మంది అభ్యర్థుల హాజరు


చిత్తూరు కలెక్టరేట్: రాష్ట్రవ్యాప్తంగా 1055 పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి ఈనెల 6, 7వతేదీల్లో గ్రూప్-3 మెయిన్స్ నిర్వహించనున్నారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో జరిగే ఆన్‌లైన్ పరీక్షలకు జిల్లాలో 19 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు 6న 13 కేంద్రాల్లో, 7న ఆరు కేంద్రాల్లో పరీక్షలు జరుగనున్నాయి. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో తలెత్తిన సమస్యల దృష్ట్యా గ్రూప్-3 మెయిన్స్ పరీక్షలను రెండ్రోజుల పాటు నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. కాగా, పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, పెన్నులు, బ్యాగులను అనుమతించమని పేర్కొంది. అభ్యర్థులకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలు, అనంతరం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. 6వతేది 13 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు 4615 మంది, 7న ఆరుకేంద్రాల్లో జరిగే పరీక్షలకు 2064 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలను పుత్తూరు, తిరుపతి, చిత్తూరు, మదనపల్లెలో ఏర్పాటు చేశారు. 6వతేది ఏర్పాటయ్యే పరీక్ష కేంద్రాలు, హాజరయ్యే అభ్యర్థుల సంఖ్య వివరాలు ఇలా ఉన్నాయి... తిరుపతిలో అయాన్ డిజిటల్ జోన్, కేఎంఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, రామిరెడ్డిపల్లె - చంద్రగిరి(140), అయాన్ డిజిటల్ జోన్ - జూపార్క్-తిరుపతి(1000), శ్రీరామా ఇంజనీరింగ్ కాలేజ్, రామిరెడ్డినగర్-మంగళం(170), యోగానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్-రేణిగుంట(240), ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్-తిరుపతి(590), అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్-తిరుపతి(355), మదర్ థెరిస్సా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-పలమనేరు(300), వేమూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-పి.కొత్తకోట(300), సీతమ్స్-చిత్తూరు(355), శ్రీవిశ్వేశ్వరయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ-మదనపల్లె(170), సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-పుత్తూరు(730), కేకేసీ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్-పుత్తూరు(115), శ్రీవేంకటేశ్వర పెరుమాళ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ-పుత్తూరు(150).

7వతేది ఏర్పాటయ్యే పరీక్షా కేంద్రాలు..

అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్-తిరుపతి(112), శ్రీరామా ఇంజనీరింగ్ కాలేజ్-మంగళం(170), యోగానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్-రేణిగుంట(232), వేమూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ-పి.కొత్తకోట(300), ఐయాన్ డిజిటల్ జోన్, రామిరెడ్డిపల్లె-చంద్రగిరి మండలం(250), ఐయాన్ డిజిటల్ జోన్, జూపార్క్- తిరుపతి(1000).

హార్టికల్చర్ క్లస్టర్ ఏర్పాటుకు ఆర్థిక సాయం

డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి



అమాస రాజశేఖర్‌రెడ్డి

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి లక్ష్యంగా 150 హెక్టార్లలో ఏర్పాటయ్యే హార్టికల్చర్ క్లస్టర్‌కు రూ.150 కోట్ల ఆర్థికసాయం అందిస్తున్నట్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. త్వరలో పడమటిప్రాంతాలకు హంద్రీ-నీవా జలాల రానున్నాయని చెప్పారు. దీంతో మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాల పరిధిలోని రైతులకు దీర్ఘకాలిక రుణాలను అందజేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ క్రెడిట్ రూపేణా రూ.కోట్లాది రూపాయల రుణాలను లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. కాగా, లబ్ధిదారుల ఎంపిక డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్లు, సింగిల్‌విండో సీఈవోలు, డీఆర్‌డీఏ తదితర శాఖల ఆధ్వర్యంలో జరుగుతోందన్నారు. రుణాల రికవరీకి వెలుగు సిబ్బంది సాయం తీసుకుంటున్నట్లు గుర్తుచేశారు. వి.కోట, కుప్పం, పలమనేరు, మదనపల్లె పరిధిలో మినీ డెయిరీ ఏర్పాటు, రెండు పాడిఆవుల కొనుగోలు, 20 గొర్రెల యూనిట్, ఎద్దులు, బండి కొనుగోలు, పట్టు పాలీహౌస్‌ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మామిడి మొక్కల పెంపకం, జామ పంట విస్తీర్ణం పెంపు, మార్కెట్ సౌకర్యం కల్పనపై దృష్టి సారించినట్లు ఆయన వివరించారు.

సీమ వార్తా కథనాలకు హనుమంతరావు అవార్డు

సెప్టెంబరు 1 లోగా దరఖాస్తులు పంపాలి

తిరుపతి: జర్నలిజంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన కథనాలకు ఏటా ఇచ్చే పరిగి హనుమంతరావు అవార్డు కోసం 2017 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్టు పరిగి హనుమంతరావు ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన మానవీయ కథనాలు, బతుకు పోరాటం, పర్యావరణం, గ్రామీణ పేదరికం వంటి అంశాలమీద రాసిన వార్తా కథనాలను పరిశీలనకు పంపవచ్చు. 2016లో ప్రచురితమైన కథనాలను మాత్రమే అవార్డు పరిశీలనకు అర్హమైనవిగా పరిగణిస్తారు. అచ్చు లేదా ఆన్ లైన్ పత్రికల్లో ప్రచురితమైన కథనాలు పరిశీలనకు పంపవచ్చు. అవార్డు కింద 50 వేల రూపాయల నగదు, జ్ఞాపిక ఇస్తారు. సెప్టెంబరు 1 లోగా కథనాలను కింది చిరునామాకు పంపాలి. పిఆర్ రావు, 131/1, ఫస్ట్ ఫ్లోర్, బిట్వీన్ నైన్త్ అండ్ టెన్త్ క్రాస్, మార్గోసా రోడ్, మల్లేశ్వరం, బెంగళూరు 560003. ఇతర వివరాల కోసం journalismawards2017@gmail.com ను సంప్రదించవచ్చు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.71కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.71 కోట్ల ఆదాయం లభించింది. మంగళవారం వచ్చిన కానుకలను బుధవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న పథకాలకు బుధవారం పలువురు దాతలు రూ.29.11 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్నప్రసాదానికి రూ.23.11లక్షలు, ప్రాణదానానికి రూ.5 లక్షలు, ఆరోగ్య వరప్రసాదనికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

కానిస్టేబుల్ అభ్యర్థులు 5న హాజరుకండి

తిరుపతి (నేరవిభాగం): కానిస్టేబుల్ పోస్టులకు కొత్తగా ఎంపికైన అభ్యర్థులు ఈనెల 5న ఉదయం 8గంటలకు తిరుపతిలోని పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలని అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి ఒక ప్రకటనలో సూచించారు. మైదానంలో కిట్ ఆర్టికల్స్ తీసుకున్న తర్వాత కేటాయించిన పోలీస్ శిక్షణ కేంద్రాలకు వారిని పంపిచంనున్నట్లు పేర్కొన్నారు.

5న దర్శకుడు కె.విశ్వనాథ్‌కు సత్కారం

తిరుపతి (టీటీడీ): తిరుపతిలోని భీమాస్ రెసిడెన్సీ హోటల్‌లో ఈనెల 5వ తేదీన (శనివారం) కళాతపస్వి, సినీ దర్శకుడు కె.విశ్వనాథ్‌ను సత్కరించనున్నట్లు బ్రాహ్మణ సమాజం ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ బుధవారం తెలిపారు. తెలుగువారి సాహితీ సంస్కృతులు, సంప్రదాయాలను చలనచిత్రాల ద్వారా విశ్వవ్యాప్తం చేశారని కొనియాడారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన సందర్భంగా విశ్వనాథ్‌ను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంస్కృతం విద్యాపీఠం వీసీ వి.మురళీధర శర్మ ప్రధాన అతిథిగా పాల్గొంటారన్నారు.

20 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా గడచిన 24 గంటల్లో 20 మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిసాయి. అత్యధికంగా రామకుప్పం మండలంలో 50.2 మి.మీ. అత్యల్పంగా తొట్టంబేడులో 2 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక శ్రీకాళహస్తిలో 3.8, వరదయ్యపాళెంలో 14.6, చిన్నగొట్టిగల్లులో 7.4, సోమలలో 4.2, పులిచెర్లలో 3.2, పాకాలలో 8.2, గంగాధరనెల్లూరులో 2.2, పెనుమూరులో 7.4, తవణంపల్లెలో 2.6, చిత్తూరులో 7, గుడిపాలలో 40.4, యాదమరిలో 18.2, బంగారుపాళ్యంలో 25.6, పలమనేరులో 27.4, బైరెడ్డిపల్లెలో 5.8, వి.కోటలో 7, శాంతిపురంలో 5.2, కుప్పంలో 3.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.



మైదానంలో మువ్వన్నెల జెండా రెపరెపలు





స్వాతంత్ర్య దిన వేడుకల్లో

పరేడ్ కోసం సాధన

తిరుపతి (నేరవిభాగం): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సాధారణంగా రాజధానిలో నిర్వహించే స్వాతంత్ర్య దిన వేడుకలను ఈ దఫా తిరుపతిలో నిర్వహించాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈమేరకు ఆగస్టు 15వ తేదీన తిరుపతిలోని తారకరామ స్టేడియంలో స్వాతంత్ర్య దిన వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో రెవెన్యూ, పోలీసు అధికారులు నిమగ్నయ్యారు. ఆ రోజు వేడుకల్లో పోలీస్ పరేడ్ ఉన్న నేపథ్యంలో పరేడ్‌పై సిబ్బందికి శిక్షణఇచ్చి సాధన చేయించాలని తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారంనుంచి పోలీసు మైదానంలో పరేడ్ శిక్షణ మొదలైంది. సుమారు 300మంది పోలీసులు ఈ సాధనలో పాల్గొన్నారు. విడతల వారీగా మొత్తం 800 మందికి పరేడ్‌కు సంబంధించి సాధన చేయించనున్నారు. ప్రస్తుతం సాధారణంగా డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు ఈనెల 10వ తేది నుంచి పూర్తిస్థాయిలో శకటాలతో పాటు సాధన చేయనున్నారు.





రేపటిలోగా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

చిత్తూరు రూరల్: ఉపకార వేతనాలకు సంబంధించి ఫ్రెష్ విద్యార్థుల వివరాలను శుక్రవారంలోగా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.ఎస్.రావత్ ఆదేశించారు. బుధవారం ఆయన అమరావతి నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.. 2017-18 విద్యా సంవత్సరంలో అర్హత కలిగిన అన్ని కళాశాలలు జ్ఞానభూమి పోర్టల్ ద్వారా ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇంకనూ 101 కళాశాలలు రిజిస్ట్రేషన్ కన్ఫర్మేషన్ చేసుకోవాల్సి ఉందని చెప్పారు. 168 కళాశాలలు రెన్యూవల్ చేసుకోలేదనీ, 434 కళాశాలల ప్రిన్సిపాళ్లు ఫ్రెష్ విద్యార్థుల వివరాలను నమోదు చేయాల్సి ఉందని వివరించారు. వెంటనే వివరాలను నమోదు చేయకుంటే ఉపకార వేతనాలందక అర్హులైన విద్యార్థులు నష్టపోతారని గుర్తుచేశారు. 576 కళాశాలల ప్రిన్సిపాళ్లు డిజిటల్ కీ లేదా ఈ-సైన్ మంజూరుకు నమోదు చేసుకోలేదని చెప్పారు. కార్యక్రమంలో డీఎస్‌డబ్ల్యూవో శ్రీనివాస కుమార్, ఏఎస్‌డబ్ల్యూవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.30లక్షలు



చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయానికి హుండీ ద్వారా రూ.30,99,430 ఆదాయం చేకూరినట్లు ఈవో రమణమ్మ తెలిపారు. బుధవారం అధికారుల పర్యవేక్షణలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నగదు రూ.30,99,430, బంగారు 32 గ్రాములు, వెండి 475 గ్రాములు, కెనడాకు చెందిన 50సీ డాలర్ ఒకటి, 5సీ డాలర్లు నాలుగు వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో గ్రూపు దేవాలయాధికారి శశిధర్, ఇండియన్ బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎవరి పనుల్లో వాళ్లు..!

● వివిధ శాఖల ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ డే వేడుకల ఏర్పాట్లు

తిరుపతి (టీటీడీ): తిరుపతిలోని తారకరామ స్టేడియంలో ఆగస్టు 15న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్వాతంత్ర్య దిన వేడుకలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. ఆయా శాఖలకు కేటాయించిన పనులను చేపట్టే దిశగా అధికారులు నిమగ్నమయ్యారు. ఈ వేడుకలను ప్రజలు తిలకించడానికి వీలుగా గ్యాలరీలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రదర్శనశాలలతో పాటు లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పంపిణీ కేంద్రాల ఏర్పాట్లను అధికారులు చేపట్టారు. అదనపు జేసీ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూఐసీ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ, నీటిపారుదలశాఖ, జాతీయ రోడ్ల విస్తరణ సాంకేతికశాఖ, పబ్లిక్ హెల్త్, తిరుపతి కార్పొరేషన్ , టీటీడీ ఇంజనీరింగ్ విభాగాలు ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే కలెక్టర్ ప్రద్యుమ్న ఆధ్వర్యంలో తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి, ఇతర శాఖల అధికారులతో రెండు పర్యాయాలు సమీక్షలు నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై పలు కమిటీలను వేశారు. స్వాతంత్ర్య దిన వేడుకల్లో పోలీసు కవాతు, సంక్షేమ పథకాల వాహనాల ప్రదర్శనకు ట్రాక్‌ల ఏర్పాట్లను ఆర్అండ్‌బీ.. వేదిక, సంక్షేమ పథకాల పంపిణీ కేంద్రాలు, ప్రదర్శనశాలల ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ విద్య మౌలిక వసతుల సాంకేతికశాఖ.. ఆహూతులు, ప్రజలకు అవసరమయ్యే తాగునీరు, పారిశుధ్యం పనులను జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ.. చలువ పందిళ్లు, ఫర్నిచర్, అతిథులకు విడిది చేయడానికి అవసరమయ్యే వసతి, ఇతర మౌలిక వసతుల కల్పన ఏర్పాట్లను జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి సాంకేతిక పర్యవేక్షణాధికారులు.. జిల్లా విద్య వైద్యఆరోగ్యశాఖ, విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు, వైద్యశిబిరాల ఏర్పాటు.. ఇతర వసతులను తిరుపతి కార్పొరేషన్ , టీటీడీ ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. 71వ స్వాతంత్ర్య దిన వేడుకల మానిటరింగ్ అధికారిగా అదనపు జేసీ చంద్రమౌళిని కలెక్టర్ నియమించారు. ఇప్పటికే పోలీసు, రెవెన్యూ, టీటీడీ, తిరుపతి నగరపాలక సంస్థ, తుడా అధికారులు స్థల పరిశీలన చేయడంతో పాటు ఆగస్టు 15నాటికి పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పూర్తి చేయడానికి పనులు వేగవంతం చేశారు. ఎక్కడా ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో స్వాతంత్ర్య దిన వేడుకల ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రద్యుమ్న చెప్పారు.

సబ్‌జూనియర్ జూడో జట్ల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులు ▼



తిరుపతి (క్రీడలు): తిరుపతిలోని ఎస్పీజేఎన్ఎం హైస్కూలు వేదికగా బుధవారం సాయంత్రం సబ్‌జూనియర్ బాలబాలికల జూడో జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు. చిత్తూరు జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ జి.నరసింహయాదవ్, డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహయాదవ్ మాట్లాడుతూ జిల్లాలో జూడోకు ఆదరణ పెరుగుతోందన్నారు. సుధారాణి మాట్లాడుతూ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 150 మంది క్రీడాకారులు హాజరవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, ఎస్పీజేఎన్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, గుణశేఖర్‌రెడ్డి, విజయకుమారి, ప్రసన్న, గోపి, మురళి, రాజు, రమణారెడ్డి పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 19 నుంచి 21వ తేదీ వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు.

బాలుర జట్టు: వంశీ, పవన్‌కల్యాణ్, షణ్ముగం, సాయికుమార్, దామోదర్, నవీన్, ఉదయ్‌కిరణ్, ఫణీంద్రనాయక్, టి.షణ్ముగం, సాయినవీన్, విక్టర్

బాలికల జట్టు: భార్గవి, కావ్య, భావన, ఈశ్వరి, అశ్విని, ప్రీతిహాసిని, వర్షిత, స్వప్న, హారిక, రమ్య, తేజ, విమల.

తారకరామ స్టేడియంలో ఏర్పాట్ల పరిశీలన



తిరుపతి నగరం: ఆగస్టు 15 వేడుకలకు ఆతిథ్యమివ్వనున్న తారకరామ క్రీడా మైదానంలో ఏర్పాట్లను బుధవారం తిరుపతి కమిషనర్ హరికిరణ్, సబ్ కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. పారిశుధ్య పనులను సమర్థంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఇంజినీరింగ్ విభాగం చేపట్టాల్సిన పనుల విషయంలో తగిన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎస్ఈ సుధాకరరావు, ఈఈ చంద్రశేఖర్, తుడా కార్యదర్శి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



కంప్యూటర్ విద్యపై అవగాహన కల్పిస్తున్న శిల్ప

అంగన్ వాడీ పిల్లలతో కలెక్టర్ కుటుంబం



పిల్లలను పలకరిస్తున్న శిల్ప

బంగారుపాళ్యం మండలంలోని మహాసముద్రం అంగన్ వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సతీమణి శిల్ప దత్తత తీసుకున్నారు.బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలతో శిల్ప, కుమార్తె అవ్యక్త, కుమారుడు విక్రమాదిత్య ఉల్లాసంగా గడిపారు.చార్టుల ద్వారా జంతువుల బొమ్మలను, జాతీయ నాయకులను, ఆంగ్ల, తెలుగు అక్షరమాలను గురించి పిల్లలకు వివరించారు. పిల్లలతో ఎలా మసలుకోవాలో తన పిల్లలకు తెలిపారు. అంగన్ వాడీ కేంద్రంలోని నిత్యావసరాల నాణ్యతను పరిశీలించారు. అవసరమైన ఆట వస్తువులను, కుర్చీలను, చాపలను, విద్యా సామగ్రిని, గోడ గడియారాన్ని, కంప్యూటర్‌ను వితరణగా అందజేశారు.సర్పంచు శరత్ చంద్రారెడ్డి, గ్రామస్థులు సమస్యలను వివరించగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.గ్రామానికి చెందిన భువనేశ్వరి తన కుమారుడు తారక్ (3) వైద్యానికి సహాయం చేయాలని కోరగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

- బంగారుపాళ్యం

పాకాల హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలకు రూ.5లక్షల విరాళం



విరాళం అందజేస్తున్న లక్ష్మీపతి నాయుడు, వసంతమ్మ

పాకాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు నామినేని కుటుంబ సభ్యులు రూ.5 లక్షలను విరాళంగా అందజేశారు. బుధవారం ఈ చెక్కును ప్రవాస భారతీయుడు, స్థానిక రంగయ్యనాయుడు వీధికి చెందిన డాక్టర్ ఎన్.లక్ష్మీపతి నాయుడు, వసంతమ్మ, డాక్టర్ ఎన్ఆర్.గోపాల నాయుడు, ఎన్.పరంధామ నాయుడు, సి.శ్రీలేఖ శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాల వందేళ్ల పండుగను ఘనంగా నిర్వహించడానికి తమ వంతు సాయం ఇచ్చినట్లు చెప్పారు. ఉత్సవాల జ్ఞాపిక నిర్మాణానికి పూర్వవిద్యార్థులు సహకరించాలని కోరారు. అనంతరం నామినేని కుటుంబ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్ర నాయుడు, ట్రెజరర్ దర్బాచంద్, సహాధ్యక్షుడు ఆలం శ్రీనివాసులు నాయుడు, ఎన్.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాహుకేతు పూజల్లో నటి ప్రణీత



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని సినీ కథానాయిక ప్రణీత బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. మొదటగా ఆమె రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్ , పీఆర్వో హరిబాబు యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులు కె.రమేష్, గుర్రప్పశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

పవిత్రోత్సవాలకు అంకురార్పణ

తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు బుధవారం సాయంత్రం జరిగిన అంకురార్పణ కార్యక్రమంలో భాగంగా వసంత మంపడం నుంచి పుట్టమన్నును ఊరేగింపుగా తీసుకెళ్తున్న వేద పండితులు, టీటీడీ ఈవో సింఘాల్ తదితరులు





కలెక్టర్ సతీమణి దీప,పిల్లలతో డీసీహెచ్ఎస్ సరళమ్మ

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి

చిత్తూరు అర్బన్: 9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న పిల్లలకు తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలని కలెక్టర్ ప్రద్యుమ్న కోరారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో ఆయన పిల్లలు అవ్యక్త, విక్రమాదిత్యలకు డీసీహెచ్ఎస్ సరళమ్మ ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రెండురోజుల్లో దాదాపు 2.7 లక్షల మంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయించినట్లు తెలిపారు.డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి, డీఐవో రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

తిరుచానూరు ఆలయంలో రేపు వరలక్ష్మీ వ్రతం

నేడు 9 గంటలకు ఆలయ కౌంటర్లలో 200 టికెట్ల జారీ

తిరుచానూరు: పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని టీటీడీ అధికారులు వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని నోచుకోవడం సంప్రదాయంగా వస్తోంది. అలిమేలు మంగమ్మ పాదాల చెంత వ్రతాన్ని నోచుకుంటే దీర్ఘసుమంగళి, ఆరోగ్యం, అష్టైశ్వర్యాన్ని ప్రసాదిస్తుందని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆస్థాన మండపంలో నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతానికి టీటీడీ అధికారులు ఏర్పాట్లను వేగవంతం చేశారు. వ్రతంలో పాల్గొనే భక్తులకు అందజేసే బహుమానం (రవిక, పసుపు, కుంకుమ, కండువా, ప్రసాదాలు)ను ఆలయ సిబ్బంది ప్యాకెట్ల రూపంలో సిద్ధం చేశారు. ఇప్పటికే 200 టికెట్లను టీటీడీ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా విక్రయించారు. మరో 200 టికెట్లు గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ఆలయం వద్ద ఉన్న కుంకుమార్చన టికెట్ కౌంటర్‌లో విక్రయించనున్నట్లు ఆర్జితం ఇన్‌స్పెక్టర్ గురవయ్య బుధవారం తెలిపారు. భక్తులు తమ ఫొటో ఐడీ ప్రూఫ్ జెరాక్స్ కాపీని అందించి టికెట్లు పొందవచ్చన్నారు. శుక్రవారం ఉదయం అమ్మవారి ఆలయంలో అభిషేకానంతరం జరిగే ఆర్జితసేవలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అదేరోజు సాయంత్రం అమ్మవారు బంగారు రథంపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు.



బహుమానం సిద్ధం చేస్తున్న సిబ్బంది



గజ వాహనంపై ఊరేగిన ద్రౌపది అమ్మవారు

పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల తిరుణాళ్లలో భాగంగా బుధవారం అమ్మవారు గజవాహనంపై విహరించారు. ఉదయం ఈసలాపురం హరిజన సంఘంచే గాండీవ సందోహం, రాజసుయ యాగం జరిగింది. రాత్రి వివిధ పుష్పాలంకరణ, విద్యుX దీపాలంకరణలో అమ్మవారు గజ వాహనంపై పట్టణంలో ఊరేగారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగింది. కుప్పయ్యశెట్టి, ప్రసాద్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.32 లక్షల మంజూరు

పుత్తూరు రూరల్: కరువు సహాయం కింద పుత్తూరు మున్సిపాలిటీలో తాగునీటి కొరతను అధిగమించేందుకు సీఎం నిధుల నుంచి తక్షణ సాయంగా రూ.32 లక్షలు మంజూరైనట్టు మున్సిపల్ చైర్మX యుగంధర్, కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ఈ నిధులను తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న వార్డుల్లో వినియోగిస్తామని తెలిపారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి బోర్లను మరమ్మతులు చేయించడం, ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయడానికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

జరీనాబీ కుటుంబాన్ని ఆదుకుంటాం



జరీనాబీ కుటుంబీకులకు డబ్బు అందిస్తున్న టీడీపీ నాయకులు

వెదురుకుప్పం: పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన తాటిమాకులపల్లె మహిళా రైతు జరీనాబీ కుటుంబాన్ని ఆదుకుంటామని గంగాధరనెల్లూరు నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ చెప్పారు. ఈనెల 1న మంగళవారం తాటిమాకులపల్లెకు చెందిన జరీనాబీ పొలానికి నీళ్లు పెట్టడానికి స్టార్టర్ ఆX చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈక్రమంలో బుధవారం హరికృష్ణ బాధిత కుటుంబీకులను పరామర్శించారు. ఈ క్రమంలో చంద్రన్న బీమా సొమ్ము రూ.ఐదు వేలను అందించారు. టీడీపీ మండల అధ్యక్షుడు పి.మోహన మురళి బీమా మిత్ర దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయకుమార్

పుత్తూరు: క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పుత్తూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ చెప్పారు. బుధవారం కళాశాలలో ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాలలో జేకేసీ, టీస్, ఎXఎస్ఎస్, ఎంఎస్‌సీ, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థులు పాటించవలసిన నియమ నిబంధనల వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వాసుకి
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	దువ్వాడ జగన్నాథం

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి: రోజా

పుత్తూరు: అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా పుత్తూరు మున్సిపల్ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే రోజా ఆదేశించారు. బుధవారం పుత్తూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షలో ఆమె మాట్లాడుతూ... అత్యవసరమంటూ నామినేషX పై పనులు చేయడం భావ్యం కాదన్నారు. 23 వార్డుల్లో తాగునీటి సమస్య ఉంటే పట్టించుకోవడం లేదన్నారు. పింఛన్ల పంపిణీలో కూడా వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ శ్రీహరి మాట్లాడుతూ... అత్యవసర పనులు తప్ప మిగతావాటిని కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాతే చేపడుతున్నామని చెప్పారు. 23 వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ద్రౌపదీదేవి తిరుణాళ్లకు మాత్రమే రోడ్డు మరమ్మతుల కోసం నిధులు కేటాయించామన్నారు. సమావేశంలో డీఈ మహ్మద్‌రఫీ, బిల్డింగ్ ఇX స్పెక్టర్ రవిరెడ్డి, శానిటరీ ఇX స్పెక్టర్ భూపాల్, వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

● ఎంఆర్ వ్యాక్సిX తో తట్టు, పొంగు వ్యాధులను నియంత్రించుకోవచ్చునని ఎమ్మెల్యే రోజా పిలుపునిచ్చారు. బుధవారం పుత్తూరు ప్రభుత్వాస్పత్రిలో ఎంఆర్ వ్యాక్సిX వేశారు. పుత్తూరు ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రి స్థాయికి అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆస్పత్రి ఆవరణలో రూ.కోటి 76 లక్షలతో నిర్మిస్తున్న అదనపు భవన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రభావతి, రవిరాజు, రాజగోపాల్, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

● గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు నగరి ఎమ్మెల్యే రోజా తెలిపారు. బుధవారం పుత్తూరు మండలం కృష్ణసముద్రం దళితవాడలో రూ.1.50 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి రక్షిత నీటి పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో బోర్లలో భూగర్భజలాలు అడుగంటిపోయాయని, ప్రభుత్వ నిధులతో పాటు తనవంతు సహకారంగా రూ.లక్ష వెచ్చించి బోరు వేసి డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్, డీఈ దామోదరనాయుడు, ఏఈ శ్రీనివాసులు, డీసీసీబీ డైరెక్టర్ దిలీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏకుమలై, ఎంపీడీవో నిర్మలాదేవి, వైసీపీ నాయకులు బాబురావు గౌడ్ పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిX వేయిస్తున్న రోజా - తాగునీటి పథకం ప్రారంభోత్సవం

అవార్డు అందుకున్న విద్యార్థినికి అభినందన



లక్ష్మీప్రియకు ట్యాబ్‌ను అందిస్తున్న ఎంపీపీ

కార్వేటినగరం: ఏప్రిల్‌లో విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 9.5 మార్కులు సాధించి ప్రతిభా అవార్డు అందుకున్న గ్రామీణ ప్రాంత విద్యార్థిని లక్ష్మీప్రియకు ప్రభుత్వం అందించిన రూ.8 వేల ట్యాబ్‌ను ఎంపీపీ జనార్దన రాజు బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివితే మంచి మార్కులు తెచ్చుకోవచ్చన్నారు. లక్ష్మీప్రియ టీకేఎంపేట ఉన్నత పాఠశాలలో చదివి 9.5 గ్రేడ్ సాధించడంతో ప్రభుత్వం ప్రతిభా అవార్డు ప్రకటించి ట్యాబ్‌ను అందించిందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో విజయకుమార్, సర్పంX గోవిందస్వామి, ఆకాలి గోపి, ధనరాజ్, మోహX పాల్గొన్నారు.

అలరించిన అంధుల స్వరాభిషేకం



పాట ఆలపిస్తున్న అంధుడు

పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని జ్ఞాన జ్యోతి విద్యామందిర్‌లో బుధవారం విశాఖకు చెందిన అమ్మ అసోసియేషX ఫర్ ది డిసేబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంధుల పాటకచ్చేరి అలరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ రెడ్డి మాట్లాడుతూ అంధుల పిల్లలు ఉంటే వారిని చేరతీసి విద్యాబుద్ధులు నేర్పుతామన్నారు. ప్రస్తుతం జ్ఞానజ్యోతిలో 25 మంది అంధ విద్యార్థులను వివిధ కళలలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాధవరావు, మురళీకృష్ణ, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మధు, ఉన్నికృష్ణX, ఏవో సుమX, ఈశ్వర్ పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి రుణాలు పంపిణీ చేయాలి: పీడీ

పుత్తూరు: బ్యాంకర్లు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు లక్ష్యానికి మించి రుణాలు పంపిణీ చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ రవిప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం పుత్తూరు మండల పరిషX కార్యాలయంలో జరిగిన జోనల్ స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయనమాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీలో బ్యాంకర్లు సహకరిస్తున్నారని, కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ, కార్పొరేషన్ల రుణాల పంపిణీలో వెనుకబడి ఉన్నారని చెప్పారు. కావున బ్యాంకర్లు, ఎంపీడీవోలు కృషి చేసి లబ్ధిదారులకు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అన్ని బ్యాంకుల వారు స్టాండప్ ఇండియా పథకం కొత్త పరిశ్రమలు స్థాపించడానికి విరివిగా రుణాలు అందజేయాలని కోరారు. దానిలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు 45 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తామన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్మోహX రావు మాట్లాడుతూ గత ఏడాది కార్పొరేషX రుణాల మంజూరులో 53 శాతం లక్ష్యం సాధించామని, ఈ ఏడాది వంద శాతం సాధించడానికి కృషి చేద్దామన్నారు. సమావేశంలో నాబార్డు ఏజీఎం ప్రశాంX బాబు, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషX ఈడీ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, బ్యాంకు మేనేజర్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి

ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు



రోడ్డుపైకి చొచ్చుకొచ్చిన దుకాణాలను తొలగిస్తున్న పోలీసులు

శ్రీరంగరాజపురం: చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఆర్ పురం ఎస్ఐ వాసంతి హెచ్చరించారు. బుధవారం ఎస్ఆర్ పురం మండలంలోని కొత్తపల్లెమిట్ట సర్కిల్‌లో చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిని ఆక్రమించి నిర్మించుకున్న షాపులు, బంక్‌లు, ఇతర ఆక్రమణలను సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించారు. ఇకపై ఎక్కడబడితే అక్కడ షాపులు నిర్మిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఆటోలు, ఇతర వాహనాలు నిర్దేశిత స్థలాల్లోనే నిలపాలని చెప్పారు. అనంతరం గంగమ్మగుడి, పుల్లూరు క్రాస్‌లో రోడ్డుపైకి వచ్చిన దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది జనార్దX, గోపి, సీపీవోలు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ ఎంఆర్ టీకా తప్పని సరి



రికార్డులు పరిశీలిస్తున్న రమేష్‌బాబు

శ్రీరంగరాజపురం: ప్రతి చిన్నారికి ఎంఆర్ టీకా తప్పని సరిగా వేయించాలని జిల్లా టీబీ కంట్రోల్ అధికారి రమేష్‌బాబు అన్నారు. బుధవారం ఎస్ఆర్‌పురం మండలం ఆరిమాకులపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలకు టీకాలు వేశారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీబీ రోగుల వివరాలను సక్రమంగా నమోదు చేయని ఏఎXఎంపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి అనిల్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుబ్రహ్మణ్యం, యమున, ఏఎXఎంలు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

పుత్తూరు రూరల్: ఉపాధ్యాయ శిక్షణలో బోధన మెళకువలను నేర్చుకుని విద్యార్థులను తీర్చిదిద్దాలని కార్వేటినగరం డైట్ ప్రిన్సిపాల్ రంగారెడ్డి కోరారు. బుధవారం పుత్తూరు మండలంలోని పరమేశ్వర మంగళంలోని కేకేసీ బీఈడీ కళాశాలలో కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధి ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకుడు సాయిప్రకాష్ మాట్లాడుతూ అభినయ గేయాలు, ఆటలు, పాటలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను ఉపయోగించి బోధించాలని సూచించారు. సమావేశంలో కళాశాల చైర్మX కుప్పయ్యశెట్టి, వైస్ చైర్మX నరసింహరావు, కళాశాల సలహాదారు ఆర్ముగం, ప్రిన్సిపాల్ గిరిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రంగారెడ్డి

కొత్త సబ్‌స్టేషన్లకు స్థలాల పరిశీలన

బి.కొత్తకోట: తంబళ్లపల్లె నియోజకవర్గంలో మంజూరైన రెండు విద్యుత్‌ సబ్‌ స్టేషన్లకు స్థలాలను ట్రాన్స్‌కో అధికారులు బుధవారం పరిశీలించారు. మండలంలోని బడికాయలపల్లె, ములకల చెరువు మండలం దేవళచెరువులో ఒక్కొక్క సబ్‌స్టేషన్‌ భవనానికి రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. తిరుపతి ట్రాన్స్‌కో డీఈ కృష్ణమూర్తి, ఏడీఈలు రుగ్మాంధర బాబు, నాయుడు, ఏఈలు హరికుమార్, రెడ్డికుమార్ పాల్గొన్నారు.


స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో, ఏపీఎంలు

పెద్దమండ్యం: ఎంపీడీవోగా డి.యుగంధర్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. జడ్పీలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను ఇక్కడికి వచ్చానన్నారు. వెలుగు ఏపీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. తిరుపతి అర్బన్‌ పరిధిలో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. వెలుగు మండల సమాఖ్య కొత్త అధ్యక్షురాలుగా ఈశ్వరమ్మను సభ్యులు ఎన్నుకున్నారు.

నిమ్మనపల్లెకి గంగయ్య..

నిమ్మనపల్లె: మండల ఎంపీడీవోగా గంగయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన బి.కొత్తకోట ఈవోపీఆర్డీగా పని చేస్తూ పదోన్నతి పొందారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

వాల్మీకిపురం: భార్య ఆత్మహత్య కేసులో భర్తను అరెస్టు చేశామని ఎస్‌ఐ వెంకటేష్‌ తెలిపారు. పట్టణంలోని సీతారామ్ టాకీస్ ఏరియాలో నివాసమున్న కుప్పయ్య భార్య అరుణ ఉరివేసుకుని సోమవారం ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో అరుణ కుటుంబీకుల ఫిర్యాదు మేరకు ఆమె భర్త కుప్పయ్యపై ఆత్మహత్య ప్రేరేపిత నేరం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎక్సైజ్ ఎస్‌ఐగా చైతన్య



వాల్మీకిపురం: వాల్మీకిపురం ఎక్సైజ్ సర్కిల్ ఎస్‌ఐగా బి.చైతన్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. రాయచోటి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. నాటుసారా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చైతన్య చెప్పారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలు



బి.కొత్తకోట: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక జ్యోతి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలు మూడోరోజుకు చేరుకున్నాయి. జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి భవానీవెంకటేష్‌, చిన్న, అమర, నాగరాజు, నరసింహులు, వెంకటరమణ, శంకర, ఉత్తన్న, అంజప్ప పాల్గొన్నారు.

జాగ్రత్తతోనే అగ్ని ప్రమాదాల నివారణ



బి.కొత్తకోట: అప్రమత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ములకలచెరువు అగ్నిమాపక అధికారి రాజయ్య సూచించారు. అగ్నిప్రమాదాల నివారణపై స్థానిక బీసీ కాలనీ వాసులకు ఆయన బుధవారం అవగాహన కల్పించారు. పురుషోత్తంనాయుడు, రెడ్డిశేఖర్, గిరిజన ఐక్యవేదిక అధ్యక్షుడు రవీంద్ర పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణారోగ్యం

తంబళ్లపల్లె: తల్లి పాలతోనే బిడ్డలకు సంపూర్ణారోగ్యం ఎదుగుతారని అంగన్‌వాడీ ఇన్‌చార్జి సీడీపీవో శ్యాం సుగుణ కుమారి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం జూనియర్ కళాశాల విద్యార్థినులతో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని బిడ్డ ఎదుగుదల, సంపూర్ణారోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమాదేవి, సరస్వతి, అరుణ, చంద్రమ్మ పాల్గొన్నారు.




కురబలకోట సదస్సులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి - ములకలచెరువులో అవగాహనా ర్యాలీ

రామాపురంలో ర్యాలీ

ములకలచెరువు: రామాపురంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కమని నినాదాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చాందిబీ, అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

కురబలకోట: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి పేర్కొన్నారు. మండ లంలోని తెట్టు, కురబలకోట, ముదివేడు, మట్లివారిపల్లె క్లస్టర్లలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన అరగంటలోపు బిడ్డకు ముర్రిపాలను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. దీనివల్ల బిడ్డలలో వ్యాధినిరోధక శక్తి పెరిగి సంపూర్ణారోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. ఆరునెలల వరకు తల్లిపాలనే తాపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ మల్లమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు గిరిజ, సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ

గుర్రంకొండ: స్థానిక బజారువీధిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా జరిగింది. రెండు రోజులుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో సుబ్రహ్మణ్య, విఘ్నేశ్వర, నవగ్రహ, నాగబంధ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అమ్మవారికి కుంభాభిషేకం, ప్రత్యేక పూజలు, విశేష హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం చేశారు.


ప్రత్యేక అలంకారంలో అమ్మవారి విగ్రహం- ప్రత్యేక పూజలు

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు


పింగళి వెంకయ్యకి జేజేలు పలుకుతున్న జనవిజ్ఞాన వేదిక సభ్యులు

వాల్మీకిపురం: జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు వాల్మీకిపురంలో జన విజ్ఞాన వేదిక బుధవారం ఘనంగా నిర్వహించింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల జన విజ్ఞాన వేదిక కన్వీనర్ ప్రభుచరణ్, సభ్యులు మారేంద్ర, సంతోష్, ఫిర్దోస్, బాలరాజ, నగేష్‌, నరసింహులు పాల్గొన్నారు.


పెట్రోల్ పంపును తనిఖీ చేస్తున్న తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి

కొలతల్లో తేడా వస్తే కేసులే

మదనపల్లె రూరల్: కొలతల్లో తేడా వస్తే కేసులు నమోదు చేస్తామని వ్యాపారులకు తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ జీవీ సుబ్బారెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని రెండు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొలతలు ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలత పాత్రలు, బరువుతూచే యంత్రాలను ఏటా పరీక్షించి వాటికి ముద్రలు వేస్తామన్నారు. పెట్రోల్ బంకుల్లో పంపులను కూడా తనిఖీ చేసి వాటికి నెంబర్లను కేటాయిస్తామన్నారు. ఏప్రిల్ నుంచి జిల్లా వ్యాప్తంగా కొలతల్లో తేడా వచ్చిన వ్యాపారులపై కేసులు నమోదు చేసి రూ.9.50 లక్షల జరిమాన విధించామన్నారు. హోల్‌సేల్ వ్యాపారులు కూడా విధిగా తూకాలు సక్రమంగా వుండేలా యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఆస్తుల పంపకం కార్యక్రమ వివరాలు సిద్ధం చేయాలి


అధికారులకు సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి దేవకుమార్

మదనపల్లె రూరల్: ప్రతినెలా మొదటి శనివారం నిర్వహించే ఆస్తుల పంపకం కార్యక్రమం వివరాలను సిద్ధం చేయాలని అధికారులను మదనపల్లె నియోజకవర్గ ప్రత్యేకాధికారి దేవకుమార్ ఆదేశించారు. మదనపల్లె, రామసముద్రం, నిమ్మనపల్లె మండలాల అధికారులతో ఎంపీడీవో కార్యాలయంలో ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల వివరాలు సేకరించి ఆస్తుల పంపకం కార్యక్రమానికి తీసుకురావాలన్నారు. దీనిపై గురువారం మదనపల్లెలో జరిగే సమావేశానికి మూడు మండలాల అధికారులు హాజరుకావాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీపతి పాల్గొన్నారు.

వీఆర్వోల నిరసన.. స్తంభించిన పాలన


వీఆర్వోలు హాజరు కాకపోవడంతో బోసిపోయిన కార్యాలయం - వీఆర్వోల చాంబర్

పెద్దతిప్పసముద్రం: మండలంలో సామూహిక సెలవు ప్రకటించి వీఆర్వోలు విధులను బహిష్కరించి నిరసనను కొనసాగించడంతో రెండు రోజులుగా రెవెన్యూ కార్యకలాపాలు స్తంభించాయి. కార్పొరేషన్‌ రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు ఫారం-6, ఫారం-8 దరఖాస్తులు వంటివి పెండింగ్‌లో పడ్డాయి. వీఆర్వోలందరూ పట్టెంవాండ్లపల్లె వీఆర్వో షంషాద్‌వల్లిపై మఠం భూముల రైతులు ఓ పార్టీ నాయకులతో కార్యాలయానికి వచ్చి దౌర్జన్యం చేసినందుకు నిరసనగా నెల రోజుల నుంచి సామూహిక సెలవు పెట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. పులికల్లుకు కలెక్టర్ వచ్చిన సందర్భంగా మఠం భూములకు 1బి ఇవ్వడం సాధ్యం కాదని తేల్చారని సమస్య తీరిపోయినందున విధులకు హాజరుకావాలని వీఆర్వోలను తహసీల్దార్ హనుమంతు బుధవారం కోరారు. దీనిపై వీఆర్వోల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌ మాట్లాడుతూ భయానక మైన వాతావరణంలో భద్రత లేకుండా ఉద్యోగాలు చేయలేమని రెవెన్యూ అధికారులపై నిరాధార ఆరోపణలు చేసినందున తాము ఈ నిర్ణయం తీసుకున్నామని బాధిత వీఆర్వో షంషాద్‌వల్లికి న్యాయం జరిగే వరకు విధులకు హాజరుకాబోమన్నారు.

లైసెన్సులు లేకుండా వాహనాలు నడపొద్దు

ములకలచెరువు: లైసెన్సులు లేకుండా వాహనాలు నడపవద్దని ఎస్‌ఐ ఈశ్వరయ్య పేర్కొన్నారు. స్థానిక బ్లాసం డిగ్రీ కళాశాలలో బుధవారం రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులతో సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. సమావేశంలో బ్లాసం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో ఎస్‌ఐ ఈశ్వరయ్య

దళితులకు వరం 'భూముల కొనుగోలు'

ఏర్పేడు: ప్రభుత్వం భూమిని భూమిలేని ఎస్సీ, ఎస్టీలు కొనుగోలు చేసుకునేందుకు ప్రవేశపెట్టిన భూముల కొనుగోలు పథకం దళితులకు వరమని ఏర్పేడు తహసీల్దారు శేషగిరిరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏర్పేడు మండలంలో భూమి లేని ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా నంజ భూమి అయితే ఎకరా రూ.3 లక్షల వంతున 3 ఎకరాలు, పుంజ భూమి అయితే ఎకరా రూ.6 లక్షలు వంతున 2 ఎకరాలు కొనుగోలు చేసుకునే వీలు కల్పించిందన్నారు. ఇందుకు భూమిలేని ఎస్సీ, ఎస్టీల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని దళితులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

శ్రోత్రియభూముల్లో షికారీల గుడిసెలు


శ్రోత్రియభూముల్లో షికారీలు వేసిన గుడిసెలు

వరదయ్యపాళెం: మండలంలోని చిన్న పాండూరు సమీపంలో వున్న శ్రోత్రియ భూముల్లో షికారీలు అక్రమంగా గుడిసెలు వేస్తున్నారు. వారం రోజులుగా సమీప పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న వారు బుధవారం శ్రోత్రియభూముల్లో సుమారు 20కి పైగా గుడిసెలు వేశారు. దీంతో ఆ భూముల్లో కొంతకాలంగా సాగుచేస్తున్న రైతులకు, షికారీలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంటోంది. చిన్నపాండూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.1 నుంచి 82 వరకు సుమారు 1050 ఎకరాల మేరకు శ్రోత్రియభూములున్నాయి. ఈ భూములకు సంబంధించిన కేసు తిరుపతి ఆర్డీవో పరిధిలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ భూములకు సమీపంలోని భూములను ప్రభుత్వం హీరో మోటర్స్, అపోలో టైర్ల పరిశ్రమలకు కేటాయించడంతో సమీప భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ భూములపై కన్నేసిన అక్రమార్కులు షికారీల ద్వారా శ్రోత్రియభూముల్లో గుడిసెలు వేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపాండూరు, వీకేఆర్‌వైకాలనీ పరిసర ప్రాంతాల్లో తమ పూర్వీకులు నివాసాలుండేవారని, కాబట్టి తమకు ఇక్కడే సాగు, నివాసాలకు భూములను కేటాయించాలన్నదే షికారీల డిమాండ్. అయితే ఈ భూముల్లో తాము పదేళ్ల నుంచి సాగుచేస్తున్నామని, రాత్రికిరాత్రే తమ భూముల్లో షికారీలు గుడిసెలు వేయడం ఏమిటని స్థానిక రైతులు వాదిస్తున్నారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. తహసీల్దార్ శ్రీనివాసులను వివరణ కోరగా... గత వారం షికారీలు తిరుపతి సబ్‌కలెక్టర్‌ను కలిసి నివాస స్థలాల కోసం వినతి చేసుకున్నారన్నారు. స్పందించిన సబ్‌కలెక్టర్ మండల పరిధిలో ఖాళీగా వున్న ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలను కేటాయిస్తామని వారికి హామీ ఇచ్చారన్నారు. అయితే షికారీలు ఆర్డీవో కోర్టు పరిధిలో వివాదం నడుస్తున్న భూముల్లో గుడిసెలు వేస్తున్నారని, దీంతో తాము ఎలాంటి చర్యలూ తీసుకోలేకపోతున్నామని చెప్పారు.

వైభవంగా ద్రౌపదీ కల్యాణోత్సవం



శేషబియ్యం తీసుకొస్తున్న భక్తులు, విశేషాలంకారంలో స్వామి అమ్మవార్లు

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజస్వామి ఆలయంలో జరుగుతున్న తిరునాళ్లలో భాగంగా బుధవారం ద్రౌపదీ కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. చెన్నంపల్లె నుంచి పుట్టింటి పట్టుచీరతో అమ్మవారి విగ్రహాన్ని ఆలయానికి తెచ్చారు. స్వామి అమ్మవార్ల కల్యాణానికి గ్రామంలోని మహిళలు శేషబియ్యంను ఆలయానికి మేళతాళాల మధ్య ఊరేగింపుగా తెచ్చారు. అనంతరం స్వామి అమ్మవార్ల కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక చేనేత సంఘం సభ్యులు, ఆలయ నిర్వాహకులు భక్తులకు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఇంటి స్థలాల కోసం ధర్నా

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో ఉన్న గిరిజనులు తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు వైసీపీ, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ అధ్యక్షుడు గోపి యాదవ్, రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి రమణయ్య మాట్లాడుతూ... గ్రామంలోని 50 కుటుంబాల గిరిజనులు ఇంటి స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. గ్రామంలో గ్రామనత్తం కింద ఉన్న సర్వే నెం. 13లో 5.70 సెంట్లు భూమిని కొందరు ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ గ్రామనత్తం భూమిని గిరిజనులకు ఇంటి స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమేరకు తహసీల్దార్ జయచంద్రకు వినతి పత్రం అందించారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ వారికి ఇచ్చారు.ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, వైసీపీ నేత గురున్నాధం పాల్గొన్నారు.


వినతి పత్రం అందిస్తున్న నాయకులు

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

బుచ్చినాయుడుకండ్రిగ: తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని అగన్‌వాడీ కార్యకర్త యమున తెలిపారు. మండలంలోని నీర్పాకోట గిరిజన కాలనీలో బుధవారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బాలింతలు, గర్భిణులకు అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యమున మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఎంఆర్ వాక్సిన్‌ను 9 నెలలు నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి వేయించాలన్నారు. ఉపాధ్యాయుడు వాసుదేవరావు, ప్రజా ప్రగతి ట్రస్ట్ కార్యకర్త రాజారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తొట్టంబేడు: మండలంలోని తంగేళ్లపాళెం దళితవాడలో ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ప్రయోజనాలను ఆమె బాలింతలు, గర్భిణులకు వివరించారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్త పద్మమ్మ, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

● పోలీసుల అదుపులో లారీ డ్రైవర్, క్లీనర్

తొట్టంబేడు: మండలంలోని పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై లింగమనాయుడుపల్లె చెక్‌పోస్టు వద్ద బుధవారం రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. తొట్టంబేడు ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు... విశ్వసనీయ సమాచారం మేరకు శ్రీకాళహస్తి నుంచి నెల్లూరుకు రేషన్ బియ్యాన్ని తీసుకెళుతున్న లారీని లింగమనాయుడుపల్లె చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 230 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్ గజేంద్ర, క్లీనర్ బాషా అలియాస్ నిషాంత్‌ను అదుపులోకి తీసుకున్నారు.రేషన్ బియ్యాన్ని ఇన్ ఛార్జి తహసీల్దారు మధుసూదన్ ద్వారా సివిల్ సప్లై గోదాముకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.


పట్టుబడిన లారీ, నిందితుడితో పోలీసులు

ఎస్సీ హాస్టళ్లను
తనిఖీ చేసిన జేడీ

బుచ్చినాయుడుకండ్రిగ : స్థానిక ఎస్సీ బాలికల, బాలుర వసతి గృహాలను జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయకుమార్ మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. ఈ వసతిగృహాల్లో మెను అమలు తీరుపై వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తింటున్న భోజనాలను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి నూరు శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

ట్రాక్టర్ నుంచి పడి కూలీకి తీవ్రగాయాలు

ఏర్పేడు: ట్రాక్టరు నుంచి పడి కూలీకి తీవ్రగాయాలైన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని ఐఐటి ప్రహరీ నిర్మాణ పనులకు పైపులు, కమ్మీలను ఏర్పేడు నుంచి ట్రాక్టర్‌లో తీసుకొస్తున్నారు. అదే ట్రాక్టరులో ఐఐటీలో కూలీ పనుల కోసం వచ్చిన సుబ్రహ్మణ్యం (55) కూడా ఉన్నాడు. ఈ క్రమంలో ఏర్పేడు-వెంకటగిరి మార్గంలో రైల్వేట్రాక్ సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతలో దిగి ట్రాక్టర్ అదుపు తప్పడంతో సుబ్రహ్మణ్యం కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108లో తిరుపతి రుయాకు తరలించారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

తొట్టంబేడు: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని శ్రీకాళహస్తి రోటరీ క్లబ్ అధ్యక్షుడు పీఎం చంద్ర సూచించారు. బుధవారం ఆయన మండలంలోని గురుకులపాళెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ తరఫున నోటు పుస్తకాలను పంపిణీ చేశారు.అలాగే గ్రామంలోని వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శ్యాం, గణేష్,ఉష, పద్మ,మ్యాగీక్లారా, ప్రమీల, ఆదికేశవుల నాయుడు, సర్పంచ్ పార్వతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న చంద్ర

ట్రాక్టర్ బోల్తా : ఇద్దరు విద్యార్థులకు గాయాలు



ప్రమాదంలో గాయపడ్డ విద్యార్థులు

కేవీబీపురం: మండలంలోని పెరిందేశం సమీపంలో బుధవారం సాయంత్రం ట్రాక్టర్ బోల్తా పడటంతో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని రాగిగుంట ఉన్నత పాఠశాలలో దిగువపూడికి చెందిన గిరిధర్ (14) 8వ తరగతి, లోకేష్ (13) 7వ తరగతి చదువుతున్నారు. సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం వీరు బస్సు కోసం పాఠశాల వద్ద వేచివుండగా ఓ ట్రాక్టర్ దిగువపూడికి వెళుతుండగా ఆపి మరో ఇద్దరు విద్యార్థులతో కలిసి ఎక్కారు. పెరిందేశం గ్రామ సమీపంలో మలుపు వద్ద ట్రాక్టరు అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో తీవ్రంగా గాయపడ్డ గిరిధర్, లోకేష్‌ను స్థానికులు 108లో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై కేవీబీపురం పోలీసులకు ఎలాంటి సమా చారం అందలేదు.

విద్యార్థులకు నోటుపుస్తకాల వితరణ

కేవీబీపురం: మండలంలోని వగత్తూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీకాళహస్తికి చెందిన పిల్లారి ఫౌండేషన్ అధినేత దుర్గాప్రసాద్ బుధవారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌రెడ్డి, ఎస్ఎన్ కండ్రిగ సర్పంచ్ వెంకటేష్, ప్రధానోపాధ్యాయుడు సుందరం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

రూ.15లక్షలతో అభివృద్ధి పనులకు ప్రతిపాదన


పింఛన్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్

మదనపల్లెటౌన్: పట్టణంలోని 3వ వార్డులో రూ.15 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. వార్డు బాటలో భాగంగా అధికారులతో కలిసి ఆయన 3వ వార్డులో బుధవారం పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులతో పాటు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అక్కడ జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా క్రమం తప్పకుండా పింఛన్ల చెల్లించాలని సిబ్బందిని ఆదేశించారు.

భవన నిర్మాణ కార్మికుడిపై మందుబాబుల దాడి


గాయపడిన సుధాకర్

మదనపల్లె అర్బన్: పనులు ముగించుకుని ఇంటికి బయలుదేరిన ఓ వ్యక్తిపై అతిగా మద్యం సేవించిన కొందరు దాడి చేసి గాయపరిచారు. వలసపల్లెక్రాస్‌కు చెందిన సుధాకర్(30)భవన కార్మికుడు. కురబలకోట మండలం అంగళ్లులో పనులకు వెళ్లి రాత్రి 9 గంటల సమయంలో స్థానిక బస్టాప్‌నకు నడుచుకుని వస్తుండగా, అంగళ్లులోని ఓ మద్యం దుకాణం వద్ద కొందరు వ్యక్తులు అతిగా తాగి గొడవపడుతున్నారు. వారికి సర్ది చెప్పేందుకు వెళ్లిన సుధాకర్‌పై వారంతా బీర్ బాటిళ్లతో దాడిచేసి గాయపరిచారు. స్థానికులు అతన్ని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముదివేడు పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు.

ఆటో ఢీకొని యువకుడికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్: మదనపల్లె సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఆటో ఢీకొని యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. కురబలకోట మండలం తెట్టుకి చెందిన బాబు (35)కూలి. మంగళవారం రాత్రి ద్విచ క్రవాహనంపై వేంపల్లె గ్రామంలో వున్న బంధువుల ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యంలో మదనపల్లె సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అతన్ని 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	: గౌతమ్‌నంద
ఎంఎస్ఆర్	: నాకు నేనే
సిద్ధార్థ	: శమంతకమణి
మినీసిద్ధార్థ	: డాక్టర్ చక్రవర్తి
శ్రీకృష్ణ	: నిన్ను కోరి
సాయిచిత్ర	: గౌతమ్‌నంద
రవి	: డీజే దువ్వాడ జగన్నాథమ్
సునీల్	: ఫిదా


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

అంగన్‌వాడీ సెంటర్లను కుదించొద్దు

కార్యకర్తల ధర్నా

మదనపల్లె టౌన్: అంగన్‌వాడీ సెంటర్ల కుదింపు చర్యలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ 400 నుంచి 800 మంది జనాభా కలిగిన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రం, 150 నుంచి 400 జనాభా ఉన్న ప్రాంతాల్లో మినీ అంగన్‌వాడీ కేంద్రాలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అయితే పట్టణాల్లో ఉన్న 3126 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1026 కేంద్రాలకు కుదించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం దారుణమన్నారు. కేంద్రాలను కుదించడం ద్వారా ఆ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లకు అంగన్‌వాడీ సేవలను దూరం చేసేందుకు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. నేటికి సమాజంలో 70 శాతం మంది మహిళలు, 50 శాతం మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ జాబ్‌చార్ట్‌లో లేని బీఎల్వోలు, ఆన్‌లైన్, స్మార్ట్‌పల్స్‌సర్వే వంటి రకరకాల అదనపు బాధ్యతలు బలవంతంగా చేయించడం వల్లే ప్రీస్కూల్ దెబ్బతిన్నట్లు ఆరోపించారు.

లిఫ్ట్ మీదపడి నలుగురికి తీవ్రగాయాలు

మదనపల్లె అర్బన్: లిఫ్ట్ ఏర్పాటుచేస్తుండగా ఇనుప తాడు తెగి లిఫ్ట్ మీదపడటంతో మదనపల్లెలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కడప జిల్లా ప్రొద్దుటూరు సమీపంలోని చాగలమర్రి గ్రామానికి చెందిన షరీఫ్(20), మహబూబ్‌పీర్(25), కరీముల్లా (26), మహ్మద్‌రఫీ(35) ఓ భవనానికి లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు పదిరోజులు క్రితం మదనపల్లె వచ్చారు. మంగళవారం రాత్రి పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వారిని స్థానికులు 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడి వైద్యులు బాధితులకు మెరుగైన చికిత్స అందించారు. అయినా వీరి నలుగురి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ఏడు వారాలుగా ఉపాధి కూలీ అందలేదు


గడ్డపారలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుజన

మదనపల్లె రూరల్: పనులు చేసి ఏడు వారాలైనా కూలీ అందలేదని మండలంలోని ఉపాధి కూలీలు వాపోయారు. స్థానిక స్త్రీశక్తి భవనం వద్ద ఉపాధి హామీ పథకం కూలీలకు ప్రభుత్వం తరపున గడ్డపారలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుజనతో కూలీలు మాట్లాడుతూ బియ్యం తెచ్చుకోవడానికి కూడా అప్పు చేయాల్సి వాపోయారు. ఏపీవో మాధవి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని త్వరలో బిల్లులు వస్తాయన్నారు. ఎంపీపీ సుజన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో కూలీల బిల్లులు మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయమై జడ్పీ సమావేశంలో కూడా చర్చించామని, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం 598 మందికి గడ్డ పారలు, 415 మందికి ప్రథమ చికిత్స కిట్లు, 390 మందికి ప్లాస్టిక్ పట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.


మేనేజ్‌మెంటు రంగాలకే ఉజ్వల భవిష్యత్తు

కురబలకోట: మేనేజ్‌మెంటు రంగాలకే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని సీఈవో డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంబీఏ విద్యార్థులు వ్యాపార రంగాల్లో మెలుకువలు పాటించి రాణించాలన్నారు. ఎంసీఏ విద్యార్థులు సాఫ్ట్‌వేర్, ఐటీ డెవలమెంటులో ప్రోగ్రామర్లు, సిస్టం విశ్లేషకులు తదితర వాటిలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాణించాలన్నారు. కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఎన్నో అవకాశాలను కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, డీన్ డాక్టర్ రాంప్రసాద్‌రావు, విభాగాధిపతులు డాక్టర్ ప్రదీప్‌కుమార్, పావని తదితరులు పాల్గొన్నారు.


సభను ప్రారంభిస్తున్న దృశ్యం

కారు, ఆటో ఢీ... వృద్ధుడి మృతి

ఇద్దరికి గాయాలు


పుల్లారెడ్డి మృతదేహం. చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ రఫీ

వాల్మీకిపురం: కారు, ఆటో పరస్పరం ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన సంఘటన బుధవారం వాల్మీకిపురం మండలంలో జరిగింది. మాదవరం పల్లెకు చెందిన రామిరెడ్డి కుమారుడు పుల్లారెడ్డి(62) టమోటాలను కలకడ మార్కెట్‌కు అమ్ముకుని తిరిగి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని చాకిరేవుపల్లె వద్ద కారు ఆటోను ఢీకొంది. ఈప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న రైతు పుల్లారెడ్డి, ఆటో డ్రైవర్ రఫీ(32) తీవ్రంగా గాయపడగా సతీష్ స్వల్ప గాయాలపాలయ్యాడు. వారిని 108లో వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తిరుపతికి తరలిస్తుండగా కలికిరి వద్ద పుల్లారెడ్డిని మృతి చెందారు. రఫీని మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు తరలించారు.

నిర్లక్ష్యం వీడితే ప్రమాదాలు తగ్గుతాయి


సదస్సులో మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు

మదనపల్లెటౌన్: తరచూ జరుగుతున్న ప్రమాదాల్లో 80 శాతం మానవ తప్పిదాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులోనూ డ్రైవర్ల నిర్లక్ష్యమే ఎక్కువ శాతం ప్రమాదాలకు కారణ మని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో సిబ్బంది శిక్షణా కార్యాలయంలో బుధవారం ప్రమాద రహిత సంకల్ప సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు తగ్గాలంటే ముందుగా మార్పు రావాల్సింది డ్రైవర్లలోనే అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, డ్రైవింగ్ చేసే సమయంలో దృష్టిని రోడ్డుపై నిలపడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. విజిలెన్స్ ఎస్ఐ చలపతి మాట్లాడుతూ గడచిన రెండేళ్ల కాలంలో తాగి వాహనాలు నడుపుతూ తనిఖీలో పట్టుబడటంతో 240 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. డిప్యూటీ సీఎంఈ మాట్లాడుతూ ఏటా జరుగుతున్న ప్రమాదాల కారణంగా సంస్థ సుమారు రూ.80కోట్లు చెల్లించాల్సి వస్తున్నట్లు చెప్పారు. ప్రమాదాలు జరిగిన తర్వాత బాధపడటం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం డ్రైవర్లతో ప్రమాద రహిత సంకల్పం చేయించారు. డీఎం పెద్దన్నశెట్టి, అసిస్టెంట్ మేనేజర్ శివప్రసాద్, ధనలక్ష్మి, ఎం.ఎఫ్ నిరంజన్, చలపతి, సీఏ బాబు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఇంద్రసేనరాజుది ముమ్మాటికీ ఫోర్జరీ పట్టాయే


పత్రాలు చూపిస్తున్న శ్రీనివాసుల నాయుడు

మదనపల్లె టౌన్: స్థానిక అమ్మచెరువు మిట్ట సమీపంలో సర్వే నంబర్ 8/1లో మాజీ సైనికుడు ఇంద్రసేనరాజు పేరుతో ఉన్న పట్టా పక్కా ఫోర్జరీ అని మదనపల్లె డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ విభజనకు ముందు మదనపల్లె నియోజకవర్గంలో ఉన్న బి.కొత్తకోట గ్రామం తుమ్మనగుంటలో సర్వేనంబర్ 527/1, 527/2లో 2.32 ఎకరాలకు డీఫారం పట్టా నంబర్ 9941394తో మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే కొంత మంది రాజకీయ నాయకుల ప్రోద్భలంతో మదనపల్లె తహసీల్దార్ కార్యాలయంలో ఆ రికార్డును మాయం చేసి ఆస్థానంలో మాజీ సైనికుడు ఇంద్రసేనరాజుకు అమ్మచెరువు మిట్ట సమీపంలోని సర్వే నంబర్ 8/1లో 3.07 ఎకరాలకు పట్టా సృష్టించినట్లు ఆరోపించారు. అలాగే ఇంద్రసేనరాజు పేరున పట్టా ఉన్నట్లు ఆన్‌లైన్‌లో ఖాతా నంబర్ 337 సర్వేనంబర్ 8/1లో 2.61 ఎకరాలు, 2016 సెప్టెంబర్ 12వ తేదిన రాత్రి ఖాతా నంబర్ 10.29 గంటలకు, పెదబల్లి వెంకటరమణారెడ్డి పేరున ఒక ఎకరాను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన సమాచారం తమ వద్ద ఉందన్నారు. కొంత మంది రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని సృష్టించిన తప్పుడు పత్రాలేనన్నారు. మాజీ సైనికుని వద్ద నుంచి మాజీ ప్రజాప్రతినిధి కొనుగోలు చేశానని చెప్పడంలోనూ అర్థం లేదన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి 8/1లో ఆక్రమణలు తొలగించి 2సీ పట్టాలున్నా మాజీ సైనికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతాప్‌రెడ్డి, యూసఫ్‌అలీ పాల్గొన్నారు.

పాముకాటుతో మహిళ పరిస్థితి విషమం


చికిత్స పొందుతున్న లక్ష్మీదేవి

మదనపల్లె అర్బన్: పాముకాటుతో ఓ మహిళ పరిస్థితి విషమంగా మారింది. మదనపల్లె పట్టణ శివారులోని అనప గుట్టకు చెందిన మల్లికార్జున భార్య లక్ష్మీదేవి(25)కూలిపనులు చేస్తుండేది. ఈనేపథ్యంలో బుధవారం ఈమె తోటి కూలీలతో కలసి పుంగనూరులో కూలిపనులు చేసేందుకు వెళ్లింది. ఈక్రమంలో అక్కడ పొలంలో పనులు చేస్తుండగా ఓ పాము కాటు వేసింది. దీంతో లక్ష్మీదేవి తీవ్ర అస్వస్థతకు గురై పొలంలోనే పడిపోయింది. గమనించిన తోటి కూలీలు బాధితురాలిని హుటాహుటీన 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వైద్యం చేయించారు. పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు చెప్పారు.

దస్తగిరి సేవలు అభినందనీయం

శ్రీకాళహస్తి అర్బన్: శ్రీకాళహస్తి న్యాయస్థానంలో కార్యాలయ ఉద్యోగిగా దస్తగిరి అందించిన సేవలు అభినందనీయమని డీఎస్పీ వెంకటకిషోర్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన దస్తగిరిని బుధవారం పోలీసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు సీఐ చిన్నగోవిందు, ఎస్ఐ సంజీవకుమార్, దస్తగిరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దస్తగిరిని సన్మానిస్తున్న డీఎస్పీ

చెదలు పడుతున్నా... పట్టించుకోని అధికారులు

శ్రీకాళహస్తి: స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణంలో బ్రిటీష్‌వారి హయాంలో భవన నిర్మాణానికి ఉపయోగించిన ఎంతో విలువైన టేకు కలప అధికారుల నిర్లక్ష్యంతో చెదలుపట్టి శిథిలావస్థకు చేరుకుంటోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాత భవనాన్ని కూల్చివేయాల్సి రావడంతో దానికి వినియోగించిన కలపను తీసి కార్యాలయ ఆవరణంలో ఉంచారు. సుమారు రెండేళ్ల కిందట ఈ కలప ఇక్కడ పెట్టారు. ఆ తరువాత దీని గురించి అధికారులు పట్టించుకోలేదు. ఫలితంగా ఎంతో విలువైన కలప చెదలు పడుతోంది. దీనిని ఇలాగే వదిలేస్తే ఎందుకూ పనికిరాకుండా పోయే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి ఈ పురాతన కలపను భద్రపరచడం లేదా వేలం వేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కానీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



వృథాగా పడివున్న కలప

జేకేసీని సద్వినియోగం చేసుకోండి



శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న జవహర్ నాలెడ్జ్ సెంటర్‌ను విద్యార్థులు వినియోగించుకోవాలని ఆ విభాగం కో-ఆర్డినేటరు డాక్టర్ పంకజ కోరారు. బుధవారం ఈ కళాశాలలో జేకేసీలో చేరిన నూతన విద్యార్థులకు తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పంకజ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో మాత్రమే ఇలాంటి కోర్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ సెంటర్‌లోని విద్యార్థులకు భాషా నైపుణ్యాలతో పాటు ఉపాధి అవకాశాలు పొందడానికి అవసరమైన అంశాలను బోధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ వీరయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పంకజ

చిత్రలేఖనంలో వేదాంత్X ప్రతిభ



వేదాంత్X కు ప్రశంసాపత్రం అందిస్తున్న రోజా

శ్రీకాళహస్తి: చిత్రలేఖనంలో శ్రీకాళహస్తికి చెందిన కోలా వేదాంత్X కు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. పుత్తూరు వే ఫౌండేషన్X సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు కోలా ఆనంద్ కుమారుడు వేదాంత్X విశేష ప్రతిభ కనబరచాడు. దీంతో ఎమ్మెల్యే రోజా నుంచి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా వేదాంత్X ను స్థానిక యూరోకిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్వాహకుడు చంద్రశేఖర్, కె.మునిలక్ష్మి, ఉమాచంద్ర తదితరులు అభినందించారు.

ఉరుసులో ఆకతాయిల అత్యుత్సాహం తగదు : డీఎస్పీ

శ్రీకాళహస్తి అర్బన్: మత సామరస్యానికి ప్రతీకగా జరిగే ఉరుసు వేడుకల్లో ఎవరైనా ఆకతాయిలు అత్యుత్సాహం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటకిషోర్ హెచ్చరించారు. పట్టణంలోని దర్గామిట్ట ప్రాంతంలో ఉన్న హజరత్X జుంలేషా పీర్ దర్గాలో ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు ఉరుసు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా డీఎస్పీ బుధవారం దర్గా నిర్వాహకులతో బందోబస్తు ఏర్పాట్లపై చర్చించారు. ఉత్సవాల్లో ఎక్కడా భక్తులకు అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్టు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ పట్టణ సీఐ చిన్న గోవిందు, దర్గా నిర్వాహకులు సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్‌ఖాన్X , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



దర్గా నిర్వాహకులతో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటకిషోర్

నేడు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

శ్రీకాళహస్తి: పురపాలక బడుల్లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ గురువారం ఉదయం 9 గంటలకు పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నారు. ఈ మేరకు ఏపీటీఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జయరాం, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఈశ్వరరెడ్డి ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులందరూ ఈ ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

నేటి నుంచి నీలకంఠేశ్వరాలయ వార్షికోత్సవాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఊరందూరులోని అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు గురువారం నుంచి నిర్వహించనున్నట్టు ఈవో భ్రమరాంబ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణం, గ్రామోత్సవం నిర్వహిస్తారు.

సుబ్రహ్మణ్యంరెడ్డికి ఘన సన్మానం

శ్రీకాళహస్తి: రాష్ట్ర సెన్సార్ బోర్డు సభ్యుడిగా నియమించబడిన సుబ్రహ్మణ్యం రెడ్డిని బుధవారం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాండు, సుకుమార్, విజయమ్మ, శ్రీనివాసులు, నవీన్X , రాజా, తదితరులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యంను సన్మానిస్తున్న నేతలు

ముక్కంటి ఆలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు నమోదు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదో విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పరిశీలించారు. ఆలయ ఉద్యోగులు సమయపాలన పాటించేందుకు ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ప్రతి ఉద్యోగి రోజూ ఆలయ పరిపాలన భవనం వద్దకు వచ్చి బయోమెట్రిక్ యంత్రంలో హాజరు నమోదు చేసుకోవాలని ఆదేశించారు.



బయోమెట్రిక్ నమోదు పరిశీలిస్తున్న ఈవో

ఘన వ్యర్థాల కేంద్రాలతో గ్రామాల అభివృద్ధి



భూమిపూజలో పాల్గొన్న రమణప్రసాద్

శ్రీకాళహస్తి రూరల్: ఘన వ్యర్థ నిర్వహణ కేంద్రాలతో గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపడుతుందని ఎంపీడీవో రమణ ప్రసాద్ తెలిపారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో ఘనవ్యర్థ నిర్వహణ కేంద్రం నిర్మాణానికి బుధవారం ఆయన భూమిపూజ చేశారు.కార్యక్రమంలో సర్పంచ్X రామయ్య, ఏపీవో సుధాకర్, ఈసీ మునిరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దోబీఘాట్‌లోని సమస్యలు పరిష్కరించండి

శ్రీకాళహస్తి అర్బన్: దోబీఘాట్‌లో కలుషిత నీటితో చర్మవ్యాధులు ప్రబలుతున్నాయని స్థానిక ప్రాజెక్టువీధి దోబీఘాట్ కార్మికులు ఏపీ రజక సంఘాల ఐక్యవేదిక శ్రీకాళహస్తి అధ్యక్షుడు మునికృష్ణకు మొరపెట్టుకున్నారు. పట్టణంలోని ప్రాజెక్టువీధిలో బుధవారం దోబీ కార్మికుల అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను వివరించారు. సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మునికృష్ణ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల ఐక్యవేదిక నాయకులు ప్రేమ, రాజా, మురళి, మునస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల వితరణ



వాటర్‌బాటిళ్లను పంపిణీ చేస్తున్న పూర్వ విద్యార్థులు

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని తొండమనాడు జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు తాగునీటి బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 వేలు విలువ చేసే బాటిళ్ళను అందజేశామన్నారు. అనంతరం దాతలను ప్రధానోపాధ్యాయుడు చెంగల్‌రాజు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుధాకర్, చెంచు కృష్ణయ్య, రఘురామయ్య, నాగరాజు, సర్పంచ్X శ్యామల శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణంపై దాడి

● మహిళ అరెస్టు

శ్రీకాళహస్తి అర్బన్: ఓ బెల్టు దుకాణంపై దాడి చేసి 26 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, కోటా లక్ష్మమ్మ(45)ను పోలీసులు అరెస్టు చేశారు. సీఐ వేణుగోపాల్ కథనం మేరకు... శ్రీకాళహస్తి పట్టణ శివారులోని బంగారమ్మకాలనీలో పిచ్చాటూరు రహదారి పక్కన లక్ష్మమ్మ కూల్ డ్రింక్ షాపు నిర్వహిస్తోంది. ఆమె దుకాణంలో మద్యం సీసాలు నిల్వ ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి సిబ్బందితో దాడి చేసి మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అరెస్టు చేశారని సీఐ తెలిపారు.

ఎరువుల తయారీ కేంద్రానికి భూమిపూజ

వరదయ్యపాళెం : ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన వ్యర్థాల నుంచి ఎరువల తయారీ కేంద్ర నిర్మాణానికి ఎంపీపీ జీవమ్మ బుధవారం భూమిపూజ చేశారు. ఈ నిర్మాణాలకు ప్రభుత్వం రూ.4 లక్షలు మంజూరు చేసిందని ఎంపీపీ తెలిపారు. అలాగే శ్మశానం పరిసరాల్లో కంచె, షెడ్డులను నిర్మిచేందుకు మరో రూ.4 లక్షలు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైనట్లు ఉపాధి ఏపీవో భానుప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయచంద్రరెడ్డి, టీడీపీ నాయకులు సురేష్‌రెడ్డి, ఉపాధి ఏఈ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

'ఆస్తుల పంపిణీ'ని విజయవంతం చేయండి

బుచ్చినాయుడుకండ్రిగ:స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో ఈ నెల 5న చేపట్టనున్న ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో నరిసింహమూర్తి సిబ్బందికి సూచించారు. బుధవారం ఆయన కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ఏడు మండలాల ఆస్తుల పంపిణీని ఎమ్మెల్యే ఆదిత్య బీఎన్‌కండ్రిగలోనే చేపడతారని చెప్పారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రుణాలు, వ్యవసాయ పనిముట్లు, ఇతర పథకాలకు సంబంధించిన లబ్ధిదారులను ఈ కార్యక్రమానికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ విజయకుమారి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనావాసంలోకి కొండచిలువ

కేవీబీపురం: మండలంలోని కళత్తూరు దళితవాడలోకి ఓ కొండచిలువ వచ్చింది. గత కొద్ది రోజులుగా స్థానిక మునిశేఖర్ ఇంట్లోని కోడిపిల్లలు మాయమవుతుండడంతో సోమవారం వారు చుట్టుపక్కల పరిశీలించగా ఓ కొండచిలువ కనిపించింది. అయితే అది పొదల్లోకి వెళ్ళిపోవడంతో ఎంత వెదికినా కనిపించలేదు. తిరిగి బుధవారం ఉదయం కొండచిలువ కోడిపిల్లలు ఉన్న ప్రాంతానికి రావడంతో స్థానికులు గమనించి, దీనిని కొట్టి చంపారు.

దాడి కేసులో యువకుడి అరెస్టు

శ్రీకాళహస్తి అర్బన్: దాడి కేసులో చెంచయ్య (23)ని శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి కథనం మేరకు... పట్టణంలోని ద్వారకానగర్ ప్రాంతంలో ఆదివారం రాత్రి కుటుంబ విభేదాలతో చెంచయ్య తన తాత ఆర్ముగంరెడ్డిని కత్తితో గాయపరచి పరారయ్యాడు. గాయపడిన ఆర్ముగంరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్టాండులో ఉన్న చెంచయ్యను అదుపులోకి తీసుకున్నారు. అతడిని బుధవారం రిమాండుకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	ఫిదా
బలరాం	గౌతమ్‌నందా
శ్రీనివాస	నిన్ను కోరి
విజయలక్ష్మి	.వాసుకి
ఆర్.ఆర్	బాహుబలి-2
రామచంద్ర	దువ్వాడ జగన్నాధం

ఝరికోన నీటి సరఫరా పర్యవేక్షణకు కమిటీలు

కలకడ: ఝరికోన నీటి సరఫరా పర్యవేక్షణకు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఈ శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కలకడ, కలికిరి, కేవీపల్లె మండలాల సర్పంచులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఝరికోన నీటి సరఫరాకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కమిటీ సభ్యులు తాగునీటి సరఫరా బాధ్యతను పర్యవేక్షించి సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ తిరుపతినాయుడు, ఈవోపీఆర్ఆర్డీ నారాయణ, ఏఈలు ఇరగన్న, జయచంద్ర, శ్రీధర్, సర్పంచులు పాల్గొన్నారు.

చోరీ కేసులో మూడేళ్ల జైలు

పీలేరు: పట్టణంలోని ఇందిరానగర్‌లో తొమ్మిదేళ్ల క్రితం జరిగిన ఒక చోరీ కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్షను విధిస్తూ పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో తీర్పునిచ్చినట్లు అర్బన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆయన కథనం మేరకు... 2008 నవంబరు 12న పట్టణంలోని ఇందిరానగర్‌లో నివసిస్తున్న మేస్త్రి రవికిరణ్ ఇంట్లో జరిగిన చోరీకి సంబంధించి నిందితుడు అనంతపురం జిల్లా ధర్మవరానికి చెందిన కె.దుర్గాప్రసాద్ (42)ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామన్నారు. పీలేరులోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణానంతరం నిందితుడిపై నేరం రుజువు కావడంతో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు బుధవారం తీర్పునిస్తూ ముద్దాయికి మూ డేళ్ల జైలు శిక్ష, రూ.3,500 జరిమానా విధించినట్లు వివరించారు. అప్పటి ఎస్ఐ నరసింహులు కేసు దర్యాప్తు నిర్వహించగా, ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రామకృష్ణ వాదించారు.

ఉద్యాన పంటలపై రైతులు మొగ్గుచూపాలి

కలెక్టర్ ప్రద్యుమ్న

కేవీపల్లె: ప్రతిఏటా వేరుశనగ పంటలు వేసి నష్టపోవడం కంటే ఉద్యానపంటలపై రైతులు మొగ్గుచూపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రద్యుమ్న అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గ్యారంపల్లె సమీపంలో వేరుశనగపంటను పరిశీలించారు. ఈసందర్భంగా రెయిన్‌గన్ల పనితీరుపై ఆరాతీశారు. ఇక్కడ రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు సకాలంలో అందాయా, నవధాన్యాలు పంపిణీ చేశారా అని రైతులను అడిగితెలుసుకున్నారు. జిప్సం, బోరాన్ సరఫరా చేస్తున్నామని రైతులకు నిత్యం అందుబాటులో వుండి సలహాలు, సూచనలిస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అయితే వేరుశనగపంట వేయడం ప్రతిసంవత్సరం రైతులు ఇబ్బందులకు గురికావడం చూస్తుంటే అధికారులకు ముందుచూపులేకపోవడమేనని కలెక్టర్ అన్నారు. రైతులకు వేరుశనగపై మక్కువవుంటే ఉద్యానపంటల్లోనే వేరుశనగ పంట సాగుచేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఖరీఫ్‌లోనే గాకుండా రబీలోనూ పంటల సాగు ఉధృతం చేసేలా చూడాలన్నారు. ముఖ్యంగా రైతులు రెండు, మూడు కుంటలభూమి వృధా అవుతుందని పంటసంజీవిని కుంటల ఏర్పాటు చేసుకోవడంలేదని, దీంతో పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదముందని తెలియజేశారు. ఇద్దరు ముగ్గురు రైతులకు కలిపి బోర్లు మంజూరు చేయాలన్న గ్రామస్థుల ప్రతిపాదనను కలెక్టర్ సాధ్యంకాదన్నారు. జలవనరులను పెంపొందించుకునేందుకు చిన్నరైతులు ఫారంఫాండ్‌ల ఏర్పాటు తప్పనిసరి అన్నారు. ఉద్యానపంటలకు సంబంధించి హెక్టారుకు ఎంతమొత్తం ఇస్తున్నారని హార్టికల్చర్ ఏడీఏ సుభాషిణిని ప్రశ్నించారు. హెక్టారుకు మ్యాంగో ప్లాంటేషన్‌కు రూ.8వేలు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం 560 ఎకరాల్లో ప్లాంటేషన్ చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తినాని, పీలేరు ఏడీఏ రేణుకాదేవి, ఏవో శ్రావణి, సర్పంచ్ వెంకట్రమణారెడ్డి, కార్యదర్శి దేవేంద్ర పాల్గొన్నారు.





కేవీపల్లె మండలం గ్యారంపల్లె వద్ద రైతులతో మాట్లాడుతన్న కలెక్టర్ ప్రద్యుమ్న, పీలేరు మండలం ముడుపులవేములలో ఫారంపాండ్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం



కొత్తపల్లె వద్ద బోరును ప్రారంభిస్తున్న ఇక్బాల్

కలికిరి: తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పీలేరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇక్బాల్ అన్నారు. మండలంలోని అద్దవారిపల్లె పంచాయతీ కొత్తపల్లెకు సమీపంలో రూ.1.30లక్షల జడ్పీ నిధులతో బోరు వేయడాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగునీటికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తూ సమస్య ఎక్కువుగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తుందన్నారు. టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రిజ్వానుల్లా, మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, మండల కార్యదర్శి మల్లికార్జున, పాలగంగయ్య పాల్గొన్నారు.

మామిడి సాగుతో స్థిర ఆదాయం



మామిడి మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో వసుంధర

పీలేరు/భాకరాపేట: మామిడి సాగుతో రైతులు స్థిర ఆదాయాన్ని పొందవచ్చని ఎంపీడీవో వసుంధర అన్నారు. బుధవారం పీలేరులో ఉపాధిహామీ పథకం వెలుగు ఆధ్వర్యంలో మంజూరైన మామిడి మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మామిడి సాగును సమర్థవంతంగా చేయాలని, మూడు సంవత్సరాలు ఈ సాగు ఖర్చులను ఉపాధిలో మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు తిరుమల మధుసూదన్, జవహర్‌బాషా, ఏపీవో ధనయ్య, సీనియర్ అసిస్టెంట్ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు మండలం దిగవూరు పంచాయతీ భాకరాపేట-మంగళంపేట రహదారి మార్గంలో వనం-మనం కార్యక్రమాన్ని పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్ ప్రారంభించి మొక్కలు నాటారు. ఎస్ఐ శ్రీనివాసులు, ఏపీవో బాల, ఏపీఎం రాధమ్మ, సీసీ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనాగులు పాల్గొన్నారు.

వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాలి



ఉద్యాన శాఖాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

కల్లూరు: ఆధునిక రీతిలో సాగు చేపట్టి వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాలని కలెక్టర్ ప్రద్యుమ్న రైతులకు సూచించారు. బుధవారం పులిచెర్ల మండలం జ్యోతినగర్‌లో రైతు వీరాస్వామిరెడ్డి ఆధునిక రీతిలో సాగు చేసిన దానిమ్మపంటను పరిశీలించారు. దానిమ్మ సాగు విధానం, మొక్కల కొనుగోలు, బిందు సేద్యం, సాగు ఖర్చు, ఉద్యానవనశాఖ అందిస్తున్న రాయితీల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలో ఉద్యాన పంటల సాగు తీరుపై కలెక్టర్ ఉద్యానశాఖ ఏడీ సుభాషిణి, హెచ్‌వో శివ కుమారితో చర్చించారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, పింఛన్లు మంజూరు చేయాలని గ్రామస్తులు విన్నవించగా కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో సౌభాగ్యంను ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి చేకూరి, డీటీ రహంతుల్లా, ఈవోపీఆర్ ఆర్డీ రాజేశ్వరి, ఏవో హరిప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ స్వరూపరాణి, ట్రాన్స్‌కో ఏఈ కమలగణేష్, ఉపాధి ఏపీవో సుజాత, ఈసీ రెడ్డప్ప, టీడీపీ నాయకుడు ఎస్.వెంకటమునినాయుడు, రైతులు పాల్గొన్నారు.

మండల ఆదాయ వనరులు పెంచేందుకు కృషి చేయండి



మొక్కలు నాటుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

కలకడ: మండల ఆదాయ వనరులు పెంచేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న అన్నారు. బుధవారం ఆయన కలకడ మండల పరిషత్ కార్యాలయంలో కలకడ, కలికిరి, కేవీపల్లె మండలాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలాల వారీగా నీరు-ప్రగతి, పంటసంజీవిని, చెక్‌డ్యాంల నిర్మాణం తదితరాలను సమీక్షించారు. నీరు-ప్రగతి, పంటసంజీవిని, ఉద్యాన పంటల పెంపకం, మరుగుదొడ్ల నిర్మాణం, చెత్తరహిత పంచాయతీలు, సిమెంటు రోడ్లు, మొక్కల పెంపకం, గృహ నిర్మాణం, ఏపీఎంఐటీ, ఆర్థిక చేయూత పథకాలు తదితర లక్ష్యాల సాధనలో ముందుండాలన్నారు. అంతకు మునుపు ఆయన మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లె వద్ద కందిపంటను పరిశీలించారు. దాదాపు 25ఎకరాల్లో పంటలు వేయడం చూసి వేరుశనగ కాకుండా కంది ఎందుకు సాగు చేశారని ప్రశ్నించారు. వర్షాలు సక్రమంగా కురవవనే ఉద్దేశంతో కంది సాగు చేశానని రైతులు సమాధానం ఇచ్చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, తహసీల్దార్లు రాము, నిర్మలాదేవి, మహేశ్వరి, ఎంపీడీవోలు ధనలక్ష్మి, ఇందిర, రామచంద్ర, డీఈ శ్రీనివాసులు, ఏడీఏ రేణుకాదేవి, సీడీపీవో దేవకుమారి, ఉద్యానవన అధికారి నవీన్,ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనే ధ్యేయంగా పనిచేయండి

మైక్రో ఇరిగేషన్‌శాఖ పీడీ విద్యాశంకర్



మాట్లాడుతున్న పీడీ విద్యాశంకర్

పీలేరు: మైక్రో ఇరిగేషన్, ఉద్యాన పంటల లక్ష్యాల సాధనే సిబ్బంది ధ్యేయం కావాలని ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాశంకర్ అన్నారు. బుధవారం స్థానిక సీఎల్ఆర్‌సీ భవనంలో పీలేరు, పుంగనూరు, చంద్రగిరి డివిజన్ల మైక్రో ఇరిగేషన్, ఉద్యానశాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జిల్లాలో మైక్రో ఇరిగేషన్ కింద 1.20లక్షల హెక్టార్లు, ఉద్యానశాఖ పరిధిలో 40వేల హెక్టార్ల పంటల సాగును లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటల అభివృద్ధికి జిల్లాలో 120 బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఒక్కో బృందం ప్రతి రోజూ 50మంది రైతులకు అవగాహన కల్పించి ఉద్యానపంటల సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పడమటి మండలాల్లో మామిడి సాగు అధికంగా ఉన్న నేపథ్యంలో రైతులు మైక్రో ఇరిగేషన్, ఉద్యాన పథకాలను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత ఏడాది వేరుశనగ రైతులకు మినీ స్ప్రింక్లర్లను అందజేయడం జరిగిందని, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వీటి వినియోగంతో పంట రక్షణకు రైతుల్ని చైతన్యవంతుల్ని చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ కిరణ్‌కుమార్, ఉద్యానశాఖ ఏడీ సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

జడ్పీటీసీ తిరుపతినాయుడిని పరామర్శించిన నాని

కలకడ: జడ్పీటీసీ తిరుపతినాయుడిని టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని పరామర్శించారు. జడ్పీటీసీ అనారోగ్యంతో ఇటీవల బెంగళూరులో వైద్యసేవలు పొంది స్వగ్రామమైన కోసూరివాండ్లపల్లెలో ఉంటున్నారు. బుధవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు నాని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఇక్బాల్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అహ్మద్‌ఖాన్, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిపట్ల వెంకటరమణనాయుడు, సర్పంచు లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీలు ఈశ్వరయ్య, రెడ్డమ్మ, నాయకులు శేఖర్‌నాయుడు, శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతినాయుడును పరామర్శిస్తున్న నాని

డిగ్రీ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్‌పై సదస్సు

నగరి: నగరి డిగ్రీ కళాశాలలో బుధవారం కామర్స్ కోర్సులకు సంబంధించి కెరీర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్రనాయుడు మాట్లాడుతూ విదేశాలు పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి పెట్టుతుండడం వలన మన దేశంలో అందరి దృష్టి ప్రధానంగా కామర్స్ విద్యపై దృష్టి మళ్లిందన్నారు. కంపెనీ సెక్రటరీ కోర్సుకు సంబంధించి వివరాలను వివరించారు. కెరీర్ కోర్సులపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ కార్యదర్శి రజనీష్, సమన్వయకర్త వాసవి, మనోహర్, సుకుమార్‌రెడ్డి, దేవకి, తిరుమలయ్య, గంగయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

7న అప్పలాయగుంట ఆలయం మూసివేత

వడమాలపేట: చంద్రగ్రహణం సందర్భంగా ఈ నెల 7వ తేదీ సోమవారం అప్పలాయ గుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయాధికారి శ్రీనివాసులరాజు తెలిపారు. చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆలయాన్ని మూసివేస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే సోమవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా నిర్వహించే శ్రీవారి కల్యాణోత్సవాన్ని కూడా రద్దు చేసినట్టు ఆయన తెలిపారు. మంగళవారం వేకువ జామున 4.30 గంటలకు ఆలయాన్ని శుద్ధి చేసి సంప్రోక్షణ నిర్వహించి యథావిధిగా సుప్రభాతసేవ అనంతరం శ్రీవారి సర్వదర్శనం ప్రారంభమవుతుందని తెలిపారు.

అలరించిన అర్జున తపస్సు



పట్టణంలో విహరిస్తున్న ద్రౌపది దేవి

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలో ద్రౌపది సమేత ధర్మరాజు స్వామి ఆలయ తిరునాళ్లలో భాగంగా బుధవారం అర్జున తపస్సు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. అనంతరం ఆలయ ప్రాంగణంలో అర్జునుడి తపస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను వివిధ పుష్పాలతో అలంకరించి పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమాలకు రెడ్డి కులస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ఫిజియో థెరపీతో సత్ఫలితాలు



ఫిజియోథెరపీ చేయిస్తున్న హేమలత

నాగలాపురం: ఫిజియోథెరపీతో వికలాంగులకు ఫలితం కనబడుతోందని ఎంఈవో బాబయ్య అన్నారు. బుధవారం ఎమ్మార్సీ ఆవరణలో ఫిజియో థెరపిస్టు హేమలత ఆధ్వర్యంలో పిల్లలకు వ్యాయామం చేయించారు. శస్త్రచికిత్స అవసరమైన పిల్లలను తిరుపతి బర్డ్ ఆస్పత్రికి తరలించి ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. అలాగే నడవలేని దివ్యాంగ పిల్లలకు ఎస్కార్ట్ అలవెన్స్ కింద నెలకు రూ.300 చెల్లించడంతోపాటు ఉపకారవేతనాన్ని అందిస్తామన్నారు. బుధవారం నిర్వహించిన శిబిరంలో 30 మందికి ఫిజియోథెరపీ చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ సూర్యకుమారి, జయపాల్ పాల్గొన్నారు.

'సగం ధరకే కుచ్చుటోపి'పై ఆగని ఫిర్యాదులు



దుకాణం వద్ద గుమిగూడిన బాధితులు

సత్యవేడు: పట్టణంలోని సాయిరాం ట్రేడర్స్ యజమాని రాజన్ సగం ధరకే గృహోపకణాలు ఇస్తామంటు నగదు వసూలు చేసి ఉడాయించిన విషయం విదితమే. సత్యవేడు పట్టణంలో మంగళవారం వెలుగుచూసిన ఈ సంఘటనపై నగదు కట్టిన బాధితుల నుంచి బుధవారం కుడా పోలీసులకు పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. మండల పరిధిలోనే వారేకాకుండా సమీపంలోని తమిళనాడు ప్రాంతానికి చెందిన మాదరపాకం, మానెల్లూరు, ఊత్తుకోటలనుంచి కుడా నగదు చెల్లించారు. బాధితులు ఒక్కొక్కరుగా ఫిర్యాదు చేస్తుండడంతో వందల సంఖ్యలో మోసపోయినట్లు తెలుస్తుంది.

దర్యాప్తుపై పలు అనుమానాలు!

సాయిరాం ట్రేడర్స్‌లో నగదు చెల్లించి మొసపోయిన బాధితులు పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సహజంగా దుకాణం వద్ద ఏలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా ఆ దుకాణం అద్దెకు ఇచ్చిన భవన యజమానిని విచారించడం జరుగుతుంది. అయితే పోలీసులు అలాంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోలేదని బాధితులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా భవన యజమాని వారికి ఏ విధంగా దుకాణం అద్దెకు ఇచ్చాడు... దుకాణం నిర్వాహకుడు స్థానికేతరుడు అయినప్పటికి అతనికి ఎలాంటి ఆధారాలతో భవనం అద్దెకిచ్చాడో తేల్చాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదని వాపోతున్నారు. సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా పోలీసులు ఇప్పటి వరకు దుకాణం తెరిచే ప్రయత్నం చేయకపోవడంపై కుడా కొంత అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దుకాణం తెరిచి అందులో ఉన్న వస్తువులను స్వాధీనం చేసుకుని వాటి విలువను కూడా అంచనా వేయలేదంటున్నారు. దుకాణంలో విధులు నిర్వహించింది స్థానికులేనని ఇప్పటి వరకు వారి వద్ద కూడా విచారణ జరపలేదంటున్నారు. దీనిపై సీఐ నరసింహులును వివరణ కోరగా ఎస్ఐ స్థాయి అధికారిని విచారణ అధికారిగా నియమించి త్వరితగతిన బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు.

పనులు నాణ్యంగా చేపట్టండి: రోజా



నగరి: మున్సిపాలిటీలో పూర్తి నాణ్యతతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే రోజా కోరారు. బుధవారం నగరి మున్సిపాలిటీలోని 10వ వార్డు భీమానగర్, బీటీఎం వీధుల్లో రూ.6 లక్షలతో సిమెంటు రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ శాంతి, ఏఈ నిరంజన్ రెడ్డి, రమేష్, మోహన్ రాజు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు భూమి పూజలో రోజా, శాంతి తదితరులు

టీడీపీ హయాంలోనే సంక్షేమ పథకాలు

నింద్ర: టీడీపీ హయాంలోనే పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదేనని జడ్పీటీసీ మాలతిరఘు అన్నారు. బుధవారం మండలంలోని కొప్పేడు, ఓరూరుపేట పంచాయతీల్లో సర్పంచ్‌లు అనిల్, శరత్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛమైన తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి కోసం సిమెంటు రోడ్లు, పక్కా గృహాలు, ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఆర్‌వో ప్లాంట్లు ఏర్పాటు చేసిందన్నారు. చిత్తూరు ఎంపీ శివప్రసాద్ నిధులతో ఆర్‌వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మిగిలిన పంచాయతీల్లో కూడా ఆర్‌వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహప్రసాద్, ఎంపీటీసీ సభ్యుర్యాలు కవిత, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు తంగరాజ్, గజేంద్ర, గురుప్రసాద్, లోకేష్, గిరి, ఆర్‌డబ్ల్యూ ఏఈ హేమాద్రి, డీలర్ వెంకట్, కార్యదర్శి శాంతి పాల్గొన్నారు.



ఓరూరుపేటలో ఆర్‌వో ప్లాంటును ప్రారంభిస్తున్న సర్పంచ్ శరత్ బాబు

యథేచ్ఛగా తరలుతున్న ఇసుక

పిచ్చాటూరు: మండలంలోని బంగాళ పంచాయతీ పరిధిలోని అరుణానది పరివాహక ప్రాంతంలోని ఏటిలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తమిళనాడుకు ఇసుకను తరలిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. ఇసుక తరలింపుపై ప్రశ్నించిన గ్రామస్తులకు మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సిమెంటు రోడ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ అధికారుల అనుమతితో తీసుకెళుతున్నామని చెబుతున్నారు. సర్పంచ్ కూడా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నట్టు విమర్శలున్నాయి. మితిమీరి ఇసుకను తరలిస్తుండడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్లు రావడం లేదని రైతలు వాపోతున్నారు. ప్రభుత్వం అక్రమ ఇసుక తరలింపుపై కఠినంగా వ్యవహరిస్తున్నా స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో ఆంతర్యమేమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. అడ్డుకోకపోతే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.



బంగాళ వద్ద అరుణానదిలో ఇష్టారాజ్యంగా తోడేసిన ఇసుక

రిలే నిరాహారదీక్షకు సీపీఎం మద్దతు



దీక్షలో సీపీఎం నాయకులు

నింద్ర: కొప్పేడు దళితవాడ ప్రజలు చేపట్టిన రిలే దీక్షకు బుధవారం సీపీఎం జిల్లా నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కందారపు మురళి, కుమార్‌రెడ్డి, నాగరాజు, యాదిగిరి మాట్లాడుతూ కొప్పేడు దళితవాడ వాసులు సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేపట్టి 65వ రోజులైనప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. కాలుష్యాలతో బాధపడుతున్నా పట్టించుకోకపోవడం, నిర్మాణంలో ఉన్న పవర్‌ప్లాంటును నిలుపుదల చేయకపోవడంపై సీపీఎం అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యుడు మధు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో మున్సిపాలిటీకి ట్రాక్టరు, ట్యాంకరు

నగరి: నగరి ప్రజల దాహార్తి తీర్చడానికి చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మున్సిపాలిటీకి ట్రాక్టరు, ట్యాంకరు కొనుగోలుకు రూ.6 లక్షల 65 వేల నిధులను కేటాయించారు. నగరిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడం, రంగునీటితో భూగర్భ జలాలన్నీ కలుషితమై తాగునీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే. ఈ సమస్యపై నగరిలోని టీడీపీ నాయకులు ఆనం శ్రీహరి, దూర్వాసులు నాయుడు, రామానుజం చలపతి బుధవారం తిరుపతిలో ఎంపీ శివప్రసాద్‌ను కలసి ఇక్కడి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై ఆయన వెంటనే స్పందించి ఎంపీ నిధులు రూ.6 లక్షల 65 వేలు కేటాయిస్తూ కలెక్టర్‌కు అధికారికంగా లేఖ ఇచ్చారు. దీంతో పాటు మున్సిపాలిటీలోని 1వ వార్డు ఆది ఆంధ్రవాడకు తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని ఎంపీ హామీ ఇచ్చారని తెలిపారు.

సూక్ష్మ పోషకాల పంపిణీ

పిచ్చాటూరు: మండలంలోని వేలూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని సత్యవేడు ఏడీ మల్లికార్జునమ్మ ప్రారంభించారు. రైతులకు సేంద్రియ వ్యవసాయంపై సూచనలు, సలహాలు అందించారు. అనంతరం రాయితీపై జింక్ సల్ఫేట్‌ను అందించారు. కార్యక్రమంలో ఏవో కోదండయ్య, ఏఈవోలు ప్రశాంత్ పాల్గొన్నారు.

అంగన్ వాడీ కార్యకర్తల నిరసన

నగరి: నగరి మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్ వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు అంగన్ వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమిళనాడు తరహాలో ఎక్కువ జీతాలు ఇవ్వాలని డిమాండు చేశారు. రాష్ట్రంలో అంగన్ వాడీ కేంద్రాలను ప్రైవేటు వ్యక్తులకు దత్తత ఇవ్వడం భావ్యం కాదని, ఆ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు.

ఎమ్మార్ టీకా కార్యక్రమం పరిశీలన

సోమల: చిన్నారుల్లో మీజిల్స్, రుబెల్లా వ్యాధులను నివారించేందుకు వైద్యఆరోగ్యశాఖ చేపట్టిన ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని కందూరు వైద్యాధికారి భాస్కరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. గంగిరెడ్డిపురం, తమ్మినాయనిపల్లె, వీడదలవారిపల్లె పాఠశాలల్లో ఎమ్మార్ టీకాలు వేస్తున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట పీహెచ్‌సీ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీ శ్రీనివాసులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

6న హౌసింగ్ దరఖాస్తు మేళా



ఇళ్ల నిర్మాణాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పుంగనూరు: ఈనెల 6న హౌసింగ్ దరఖాస్తు మేళా నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెఎల్. వర్మ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో స్థానికంగా నివాసం ఉండి ఇళ్లలేని నిరుపేదలు ఆధార్, రేషన్‌కార్డు, రెండు ఫొటోలతో ఆదివారం నిర్వహించే గృహమేళా కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. 2017-18 ఏడాదికి ప్రభుత్వం 1246 గృహాలు, 2018-19 ఏడాదికి 1235 గృహాలు, 2019-20 ఏడాదికి 1266 గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. 300 చదరపు అడుగుల్లో ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు రూ. 10వేలు, 365 చదరపు అడుగులు నిర్మాణాలు చేపట్టే వారు రూ.50వేలు, 430 చదరపు అడుగుల్లో నిర్మాణాలు చేపట్టేవారు రూ.లక్ష ప్రభుత్వానికి డిపాజిట్ చేయాల్సివుందన్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాలు లేని వారి ఇళ్ల నిర్మాణాల కోసం నక్కబండ సమీపంలో 12 ఎకరాలు గుర్తించినట్లు తహసీల్దార్ మునిరాజ తెలిపారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆవుల అమరేంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న గృహనిర్మాణ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో కౌన్సిలర్లు మనోహర్, ఇబ్రహీం, రెడ్డిశేఖర్, నయాజ్, ఆసిఫ్, ఆర్‌బిలు రెడ్డెప్ప, రామ్‌ప్రసాద్, వీర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మహిళా సంఘ సభ్యులు

సదుం: ఓ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వెలుగు స్వయం సహాయక సంఘ మహిళలు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. సదుం ఎరుకలపురానికి చెందిన జయంతయ్య, ఉషా దంపతులు కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు. అనారోగ్యంతో ఇటీవల జయంతయ్య మృతిచెందాడు. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో పెళ్లీడుకు వచ్చిన కుమార్తె దీప వివాహం కోసం ఉషా పడుతున్న కష్టాన్ని గుర్తించి స్పందించిన సదుం-1 గ్రామసమాఖ్య పరిధిలోని మహిళలు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వెలుగు సంఘమిత్ర శారద, సీసీ.రమణారెడ్డి, గ్రామసమాఖ్య ప్రతినిధులు గంగలక్ష్మి, అనురాధ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఇన్‌చార్జి సీఈవో రవికుమార్‌నాయుడు

రామసముద్రం: చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని ఇన్‌చార్జి సీఈవో రవికుమార్‌నాయుడు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కురిజల రోడ్డు మార్గంలో నిర్మిస్తున్న డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10 తేదీ లోపు నిర్మాణాల్లో ఉన్న డంపింగ్ యార్డులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15న తిరుపతి జరిగే స్వాతంత్ర వేడుకలు పూర్తి కాగానే సీఎం చంద్రబాబు నాయుడు డంపింగ్‌యార్డులను ప్రారంభించడం జరుగుతుందని, అదే సమయంలో ప్రతిగ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డులను ప్రారంభించాలన్నారు. అక్టోబర్ 2లోపు అన్ని గ్రామాల్లో డంపింగ్‌యార్డులు ఏర్పాటు చేయడానికి అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సిద్దయ్య, ఏఈ మిథున్ చక్రవర్తి, ఏపీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు ప్రత్యేక పూజలు



గంగమ్మ దర్శనానికి వెళుతున్న మంత్రి భార్య రేణుకారెడ్డి

రామసముద్రం: మండలంలోని చొక్కాండ్లపల్లె పంచాయతీ పురాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన బోయకొండ గంగమ్మ ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా పురోహితులు అమ్మవారికి నేత్రఉమేళనం, ప్రాణప్రతిష్ఠ, నిత్యపూజ, నిరీక్షణం, కుంభప్రదన్యసం, పంచాభిషేకం, కళాహోమం, పూర్ణాహుతి, ప్రత్యేకాలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అమ్మవారి పూజలకు పరిశ్రమశాఖ మంత్రి అమరనాథరెడ్డి భార్య రేణుకారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేశ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్, టీడీపీ యువనేత బొడిపాటి శ్రీనివాస్, బైరెడ్డిపల్లె జడ్పీటీసీ రాధమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్‌డీపీఐ నాయకులు

పుంగనూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని ఎస్‌డీపీఐ పట్టణ కార్యదర్శి అతిక్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పోలీసు వీధిలో ఉద్యమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలైన దళితులు, మైనారిటీలపై దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. నల్లధనాన్ని బయట తీసుకువస్తామని ఉన్న డబ్బును రద్దు చేసిన అంశాలపై ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సెమినార్లు ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో సోషియల్ డెమోక్రటిక్ పార్టీ నాయకులు ఆసిఫ్, ఇమ్రాన్, వసీం, సామీర్, జమీర్ లాల్, ఖాజా, సలీం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్ల టీడీపీలో ఐవీఆర్ఎస్ కలకలం

ధనంజయనాయుడు అభ్యర్థిత్వంపై అభిప్రాయ సేకరణ ● అయోమయంలో పార్టీ శ్రేణులు

కల్లూరు: పులిచెర్ల మండల టీడీపీ అధ్యక్ష పదవికి ఐవీఆర్ఎస్ సేకరణ చేపట్టడంతో కలకలం రేగింది. మండలంలో సంస్థాగత ఎన్నికల్లో భాగంగా మూడు నెలల క్రితం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామచంద్రారెడ్డి స్వగృహంలో పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడిగా కృష్ణమూర్తినాయుడు, ప్రధాన కార్యదర్శిగా లోకేష్‌ను ఎంపిక చేసి ప్రకటించారు. అయితే మంగళవారం రాత్రి 7గంటల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సెల్ ద్వారా మండల పార్టీ అధ్యక్ష అభ్యర్థి ధనంజయనాయుడుపై మీ అభిప్రాయం తెలపాలని ఐవీఆర్ఎస్ ద్వారా కోరడంతో పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. సంస్థాగత ఎన్నికల సమయంలో పార్టీ మండల అధ్యక్ష పదవికి కృష్ణమూర్తినాయుడు, లెక్కల ధనంజయనాయుడు పోటీ పడ్డారు. అప్పటి అభిప్రాయం మేరకు కృష్ణమూర్తి నాయుడును నియమించారు. ఆ తరువాత పార్టీ కార్యవర్గం పగ్గాలు చేపట్టకపోవడం జరిగింది. ఈ తరుణంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు అమరావతిలోని టీడీపీ కార్యాలయం నుంచి ధనంజయనాయుడు గురించి ఐవీఆర్ఎస్‌లో అభిప్రాయ సేకరణ చేపట్టడం పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశమైంది. ఐవీఆర్ఎస్ అనంతరం పార్టీ కార్యవర్గం ఎలా ఉంటుందో దానిపై నాయకులు తమ తమ స్థాయిలో మంతనాలు సాగిస్తున్నారు.

తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యం



నల్లగుట్లపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పుంగనూరు రూరల్: తల్లి పాలతోనే చిన్నారులు ఆరోగ్యంగా జీవించగలరంటూ విద్యార్థులు బుధవారం ర్యాలీ చేశారు. మండలంలోని సుగాలిమిట్ట పంచాయతీ నల్లగుట్లపల్లెతాండాలో తల్లి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కొంతమంది మహిళలు బిడ్డకు జన్మనివ్వగానే పాలు ఇవ్వడానికి ఇబ్బంది పడుతారని, తమ అందం పోతుందని ఆవు పాలు తాపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లి బిడ్డకు జన్మనివ్వగానే ముర్రుపాలు ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఎలాంటి రోగాలు రావన్నారు. గర్భిణులు ప్రభుత్వ సుపత్రిల్లోనే చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త పద్మ, ఉపాధ్యాయురాలు ఉమాదేవి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

5న అంబేడ్కర్ జీవితంపై నాటక ప్రదర్శన



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న రెడ్డెప్ప తదితరులు

పుంగనూరు రూరల్: ఈ నెల 5న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జీవితంపై నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు లిడ్‌క్యాప్ మాజీ ఛైర్మన్ ఎన్.రెడ్డెప్ప తెలిపారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాటక ప్రదర్శన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదుకు చెందిన 25మందితో ప్రజా నాట్యమండలి కళాకారులతో ప్రదర్శన చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో వైవీ రమణ, అద్దాల నాగరాజ, శ్రీనివాసులు, బాలసుబ్రహ్మణ్యం, జేవీ.నాగరాజ, సీవీ. రమణ, జే.రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత పాటించండి

రొంపిచెర్ల: మండలంలో చేపట్టిన నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత పాటించాలని ఇరిగేషన్ ఏఈ మహమ్మద్‌గౌస్ అన్నారు. బుధవారం పెద్దగొట్టిగల్లు, బండకిందపల్లె పంచాయతీల్లో జరుగుతున్న చెక్‌డ్యాం నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత లేకపోతే చర్యలు తప్పవని అన్నారు.

నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి

పుంగనూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ఏపీ ముస్లిం ఇంటెలెక్చువల్ ఫోరం కన్వీనర్ పి.అయాబ్‌ఖాన్ పిలుపునిచ్చారు. బుధవారం పుంగనూరులో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో మైనారిటీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. నంద్యాల ఉప ఎన్నికలో మైనారిటీలు టీడీపీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. మైనారిటీ నాయకులు ఫారుక్‌ను ఎమ్మెల్సీగా, ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నౌమాన్‌సాహెబ్‌ను నియమించడం హర్షనీయమన్నారు.

రాయితీపై రాగుల పంపిణీ

చౌడేపల్లె: ప్రభుత్వం రాయితీపై విత్తన రాగులు అందజేయనున్నట్లు ఏవో మోహన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్‌లో కిలో రాగులు కిలో రూ.64 ఉండగా ప్రభుత్వం రాయితీతో కిలో రూ.32 చొప్పున విక్రయించనున్నట్లు తెలిపారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ తీసుకురావాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలి

సోమల: పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలని ఏవో షణ్ముగం అన్నారు. బుధవారం కందూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవా అమృతం, పంచగవ్య, బ్రహ్మాస్త్రం గురించి రైతులకు వివరించారు. సమావేశంలో ఏఈవోలు హర్షవర్ధన్, ఇంద్రసేనారెడ్డి, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	పిదా
తాజ్‌మహల్	గౌతమ్‌నంద
గోకుల్	దండుపాళ్యం-2
ఎంఎస్ఆర్	వాసుకి